శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

[సంపుటము ౪. | రాజమహేంద్రవరము. జయసంవత్సర ఆశ్వయుజమాసము. | [సంచిక. ౪.

జోధ్పురరాజ్యము. (JODHPUR)

జోధ్పురరాజ్యము రాజపుత్ర సంస్థానములలో నెల్ల మిక్కిలి పెద్దదియు జనసంఖ్యయందు రెండవదియు నయియున్నది. ఈరాజ్యమునకు మార్వారుదేశమని నామాంతరము గలదు. ఇది రాజపుత్రస్థానమునకు నైఋతిదిక్కుననుండి, విశేషభాగమిసుక యెడారులతో నిండియున్నది. ఈరాజ్యముయొక్క వైశాల్యము మూడువేల యేడు వందల చదరపుమైళ్లు; ౧౮౯౧ వ సంవత్సరమున చేసిన జన పరిగణనమునుబట్టి యిందు ౨౫౨౮౧౭౮ జను లున్నారు. నలువదిలక్షల రూపాయల రాబడి యగునని యూహింపఁబడును. ఆరావళీ పర్వతములీదేశమునకు వాయవ్యదిక్కున కొంతవఱకు సరిహద్దుగానున్నవి. ఈదేశమునందు వర్షములు మిక్కిలి తక్కువగా కురియును. ఈదేశమునందు లూనీనది ప్రధానమయినది. ఇది యజమీరసరస్సునందుఁబుట్టి, పుష్కరసరస్సులో జననమొందిన సరస్వతీనదిలోఁ గలియుచున్నది. ఈనది ప్రవహించెడు మండలములలో నెల్లను నదీగర్భమునందు నూతులుత్రవ్వి తన్మూలమున వ్యవసాయము చేయుదురు. శంబరసరస్సనెడి ప్రసిద్ధమయిన యుప్పునీటిమడుగు రాజ్యమునకును జయపురరాజ్యమునకును సరిహద్దులో నున్నది. ఈదేశములోని యితర సరస్సులనుండి యుప్పు విస్తారముగా పండింపఁబడును. ఇవిగాక మఱి డెబ్బది రెండు గ్రామములలో నుప్పుచేయఁబడును. కాయధాన్యములు, జొన్నలు, గోధుమలు, యవలు పండును. వేసవికాలములో లూనీనదీగర్భమునందు పాదులుపెట్టి ప్రచ్చకాయల నపరిమితముగా కాపింతురు. ౧౮౯౧ వ సంవత్సరమునందు వేసిన జనపరిగణన ప్రకారముగా నీదేశములో ౧౮౨౨౦౦౦ ల హిందువులును, ౧౭౬౦౦౦ ల మహమ్మదీయులును, ౧౩౨౦౦౦ జైనులును, ఉండిరి. జనులు సామాన్యముగా గుండ్రని గుడిసెలలో వాసముచేయుదురు. ఘాతుకమృగ భయమునుండియు చోరభయమునుండియు తప్పించుకొనుటకయి జనులు గ్రామములచుట్టును బలమయిన కంచెలువేసి యావరణము చేయుదురు. సైనికులు సాధారణముగా మహమ్మదీయులు. తలగుడ్డలును, ఇత్తడిపాత్రములును చేయఁబడును.

ఈదేశమును పాలించు మహారాజులు తాము సూర్యవంశజులయిన రాముని సంతతివారమని చెప్పుకొందురు. ౧౫౬౧ వ సంవత్సరమునందు ఢిల్లీచక్రవర్తియైన అక్బరు ఈదేశమును జయించెను. తరువాత కొంతకాలమునకీరాజ్యము మహారాష్ట్రులకు లోఁబడెను. సింధియా యీదేశముమీఁద ఆఱులక్షలరూపాయలు పన్నుగొనుచుండెను. ౧౮౧౮ వ సంవత్సరమునందీరాష్ట్రమింగ్లీషువారిసంరక్షణముక్రిందికివచ్చెను.

ప్రస్తుత రాజధానియైన జోధ్పురము ౧౪౫౯ వ సంవత్సరమునందుఁ గట్టఁబడినది. ఆ పట్టణమునందు గొప్పకోటకలదు. ఆకోటకు శంకుస్థాపనము చేసినప్పుడు జయప్రదమగునని యెంచి యొక మనుష్యుని సంతతివారికి భూములిచ్చి వానిని బ్రతికియుండఁగానే పునాదిలో వేసి పూడ్చిరఁట! ఇటువంటి మూఢవిశ్వాసము లిప్పటికిని మనదేశమునందు పూర్ణముగా పోలేదు. పట్టణముచుట్టును ఆఱుమైళ్లపొడుగున డెబ్బది ద్వార



మహారాజా సర్ జస్వంతసింగు బహదూర్

నులతో బలమయిన గోడకలదు. దేవాలయములును చెఱువులును పట్టణమునందు విశేషముగాఁగలవు. జాడ్పురమునందు జనసంఖ్య యిరువదిరెండువేలు. ఈదేశమున కిప్పుడు మహారాజా సర్ జస్వంతసింగు బహదూరుగారు పరిపాలకులుగా నున్నారు. ఈయనకిప్పుడు వయస్సు ఏఁబదియాఱు సంవత్సరములు. ఈ మహారాజుగారు మిక్కిలి యుదారమనస్కులు; ప్రధానమంత్రియైన సర్ ప్రతాపసింగుగారు వీరికి సర్వవిధముల సహాయులుగానుందురు. ఈ ప్రతాపసింగుగా రింగ్లాండుదేశమునకు సముద్రయాత్ర చేసివచ్చినవారు. ఈ రాజధానిలో రెండు మంచి విద్యాశాలలును, ఒకవైద్యశాలయుఁ గలవు. ఇవిగాక రాష్ట్రములో నయిదు ధర్మవైద్యశాలలును, కొన్ని పెద్దపట్టణములలో పాఠశాలలును ప్రభుత్వమువారిచే స్థాపింపఁబడియున్నవి. ప్రతిగ్రామమునందును జైన మతాచార్యులచే పెట్టఁబడిన పాఠశాలలుగలవు. ఈదేశమునందు "జాడ్పుర సంస్థానాయోమార్గము" అను పేరితో దొరతనమువారిచే వేయఁబడిన యినుపదారిగలదు. ఈ హిందుదేశమునందు స్వదేశరాజులచే స్థాపింపఁబడిన యినుపదారి యిది యొక్కటియే. అప్పు లిచ్చుటకుఁ బేరుపడిన మార్వాడీలకు వాసస్థానమగుటచే నీదేశము సుప్రసిద్ధమయినది. ఈమార్వాడీలు హిందూదేశమునందంతటను వ్యాపించియున్నారు. వీరెక్కడనున్నను మిక్కిలి స్వదేశరాజభక్తిగలవారు. వెనుకటి జాడ్పూరు మహారాజుగారు కాలధర్మమునొందిన వార్తను విన్నప్పుడు కలకత్తా బొంబయి మొదలయిన ప్రదేశములయందున్న మార్వాడీలందఱును తలలును మీసములును గొఱిగించుకొని మయిలపట్టిరి.

కొంతకాలముక్రిందటివఱకును రాజపుత్ర సంస్థానములలోని రాజపుత్రులందఱిలోను శిశుహత్యలుచేసెడి దురాచారమొక్కటి ప్రబలియుండెను. రాజపుత్రులు తమ పుత్రికలకు వివాహముచేయునప్పుడు దేశాచారమునుబట్టి విశేషవిత్తము వ్యయము చేయవలసియుండెను. అంతటి ధనమును వ్యయముచేయుటకు శక్తులుకాకయు, భూరిదానాదులకయి ధనవ్యయమును జేయకుండినపక్షమున కులగౌరవము చెడుననియు భావించి, దుర్లంఘ్యమయిన క్రూర దురాచారమును మానఁజాలక తమ కులగౌరవమును కాపాడుకొనుటకయి రాజపుత్రులు తమకు స్త్రీ శిశువులు కలిగినప్పుడు వారి నంతఃపురములలో రహస్యముగా వధించుచుండిరి. ఇంగ్లీషు దొరతనమువారీ క్రూరాచారమును మాన్పుటకయి యెన్నివిధములఁ బ్రయత్నముచేసినను, చిరకాలమువఱకును వారికృషి సఫలముకాలేదు. రాజపుత్ర సంస్థానముల కింగ్లీషువారి యేజెంటయిన కర్నల్ వాల్టర్ దొరగారు రాజపుత్ర సంస్థానములలోని ప్రముఖుల నందఱిని జేర్చి ౧౮౮౭ వ సంవత్సరమునందు "వాల్టర్‌కృత రాజపుత్రస్థాన హితకారిణీసభ" అను పేరితో

నొకసభనుస్థాపించి, దానిలోఁ జేరినవారందఱును వివాహములలోను శ్రాద్ధములలోను జేసెడు వ్యయములనుతగ్గించుటకును, పురుషులకు పదునెనిమిది సంవత్సరములును స్త్రీలకు పదునాలుగు సంవత్సరములును దాటకమునుపు వివాహములు చేయకుండుటకును, నియమము లేర్పఱిచి యొడంబడికలలో ప్రముఖులయిన రాజపుత్రు లందఱిచేతను వ్రాళ్లు చేయించెను. ౧౮౯౧వ సంవత్సరమునందు రాజపుత్రులలో ౨౬౮౭ వివాహములు జరగినవి— ఈ వివాహములలో ౧౮ మాత్రము వయస్సువిషయమున సమాజవిధుల నతిక్రమించి చేయఁబడినవి; వ్యయవిషయమున ౨౭ మాత్రము సమాజవిధుల నతిక్రమించి చేయఁబడినవి. ఉత్తరక్రియల విషయమున నా సంవత్సరమునందు సంభవించిన ౧౫౭౮ మరణములలోను ౯౧ శ్రాద్ధములలో మాత్రమే సమాజవిధు లతిక్రమింపఁబడినవి. ఈ యేర్పాటువలన నిప్పుడు శిశుహత్యల కావశ్యకము తొలఁగిపోయినది. వివాహ శ్రాద్ధవ్యయములవిషయమున రాజపుత్రు లవలంబించిన మార్గము నితరదేశములవారు కూడ ననుసరింతురుగాక!

కృతివిమర్శనము.

కుమారాభ్యుదయము. (గతపత్రిక శేషము.)

సీ. పుష్కరజాత ప్రభూత్య నవద్యమై తతభూత హృద్యతఁ దనరెజగము
పుష్కరజాత ప్రభూత్య నవద్యమై తతభూత హృద్యతఁ దనరెజగము
పుష్కరజాత ప్రభూత్య నవద్యమై తతభూత హృద్యతఁ దనరెజగము
పుష్కరజాత ప్రభూత్య నవద్యమై తతభూత హృద్యతఁ దనరెజగము
తే. సారసోదార సురభివిస్తారమలరె । సారసోదార సురభివిస్తారమలరె
భూతజాత మనోజాత యాతనాసు । మాసరములైన మధుమాస వాసరముల.

ఈ కవీంద్రుఁడు మృదుమధురశైలినిఁ బద్యములు విరచించుటకుఁ జాలినవాఁడని తెలుపుటకీ క్రిందిపద్యము లాధారముగానున్నవి.

సీ. వేమక కాంద్రకుఁ దోడైననెచ్చెలి కన్నులంజెలకెల్లఁ గన్నతల్లి
యభిసారికలకెల్ల ననుకైనముసుఁగు బల్లుచ్చులు చల్లినమచ్చుభూళి
ఘూకంబులకునెల్లఁ గామరైనచుట్టంబు కలలోభకసులకు గాలిపోరు
కోకాళిజతపిడఁ గొట్టెడి మంత్రంబు కూలివాంద్రకునెల్ల మేలివిడుపు
తే. దంపతుల్మదిఁ గోరెడి దండివేళ । కనులపస మాపునట్టి కన్గట్టువిద్దె
సైన్యరిణితతి మెచ్చ నిచ్చలును నిచ్చఁ । జెలఁగెఁ జీఁకటి జగములఁ జీకు గదుర.

సీ. వెన్నెలపులుఁగుల వెటిపరమాన్నంబు వాటచారులు మెచ్చు మేటితోడు
దండిచోరులకెల్ల నుండునూరితలారి జారిణీవితతికి సవతిపోరు
పాపలకెల్లను బరమసంతోషంబు నెలతేనెతేట్టెలో నాలుకుతేనె
వేసదారులు మేనఁ బూసిన మెఱుఁగులు రాత్రియన్నెకప్పురంపుఁబూఁత
తే. కలువపొలఁతుల నోములఫలమనంగ
నలరువిల్తునితూపుల నెలుకుచున్న
ధూళియనఁగను దోడ్తోనదోఁచియొప్పె
సాంద్రచంద్రికలానిశాసమయమునను.

కఠినపదభూయిష్ఠములయిన పెక్కులు గ్రంథము లిదివఱకే యీభాషయందుఁగలవు. అవి విమర్శపూర్వకమయిన యధ్యయనమునకుం బాత్రములుగానున్నవి. ఇదిగాక గురుశుశ్రూష నపేక్షింపఁ జేయుచున్నవి. వానిసారముఁ దెలిసికొనుటకుఁ దగిన పాండిత్యమలవడుటకు, అంతకంటె సుకరములయిన గ్రంథములఁ జదువుట యుత్తమసాధనముగాఁ గనిపించుచున్నది. అట్టి సులభగ్రంథములలోప మీభాషకు మిక్కిలిగాఁ గలిగియున్నది. పండితులకైనను, కఠినశైలితోడి గ్రంథములకంటె సులభశైలితోడి గ్రంథములను వ్రాయుటయే యెక్కువ యూనుకూల్యముగాన నీగ్రంథకర్తగారు తాము ముందు వ్రాయఁగలకావ్యముల నింతకంటె సుకరమైనశైలిని వ్రాయఁ బ్రయత్నింతురని కోరుచున్నాము.

ఠాకరు పీటికామణి శతకము.

“ఫ్రీచర్చి మిషన్ బాలికాపాఠశాలయందుపాధ్యాయులగు కడప రంగనామధేయకవి విరచితమై లేఖక ప్రమాదజనిత దోషంబులు లేకుండునట్లు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల దేశికాచార్యులవారిచే పరిష్కరింపఁబడి” ఇత్యాది శీర్షికతో నచ్చువేయఁబడిన పైగ్రంథమును జూచినారము. “ప్రాసగణాదుల నెఱుఁగ పట్టుగఁజేసితి పద్యకావ్యముల్” అని నాల్గవపద్యమునందుఁ జెప్పఁబడియున్నను, ప్రాసగణాదుల నీకవి యెఱుఁగనివాఁడుగాఁ గనిపింపఁడుగాని, వ్యాకరణవిషయమునందీకవిచూపిన యనాదరము మిగుల శోచ్యముగానున్నది. ప్రౌఢకవులు పాటించు లఘ్వలఘురేఫభేదమును, సిద్ధార్ధానుస్వార వివేచనమును, ఈ గ్రంథమునందు లేవు సరియకదా! సామాన్యకవిజ్ఞాతములయిన సాధ్యానుస్వారములు, పరుషసరళ వివేకము, అచ్చులసంధులు, శవర్ణ సకారభేదము, ఒకార వకారభేదము, విభక్తిప్రత్యయ దీర్ఘత్వ హ్రస్వత్వ భేదము,

దీనినే యీకవి పాటింపలేదు. సర్వోత్కృష్టముగా నుండవలసిన మొదటిపద్యమే “చిత్తమురంజిల యాత్మలోపలన్ ప్రాకటభక్తి * * నామనంబులో చేకొని * * పాదపద్మముల్ జోకతో పూజజేసితి” నని ముద్రింపఁబడియున్నది. ఇఁకఁ దక్కిన పద్యముల సౌష్ఠవము వ్రాయనక్కఱలేదు. ఈ గ్రంథమునందు శ్రీమాన్ దేశికాచార్యులవారు చేసిన పరిష్కారమేమో మాకుఁ దెలియకున్నది. “విశాలాక్షి యను దేవి ఠాకరుగారి యగ్రహారమున వెలసియుండుటంబట్టి ఆమెకు ‘ఠాకరు వీటికామణి’ యను నామాంతరము గల్పించి యీ శతక మంకితమియ్యఁబడ్డ” దఁట! తాంబూలార్థమును బోధించు వీటికాశబ్దమిక్కడ నెట్లు పొసఁగియున్నదో మాకుఁ దెలియలేదు. పట్టణార్థమునుబోధించు తెలుఁగు “వీడు” శబ్దమీసమాసమధ్యమున మొదలే సంభవింపదుగదా! ఈకవి పోతరాజుగారివలె “సహజపాండిత్య” యని గద్యమందు వ్రాసికొన్నాఁడు. ఆ పాండిత్యము బాగుగ నలవడ్డయిమ్మట గ్రంథరచనకు దొరకొనిన బాగుగనుండును. దీని వెల యొక యణాయఁట. వలయువారికి చెన్నపురి పరశువాకము వేదవినాయకపురము కరియప్ప మొదలివీధిని ఒకటవ సంఖ్యయింట దొరకును.

సీతారామశతకము.

కృష్ణామండలమందలి ‘అంగలూరు’ గ్రామ నివాసి నందగిరి వేంకటప్పారావు పంతులుగారిచే ‘విన్నకోట సీతారామా’ యను మకుటముతో రచింపఁబడిన కంద పద్యశతకముఁ జూచినారము.

‘భూధర * * * కు ధరధర’ అని ౧౦ వ పద్యమునందుఁ బునరుక్తియు, ‘కోమలగాత్రా’ యని ప్రారంభించిన ౧౪ వ పద్యమునందు ‘త్రిజగత్ క్షేమంకర’ అని తుదకుఁ బ్రక్రమభంగమును, ‘శచీశవినుతవిన్నకోట సీతారామా’ అని, ౧౧వ పద్యమందు అఖండయతియు, ‘చతురబ్ధిసమానీతా! మృతస్నానం బాచరించి’ అని ౨౩ వ పద్యమునందుఛందోభంగమును,

ఇత్యాదిలోపములు కొన్నియు, అచ్చుఁ దప్పులుగొన్నియు, నున్నను, పెక్కు పద్యములంత్యనియమాదులుగలిగి చక్కగానున్నవి. శతకము రామాయణకథను జెప్పుచున్నది. ఒక్కపగటనే యీ శతకము రచించినట్లు పీఠికయందు వ్రాయఁబడియున్నది. విశ్రమస్థానమందు ‘సీ’ యను వర్ణమునిచి యట్లు విరచించుట యీకవి ప్రౌఢిమను వెల్లడించుచున్నది. మూడర్ధణా బిళ్ళలంపి యీపుస్తకముఁ బడయవచ్చును.

శ్రీ తల్పగిరి రంగనాయక శతకము.

కడపజిల్లా టంగుటూరు రేంజి రెవిన్యూఇన్స్పెక్టరు వావిలికొలను సుబ్బరావుగారి చేత, ‘శ్రీరంగేశా’ యను మకుటముతో రచింపఁబడిన కందపద్యశతకముఁ గంటిమి. విశ్రమస్థానమందు ‘శ్రీ’కారమునిచిన యీ శతకమేకదినమున రచియింపఁబడ్డట్లు ముద్రితగ్రంథ చింతామణీ పత్రికాధిపతులు వ్రాసిన యీ శతకపీఠికవలనఁ దెలియుచున్నది. ఇందువలన నీకవిగారి ప్రాగల్భ్యము వెల్లడియగుచున్నది. గ్రంథమంతయు శబ్దాలంకార భూయిష్ఠమై మిగులఁ బ్రౌఢముగానున్నది. ఈ శతకమునందు నామగోపనములోనగు కొన్ని విశేషములున్నవి. వాని వివరము పైనిఁ బ్రశంసించిన పీఠికయందుఁ దెలియనగును. కవిజేగీయమానమయిన శైలితో ‘శ్రీ కుమారాభ్యుదయ’ మను ప్రబంధమును విరచించిన వీరికిట్టిరచన యొకలెక్కలోనిది గాదు. ‘చేయుదు’ అను రూపమునకు మాఱుగా ‘చిత్తమ్మునఁ బూజసేతు’ అని ౬౮ వ పద్యమందీకవిగారు ప్రయోగించినారు. ‘నేనే శుద్ధక్ । ఏలెద లెస్సులలో’ యని ౫౩ వ పద్యమందు సంధి చేయక విడిచిపెట్టినారు. ‘సిరంగరాయ వసుధాధిపుఁడు’ అని వసుచరిత్రమందును, ‘సిరంగని సేవచేసి’ యని పాంచాలీపరిణయమందును హ్రస్వేకారముతోఁ బ్రయోగింపఁబడ్డ పదమును వీరు ౬౭ వ పద్యమందు ‘సీరంగా’ యని ప్రయోగించినారు.

మొత్తుమీద వీరిపాండితి యనర్గళమయినదిగాఁ గానిపించుచున్నది.

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యసారసంగ్రహము.

వారాహాదిద్వాదశ పురాణాంతర్గతమగు శ్రీ వేంకటాచల మాహాత్మ్యమందలి శ్రీ వేంకటేశాష్టోత్తర శతనామములును, శ్రీలక్ష్మీస్తుతియు, భవిష్యోత్తర పురాణమందలి శ్రీ వేంకటేశ రహస్యమును, అనేకములు భగవత్స్తోత్రములును, మొత్తుమీద నలువదియయిదు విషయములఁ జేర్చిన గ్రంథము. నూటయిరువదేడు చిన్నపుటలమీఁద శుభ్రమయిన చక్కని యాంధ్రాక్షరములతో, చెన్నపురియందలి స్టార్ ఆఫ్ ఇండియా యను ముద్రాక్షరశాలయందుఁ బైపేరుతో ముద్రింపఁబడి, నిత్యపారాయణమునకు యోగ్యమగునట్లు నారగుడ్డతో నట్టకట్టఁబడి నాలుగణాలకు విక్రయింపఁబడుచున్నది. ఈగ్రంథము విష్ణుభక్తులకత్యంతోప యోగకరమనుటకు సందేహములేదు. ఇందలి శ్లోకములన్నియు మృదుమధురశైలినుండి చదువుటకు మిగుల హృద్యములుగా నున్నవి. దీనివెల నాలుగణాలు.

నిచ్చెన.

తే. గీ. మనయకార్యముల్దిగఁద్రొక్క యనువుమీర । నిలిచితిమయేని మనదోషములనెల్లఁ
జేర్చి యవ్వానితోడ నశ్రేష్ఠమైన । నిచ్చెనయొకండు గట్టంగ నేర్తుమౌర.

తే. గీ. అనుదినంబును మనచేయు నట్టియల్ప । మైన పనులును లెక్కకు రానిపనులు
మనసుఖంబులు కష్టముల్ మదిఁదలంప । నల్లమేలైన నిచ్చెన కెల్ల మెట్లు.

తే. గీ. ఒరుల సుగుణంబులకును వంకరలువెట్టఁ । గోరు నీచపుఁ గొంచెపుఁగోర్కెలెత్తి
నీళ్ళకైపుకై కాంక్షయు నీతిమాలి । దుండగీఁడయి చేసెడు దుడుకుఁబనులు.

తే. గీ. తుచ్ఛసుఖములపై యాస స్వచ్ఛమైన । ధర్మపథమేది పదవిఁబొందంగ జతన
మనఘ మతిబాల్యమునఁగోరు ననఘులను । దోసములవాటుచేనవ్వ దోషబుద్ధి.

తే. గీ. చెడుఁదలంపులు తలఁచుట చెడ్డఁదలంపు
లూనిచెడుఁగార్యములఁ జేయఁబూనికి మది
మంచి యిదియంచు నెద్దేని మనముచేయఁ
బోవుతఱి వెనుదీయఁగఁబుట్టుబుద్ధి.

ఆ. వె. వీనినెల్లఁదొలుత వేగమ కాలిడి । త్రొక్కవలయు మెట్లు త్రొక్కుపగిదిఁ
బరులమదినినడుపఁ బాత్రతయొసఁగెడు । పదముఁజేర మదిని దలఁతుమేని.

ఆ. వె. మన కెఱకలులేమి మన మెగురఁగలేము । కాళ్లుగలవుగానఁ గాళ్ళతోడ
మెల్లమెల్లనెక్కి మేలైనమోక్షమా । ర్గంబుగానవచ్చుఁ గ్రమమువసర.

తే. గీ. పడమటిరెడారి నడుమను పడిదముగను । మిన్నద్రయ్యలుసేయుచు మీఁదికేగు
మంటపముడాయడాయంగ మనకుఁగాన । వచ్చుసోపానముల నెక్కవచ్చుఁగాదె.

తే. గీ. మిన్నులంటుచుదవ్వుల నున్నయపుడు । మనకుఁ గన్నులుతిరిగెడు మంచుకొండ
యైనడగ్గఱ డగ్గఱ నందుఁగాన । వచ్చు మెట్లుకలిమి నెక్కవచ్చుఁగాదె.

తే. గీ. మున్నుకైవల్య మందిన బుధవరేణ్యు । లెవ్వరేనందుఁ బోవంగ నెగిరిరటవె
యెల్లనెడు నూతఁ బామరులెల్లఁగూల । వారు ధృతిఁబూని నిగిడిన వారుగాక.

తే. గీ. ఈతిబాధలు పడిపడి యిహములోన । నెలకొలిపి కష్టములనెల్ల నెత్తిపెఁద
శమదమంబులు రెండును సంగ్రహించి । పరమునకు రాజమార్గంబుపడయవచ్చు.

తే. పడిలిఁగష్టంబులంచును నగవఁదగదు । పడ్డవాఁ డెన్నఁటికిఁ జెడ్డవాఁడు గాఁడు
పడినపాటులచేబుద్ధి వచ్చుతుదకు । భవ్యదివ్యపదంబును బడయవచ్చు.

తాడూరి- లక్ష్మీనరసింహారావు.

రామాభ్యుదయము. (౧౭౨- పుట శేషము.)

క. గాధేయోక్తపురాతన । గాథా నిరవద్యపద్య గద్యగ్రహణా
సాధారణా నివారణ । మేధానిధులగుచుఁ జనిరి మిత్రకులేంద్రుల్.

క. శీతలతాన్వితలతా । జాతలతాంతాళి సురభి జంబీరజపా
చూతలవలీలవంగవ । నీతలముల సేదదేర్చి నృపసూనులకున్.

ఉ. గాసిలనీక రా సుతులఁ గౌశికుఁడాఁకలి నీరువట్టునా
యాసములేనిమంత్రము రణాభయవృత్తి యమోఘబాణ బా
ణాసన సాధనంబులు సురాసుర దుర్జయశౌర్యమున్ జయ
శ్రీసహితోదయంబుఁ గృపసేసి కృతార్థులఁ జేసె నెంతయున్.

క. అంతటఁ గారుణ్య రస । స్వాంతుఁడు గాధేయుఁ డఖిలజటిజలరుహ భా
స్వంతుండపుడటు చని యొక । కాంతారముచేరి వారిఁగని యిట్లనియెన్.

ఉత్సాహ. హాటకాచలేంద్ర ధీరతాభిరామ రామ యి
చ్చోటఁ గాండకాండ మధ్వశూన్యమివ్వనిన్ నిరా
ఘాట కాలకాయకాంతి కల్పితాంధకారనై
తాటకా నిశాటకాంత దర్పమొప్పఁ ద్రిప్పరున్.

క. కనిమసఁగుము వెసనీర । క్కనినిపుడిటఁ బ్రథమభిక్ష గావించెదనీ
యసమశిత విశిఖయోగికి । నసురాంతక రఘుకుమార యననుత్సుకుఁడై.

క. మానవుల మెసవుజాడలు । మానవు మునిపుంగవాశ్రమస్థలములనుం
దానవు నిర్భయవృత్తిన్ । దానవురాలవు వధింపఁదగు నిన్ననుచున్.

గీ. అపుడు విల్లెక్కువెట్టి వాలారుఁదూపు । నారిఁగూర్చి నిశాచరనారిఁగూర్చి
కాఁడనేసెఁదదీయ వక్షస్స్థలంబు । రాఘవుఁ డమోఘశరశరలాఘవుండు.

గీ. అసురజయలక్ష్మిరాఁ ద్రోవయనుపడఁగఁ । దాటకాఖిలవక్షః కవాటదళన
మాచరించిన కుంచికయై వెలింగె । రామబాణంబు దోషనిర్వాపణంబు.

గీ. అసురశోణిత మపవిత్ర మంటఁజెల్ల । దనుచునొకో తాటకా హృదయంబుఁగ్రుచ్చి
యవ్వలికిఁ బాఱె రఘువీరు నాశుగంబు । ధర్మపరిచితి కదిఫలోదయము గాదె.

క. ఖలుఁడైన రావణాసురు । నలఘుతరాన్వయ తటాకమలుగులపాలై
పలువగలఁ బొగిలెనసని । వ్వలరక్కసి హృదయరక్తవాహిని వెడలెన్.

చ. ఉరువడిఁ జాపముక్తమయి యొక్కశరం బెదనాటఁ దిర్దిరన్
దిరిగెడు తాటకాంగనయుదీర్ణతరారుణ ఘూర్ణితాక్షి తా
మరసమరీచిపంక్తు లసమానజయేందిర నొందు రాఘవే
శ్వరునకు నాచరించిన నివాళియుఁ బోలెఁ దలిర్చె నయ్యెడన్.

శా. ఆనక్తంచరి నొక్కకోలఁ బడనేయన్ గాంచి యక్కౌశికుం
డానందాతిశయంబునన్ రఘుకుమారా రమ్ము నీయంతవి
ల్కానింగానము దైత్యకాంతయొక లక్ష్యంబే భవద్బాణ సం
ధాన ప్రౌఢికినంచు నాశ్రమము చెంతంజేర్చి కీర్తింపుచున్.

క. తనయాశ్రమంబునకు నా । తనయాగచికీర్ష రాచతపసి మహోదా
త్తనయాలంకారులన్నృప । తనయాగ్రణులంబటు ప్రతాపులఁదెచ్చెన్.

గీ. ద్యుమణి కులమణియగు రఘూత్తముని మఘువ। మణివిడంబితనుప్రభామంజిమంబు
చూచి పరవశులైరి యచ్చోటిమునులు । క్రతుతపో వ్రతజపవిధుల్ గట్టిపెట్టి.

వ. అంత గాధేయుండు దాశరథింగనుంగొని యిట్లనియె.

ఉ. రాచిరపుణ్యధామ రఘురామ వహింతునె యజ్ఞదీక్షమా
నాచరణంబెకాని యిఁకనర్థము గాదువచింప నేగతిన్
గాచెదవో కదా మఖము ఖండపరాక్రమధూర్వహోగ్రమా
రీచసుబాహుమాయలుతరించి భవద్భుజశక్తిచూచెదన్.

క. వినుమప్రమత్తమతివై । పనివడి యధ్వరసమాప్తి పర్యంతంబున్
గనుగలిగి ధైర్యసంపద । మొనరంగాపాడుమీ యహోరాత్రంబుల్.

చ. అనియటదీక్షఁబూని మునియధ్వరకర్మ ముపక్రమించె న
ద్దినకరవంశచంద్రులు నధిజ్యశరాసనులౌచు సింహని
స్వనముఖ యుద్ధసన్నహన సంభ్రమమోహన మూర్తులై తపో
ధనజనరంజన స్థితులుదాల్చిరి నిల్చిరి యజ్ఞరక్షకున్.

ఉ. లోకశరణ్యుఁడౌ రఘుకులుండఁట కాపఖిలాస్త్రశస్త్ర వి
ద్యాకుశలత్వదాయికుశికాత్మ భవుండఁట రాచపొల్లు లే
దేకద యిట్టివానికి నుదీర్ణమదాంధ మరుద్విపక్ష శి
క్షాకరణంబు శిష్టముని సంఘముఖోద్ధరణంబుఁ జోద్యమే.

వ. అని మునులు పలుకు సమయంబున.

మ. చతురశ్రవ్య సమగ్రసామ నిగమస్వాహాకృతుల్ మ్రోయ ను
న్నతహోమాగ్ని సముద్భవంబులగు మంటల్ మింటనంటంగనా
యతమై జన్నముసాగు బాగెఱిఁగి మాద్యద్దైత్య సైన్యంబుశో
ణితధారల్ గురిసెన్ మఖాలయమునన్ విన్వీధిబెట్టార్చుచున్

చ. అలదనుజేంద్రసైనిక కృతాధ్వరవిఘ్ననిదానదుష్ట చే
ష్టలుగని యా రఘూద్వహుఁ డొడంబడఁడయ్యెఁ దదీయశిక్ష య

బ్బలములనేలు నేలికలఁ బైకొననేతిపురున్ మదావళిం
బులఁ గబళించుఁగాక హరిపోతము గోరునె లేడిపిల్లలన్.

క. మారీచసుబాహువురు । ద్వైరిధనుర్ముక్తవిశిఖతమములు ముంచన్
వారించెన్ రఘువీరో । దారాశుగఖరకరాంశుధారలు వానిన్.

క. ఒకతూఁపున రఘువీరుఁడు । సుకదాకర మధ్యసీమ మారీచసురాం
తకుఁబడఁగెడపి సుబాహున్ । బ్రకటశిలీముఖ ముఖాగ్ని భస్మము చేసెన్.

చ. అమలచరిత్రుఁడా రఘుకులాగ్రణి యిట్లు మహోగ్రదైత్య యు
గ్మముఁ బొలియించినన్ మఖసమాప్తిఁ గృతార్థమనస్కుఁడై యతి
ప్రమదరసైకమగ్నమతిఁ బాణితలంబున నక్కుమారు మై
నిమిరి శిరంబు మూర్కొని మునిప్రభుఁ డక్కునఁజేర్చి యిట్లనున్.

క. క్రతువు సమాప్తంబయ్యెను । బ్రతిభటరాక్షసబలంబుఁ బరిమార్చితివిం
కితరులు నీ సరియే నీ । కతనన్ సుఖవసతి మాకుఁ గలిగెఁ గుమారా.

క. అనుసమయంబున జనకా । వనికాంతుఁడు క్రతువొనర్చువాఁడై పిలువన్
బనిచినఁ గా నిమ్మనుచున్ । మునిచంద్రుఁడు గదలె మదిఁ బ్రమోదంబొదవన్.

క. జనపాల సుతులఁ దోడ్కొని । జనపదరంజన పదప్రచారుండై పా
వన వనభూములు గనుఁగొని । చనియక్షపదాశ్రమంబు చక్కన్నిలిచెన్.

గీ. రఘుకులేంద్రప్రసూతియా నఘువిభూతి । రాక్షసారాతిచరణ నీరజము రజము
రాతి రుచిరాతి రూపవిభ్రమగుణోత్క । రాతిరోహిత విఖ్యాతి నాతిఁజేసె.

క. రాచందముగల రాముఁడు । రాచందము మాన్పెఁ దపసి రాచానకునా
రాచతురాస్యోపాస్య । శ్రీచతురపదాంబుజాణు రేణువ్యాప్తిన్.

గీ. శిలఁజిగురుబోఁడియై యుల్లసిలసునర్చి । యెత్తిపోయిన గౌతము నిల్లు నిలిపె
నడుగుఁగెందమ్మి కమ్మపుప్పొడిన యింక । నేమని నుతింపవచ్చు శ్రీరాము మహిమ.

ఉ. ఆనళినాప్తవంశమణి యచ్చటగౌతమ సంయమీంద్ర స
న్మానము గాంచి యమ్ముని జనప్రభువీడ్కొని పోయి గాధి పు
త్రానుగుఁడైనదీనదనగాదులు దాఁటి జయేందిరావశా
లానముఁ జేరవచ్చె మిథిలానగరంబుఁ గరంబు వేడుకన్.

వ. వచ్చి నికటప్రదేశంబునఁ గొంత ప్రొద్దు నిలిచి కౌశికమునీంద్రుం డమ్మిథిలకధి నాయకుండగు జనకభూమండలేశ్వరుని వంశాభిజాత్య సత్యసౌజన్య శమదమాది గుణ కలాపంబు రామచంద్రునకుం బ్రసంగవశంబున నెఱిఁగింపుచు మఱియు నిట్లనియె.

క. జనకుఁడు శశిమౌళిశరా । సనమెక్కిడినట్టి సత్త్వసంపన్నునకున్
దనుజాత సీత నిచ్చెద । నని యెన్ గొనియాడఁదరమె యా లలితాంగిన్.

క. కావున నీయందలి శౌ । ర్యావిర్భావంబు మెఱయ నఖిలము పొగడన్
శైవశరాసనమెక్కిడి । యా వెలఁదిన్ బెండ్లియాడుమా రఘురామా.

క. ఓరామ నీకెతగుఁ దగు । నారామ సమస్తయోషి దభిరామవిలా
సా రామసీమ యభినవ । తారుణ్యోద్దామ నీవె తగుదాయమకున్.

గీ. గుణము గలిగిన-చో రూపు కొదవ యెందు । గుణము రూపును గలిగినఁ గులము కొదవ
కులము గుణమును రూపును గలుగు ధన్య । జనక కన్యయ సుమ్ము రాజన్యమాన్య.

సీ. కళవెచ్చఁబోని నిర్మలచంద్రబింబంబు వరభృతంబంటని సరసకిసల
యనకరవ్యాప్తివాడని కమ్మపూఁదీవ మరుఁడేర్చి దాఁచిన మార్గణంబు
లంటిచూడని మించు టద్దంపుఁ బలుకలు కొదమరాయంచ మూరొక్కనని తూండ్లు
వలరాచయాఁకఁ బోటిలు మావిక్రొంబండ్లు కానంగరాని శృంగారసరసి
యనఁ బుడమి ముద్దరాలి నెయ్యంపుఁ జూలి । ముద్దునెమ్మోము మించు కెమ్మోవి మేను
కలికిచూపులు తళుకుఁ జెక్కులు భుజంబు । లుదుటుఁ జనుఁగవయును నాభియును దనర్చు

క. ఎలదీవ బోఁడి జానకి । కలభాషిణి యలరురూపు కలిమిఁ గడు రం
జిలు శరధి వెడలి వెలిఁగెడు । నలచక్కెర వింటివాని యమ్మాయనఁగన్.

ఉ. తుమ్మెదకంటు పూమొగడతోఁ దులఁదూగుల తాంగి ముక్కు నె
త్తమ్మికి జాతిదాయ వనితాజనతామణి మోము కంతు క్రొ
త్తమ్ముల తమ్ములింద కలికాలిక వాలికచూపుఁ గోపుల
క్కొమ్మకు సానిమావి సెలగొమ్మకు సాటియె జోటు లెయ్యెడన్.

క. కమలంబు మోము కన్నులు । కమలంబులు కేలుఁగవయుఁ గమలము లడుగుల్
కమలంబులు నిలువెల్లను । గమలాకృతి మించెఁ బుడమి కన్నియ బళిరే.

ఉ. ఆకరియాన వేనలి యనంతవిలాసము మాధవోదయం
బాకమలాయతాక్షి మధురాధరసీమ హరిప్రకారమా
కోకిలవాణి మధ్యమునఁ గూడినదింతియ కాదు తాను రా
మాకృతి దాల్చె నీ చెలువమంతయు నాయమయందుఁ జొప్పడున్.

గీ. చొక్కపుఁ బసిండి సక్కలఁ జెక్కుఁ జెక్కు
లక్కలికి కొప్పు నీలాంబు ముక్కు మొక్కు
కనకగంధఫలీ సారసంబు కంబు
కలితరేఖావిలాస మంగళము గళము.

గీ. కొఱలెమంజులలాటాంగ కుంతలాది । సౌష్ఠవంబున భ్రూతనూజాతసీత
యఖిలదేశ ప్రసిద్ధభాగ్యంబు కలిమి । తల్లిఁబోలినదదియపో ధన్యకన్య.

క. సాముద్రిక శుభలక్షణ । సామగ్రిన్ జనకతనయ సాష్టాద్రమహో
నామించె మత్స్యకూర్మ । శ్రీమంజిమయంగములు ధరించుటకతనన్.

గీ. అరయభూజాకృతిఁ దలిర్చునక్కుమారి । కొమ్మమాత్రంబుగాదు కాకుత్స్థతిలక
మోవియును నిత్యపల్లవశ్రీవహించె । నవ్విధంబె మధూదయం బందెగలదు.

గీ. పంటపూఁబోఁడి గారాపుఁబట్టికొను । మూఁపు యామానవతిసూక్తి మధుర యవ్వె
లందికటసీమ కాంచీస్థలంబుగాన । సార్థమయ్యెను బురసంజ్ఞయంగలతకు.

క. కలిత నవశ్రీరూఢిన్ । బొలుపొందుట శ్రుతులు చాటు భూపుత్రికతోఁ
గలకంఠకంఠియొక్కటె । గలుగునె సరిసేయ వినుము కమలాప్తకులా.

క. అలికంబు మించుఁగ్రొన్నెల । నలికంబు శ్రీలనేలు నలకగళంబుల్
వలనమ్ములమరునడిదపు । వలనమ్ముల గెలుచు మానవతివీక్షణముల్.

గీ. అతివరోమరాజిలత యారమాత్రంబె । యరయలతసేయునది యటుండెఁ
జానకొనదీఁగకే నెందు సరిగాన । విష్ణుపదమె సాక్షి వినుకుమార.

వ. అని మునీంద్రుఁడిట్లభీష్టాలాపంబుల రఘునందనునకమంద మందాక్ష సహితానంద కందళంబు డెందంబున నంబాదుకొలుపుచు నచటనుండి కదలి పురప్రవేశంబు సేయునెడ.

క. వారిశుభాగమనము పరి । చారులవలన విని యలరి జనకుఁడు మునిచూ
డారత్నమ్ము నెదుర్కొని । యా రఘునందనులతోఁ బ్రియంబునఁ దెచ్చెన్.

వ. ఇట్లమ్మునివతుండెదుర్కొనివచ్చి సవనంబు సాంగంబుగా నొనర్చి మంగళస్నాతుండై వచ్చి నతియొనర్చి యతికృపావిధేయగాధేయ భవదాగమన కారణంబున మదీయ మఖంబు నిర్విఘ్నంబై సమాప్తంబయ్యెఁ గృతకృత్యుండనైతినని రఘుకుమార మనోహరాకార ప్రకారంబులు గనుంగొని యిట్లనియె.

ఉ. ఈసుకుమారులీయనఘులీజగదేకమనోహరప్రభా
భాసురమూర్తులీధరణిపాలక బాలకులెవ్వరిట్లు బా
ణాసనుఁ గన్నతండ్రి చెలువంతయు వీరికయొప్పఁ దాపసా
గ్రేసర పేరువెంపు నెఱిఁగింపుము సొంపు జనింపనాకుడున్.

ఉ. ఈక్షితిపాలుఁడా దశరథేంద్రుకుమారుఁడితండు తాటకా
వక్షమునొక్కకోలనె గవాక్షము చేసి నిశాచరాగ్రణీ
శిక్షయు యజ్ఞరక్షయును జేసి శిలన్ గలకంఠిఁజేసి దో
షక్షయకృత్పదాంబుజ రజంబున వచ్చె మిముంగనుంగొనన్.

చ. ఇతఁడు ధనుష్కళావిదుఁ డహీనకృపానిధి రాముఁ డీతఁ డ
ప్రతిహతదీప్తి లక్ష్మణుఁడు పావనులీ నృపనందనుల్ హరి
ప్రతిఘు లన్యులెక్కుడఁగరాని పురాంతకు విల్లుగాంచి స
న్నుతుఁ గ్రతుకర్మఠున్ నినుఁ గనుంగొను వేడుకవచ్చిరయ్యెడన్

వ. అని పలికియున్న సమయంబునఁ గౌశికుం గనుంగొని.

క. హరువిల్లు చూచుతమి ని । ర్భరహర్షంబొదవ దాశరథి ధర్మస్వ
త్వరితాగతియన్నాఁడవ । సరమిది యననవ్వి మౌని జనకునకనియెన్.

క. కనుఁగొంటిరి నిన్న ధనున్ । గనుపండువ యొదవఁగా నిఁకను నీవిలు గ
న్గొనఁ దివిరెడు నీరఘువరుఁ । డనఘా తెప్పింపుమనుడు నమ్మునికనియెన్.

శా. జీవంజీవసుహృత్కళాధరుఁడు లక్ష్మీభర్తయుం దక్కన
య్యా వాచంయమవర్య యిమ్మొలకప్రాయంపున్నరుల్ నేర్తురే
యావిల్లెక్కిడనావుడున్ నగి యెతండైనం గనుంగాక నేఁ
డీవీరాగ్రణి యెక్కుఁ డన్న నెద రాజేంద్రుండు హర్షంబునన్.

గీ. సకలనృపబాహు దర్పామిషంబు మెసవి । యన్నమైఁ జొక్కి నిద్రించు నహియపోలె
నున్నహరునిల్లు పెక్కండ్రు యోధజనులఁ । బంపి తెప్పించె జనకభూపాలుఁ డపుడు.

ఉ. చూచిరఘూద్వహుండు నెఱజోదులు వేలకొలంది యెత్తలే
రే సబలాఢ్యులయ్యు నిపుడీ ముని విల్లొక పెద్దకొండగాఁ
జూచెద రెల్లవారు నది శూలికిఁ గాకిట నాకు లక్ష్యమే
రా పతనంపుఁ బెంపు నగరా యిఁక నెక్కిడలేకతక్కినన్.

వ. అని తలంచి నిజభుజాపటుత్వ సందర్శనాసన్న సకలదిగ్దేశ రాజసందోహంబు
గనుంగొననప్పుడు.

చ. చివచివ డాసి విల్లు రఘుశేఖరుఁ డంతఁ గదల్చి పాతుఁగా
భువినిడి చూడలేని నృపపుత్త్రుల చర్మము లెత్తుబాగునన్
గవిసెనయూడ్చి పాంసువు నణంచెర జోగుణదూరుఁ డౌటకున్
జవబలయుక్తి నెక్కిడియె సత్వమె చూపుచు శార్ఙ్గిగావునన్.

క. ఆనృపసూనుఁడు సుగుణాం । భోనిధి గుణఘటన మెఱయ మొరయించెఁ బటు
జ్యానాదము సానంద । జ్యానాదంబయ్యె దశదిశాక్రాంతంబై.

క. అరమణీయ ధనుష్టం । కారము సీతాకుమారికా కల్యాణ
ప్రారంభవాద్య నిరవ । ద్యారవమై యొసఁగె సకలహర్షప్రదమై.

క. ఆవీరుఁడు తెగనిండం । గావడివిల్లిగిచి లస్తకము దృఢముష్టిన్
లావొప్పఁ బట్టిగొబ్బునఁ । జేవదలినభగ్న మయ్యెశింజినితోడన్.

క. బ్రహ్మకు బ్రహ్మాయునుఁ బర । బ్రహ్మముఁ దానైన దాశరథి విలువిఱువన్
బ్రహ్మాండచయము నాద । బ్రహ్మమయంబయ్యె మునివరప్రియకరమై.

క. కురిసెవిరిసోనవానలు । దొరసెను ధాంధోవధూ మధురగానంబుల్
నెరసెదివిఁ దూర్యరవములు । విరిసెన్ మునిమానసార విందములంతన్.

చ. జనకుఁడు గాధిసూతిఁ గని శంభుశరాసనమెక్కువెట్ట నే
ర్చునె నరమాత్రుఁ డీతఁడనుచున్ బరికించితిఁ గాఁడు కేవలుం
డినకుల పావనుండితనికిచ్చెద సీతను గూర్మినిత్తు నీ
తని యనుజత్రయంబునకుఁ దక్కినకూఁతులనున్ భవత్కృపన్.

క. అన్వేషించితినిట్టి గు । ణాన్వితు రాకొమరుఁగాన నగుఁదగుఁగా కీ
ధన్వికిఁ దన్వికి నుభయ కు । లాన్వయముల్ మెఱయఁ బరిణయంబొనరింతున్.

క. పిలిపింపు మితని తలిదం । డ్రులఁ దమ్ములనన మునీశ్వరుఁడు నట్లనవా
రలరాఁ బనిచెన్ బురిజన । మలరఁగనటులగ్న నిశ్చయము గావించెన్.

వ. అంత జనక భూకాంతుండు నితాంత సంతోషమయ హృదయుండగుచు మిథిలా నగర గోపురప్రాసాద వివిధ రాజమార్గంబు లగణితమణిమయ స్ఫారతోరణ స్తంభ సారసౌరభోల్లస దసమ కుసుమమాలికా విచిత్ర చిత్రపటవితానవిమల ముక్తాఫల రంగవల్లీవితానా నూనభాసమానరత్న దీపధూపవాసనా సమస్తవస్తు విస్తీర్ణ విపణివీథిశృంగార రచనావిశేషంబుల నలంకరించ నియమించె నచ్చట దశరథుండును దత్కళ్యాణవార్తా కర్ణనంబునఁ బ్రహర్షరసమగ్న మానసుండై భరత శత్రుఘ్న సుకుమారసూరి సుకవి వందిమాగధ సుహృద్బంధు సామంతహిత పురోహితామాత్య భృత్యమాతంగ తురంగశతాంగ భటరథినీ పరివృతుండగుచు భూరిభేరీశంఖ నిస్సాణకాహళఢక్కాహుడుక్కారవంబులు చెరయఁ గులపాలికాత్రయీ సమన్వితుండయి త్రయీతనుండనుంబోలెఁ దేజరిల్లుచు నేతేర యథోచితంబుగా నెదురుకొని జనకుండు నిజనగరంబునకుం దోడ్కొని చనియె నయ్యెడఁ గౌశికుండు రామలక్ష్మణుల దశరథునిపాలికిం దెచ్చియిచ్చినఁ గ్రక్కున నక్కునం జేర్చి శిరంబులు కరంబుమూర్కొని యమ్మునీంద్రు బహువిధంబులఁ బూజించి యిట్లనియె.

ఉ. ఆయతపుణ్యనీకృప మహాత్మజు లీ రఘు-రామలక్ష్మణుల్
ధీయుతులున్ శరసానవిజ్ఞు లమోఘశరప్రయోగ ది

వ్యాయుధ తత్త్వకోవిదులు సాహసకర్మఠ దైత్యనిర్జయో
పాయులు నైవహించిరి శుభంబుఁ గృతార్థుఁడనైతినాపుడున్.

ఉ. ఘోరునఁజేతికిచ్చితివి పుత్రుల జన్నము గాచి దైత్య సం
హారముచేసి సంయమి వరాంగనశాపము మాన్చి పుష్ప ధ
న్వారి శరాసనంబొక తృణాకృతిఁద్రుంచి జయంబునైనినున్
జేరిరినేఁడునాప్రతిన చెల్లఁగఁ దెచ్చితిఁగంటె భూవరా.

వ. అని పలుకుసమయంబున.

మ. జనకక్ష్మాపతివచ్చి నీకతన విశ్వామిత్రమౌనీంద్రయో
యినవంశాగ్రణియైన భూవిభునితో నీసత్యసౌభాగ్యవ
ర్ధనుతోనిమ్మెయి వియ్యమందఁగలిగెన్ ధన్యుండనైతిన్ వివా
హనిమిత్తోచితకృత్యముల్ సలుపరాదా యింకజాగేటికిన్.

క. అనిపలుకు జనకుపలుకుల। కును దశరథవిభుఁడు కౌశికుఁడు డెందమునం
దనురాగ మొందఁబూనిరి। గొనకొని రఘురాముఁబెండ్లి కొడుకున్ జేయన్.

వ. అర్ఘ్యేడ వశిష్ఠాదిమును లనుగ్రహించి యాశీర్వదింపం బుణ్యాంగనా జనమధుర గానంబులు బహువిధానవద్య హృద్యవాద్య ఘోషంబును విలోకనోత్సవాగత సకలదేవతా జయజయశబ్ద నృత్తగీతవాద్య కోలాహలంబును రోదసీకుహరంబునం బొదల వివాహవేదికామధ్యరత్న పీఠింగూర్చుండ నియమించి దశస్యందనుండు రఘునందనుని ముఖారవింద మందహాసోల్లాసంబు గనుంగొని యుప్పొంగు సమయంబున.

మ. శిరసంటెన్ గలకంఠియోర్తు కరరాజీవాంతరస్యందితై
లరసాస్వాదివినీలకేశ మదరోలంబంబు లుడ్డీనమై
ఖురలన్ గాంచన కాచకంకణ ఝణత్కారారవచ్ఛద్మఝుం
కరణంబుల్ సలుపన్ రఘూత్తమునకున్ గళ్యాణసంధాయికిన్.

సీ. కలికియొక్కతె వెట్టె గందంపుటటకలి జలకంబమర్చెఁ గోమలియొకర్తు
తడియొత్తెనొక్కతె లతాతన్వి గొబ్బున ధౌతవస్త్రంబిచ్చె నాతియొకతె
గద్దియ యిడెనొక్కతె ముద్దియ గూర్చుండ శిరసార్చెనొక్కతె యోషిల్లలామ
వనితయొక్కతె ధూపవాసనయొసఁగూర్చె నొకకొమ్మ దిరిదండ సికకుఁజుట్టె
మకరకుండల మాణిక్య మండనంబు। లొఱపువాటిల్లఁ గీలించె నొక్కయువిద
రత్ననీరాజనం బొక్కరమణియిచ్చె। సకలసేవ్యునకా రఘుస్వామికపుడు

భాస్కరవిలాసము. (౧౮౭-పుట శేషము.)

అదివఱకు మూఁడు నాలుగు సంవత్సరములనుండి యేటేట నా మేనమామగారు నాకు తమ పెద్దపిల్ల నిచ్చెదమనియు పెండ్లి వేగిరముగా చేయవలయుననియు నాతండ్రి గారిని తొందరపెట్టుచుండెను. నాకంటె నేఁడుసంవత్సరములు మాత్రము చిన్నదయిన ఆపిల్లను నాకు పెండ్లిచేసినయెడల నా విద్యాభివృద్ధికి భంగము కలుగుటయేకాక చిన్నతనముననే నేను గృహస్థాశ్రమముయొక్క భారము వహింపవలసివచ్చుననియు అందువలన సమస్త విధములను నా పురోభివృద్ధికి భంగముకలుగుననియు కాఁబట్టి నాకంటె పదియేండ్లు చిన్నదయిన రెండవపిల్లను నాకు పెండ్లిచేయవలయుననియు చెప్పుచు నాపెండ్లి ఒకయేటికొకయేడు నిల్పివేయుచువచ్చిరి. ఈహేతువులు నా మేనమామగారికి కొంతవఱకు నచ్చినను ముసలామె యయిన నా యమ్మమ్మ తన జీవితకాలములో నామెడను పసుపుజందెములను చూడవలయుననియు నామేనమామగారి పెద్ద కూఁతునకు తనపేరుపెట్టిరిగనుక తన నగలన్నియు ఆపిల్లకీయవలయుననియు ఆపిల్లను ఆ నగలను దౌహిత్రుఁడనయిన నాకుఁగాక మఱియొకనికిచ్చుట తనకిష్టముకాదనియు పిల్లకు ఒకయేఁటి కొకయేఁడు మీఁదఁబడినకొలఁదిని లోకులు పరిహసించుచుండిరనియు తన కోరికలన్నిటిని చెప్పి కొడుకును తొందరపెట్టుచువచ్చెను. ఈ పయిని చెప్పిన కారణములకు, వేగముగా కోడలింటికివచ్చి కాపురము చేయవలయునన్నకోరిక, తోడు కాఁగా నాతల్లియు నాకాపిల్లయే కావలయుననికోరెను. పిల్లకప్పటికి పండ్రెండు సంవత్సరము లగుటవలన ఆ సంవత్సరము పెండ్లిచేయక తప్పదని నిశ్చయించుకొని నా అమ్మమ్మయు మేనమామగారును మాయింటికివచ్చిరి. వారును నాతల్లియు ముగ్గురును గూడి నాతండ్రిగారిని గట్టిగా నిర్బంధింపఁజాగిరి. విజయనగర సంస్థానాస్థానకవిపదము మించినపిమ్మట నన్ను ఆయన బట్టపరీక్షవఱకును జదివించి రాజకీయోద్యోగములయందు సర్వోత్తమదశ కర్హునిగాఁ జేయ నెంచుకొనెనుగాని ప్రవేశపరీక్షయందే నా శ్రద్ధా జాడ్యమువలన నేను తేలిపోయిననాఁటినుండియు ఆ నిశ్చయము క్రమక్రమముగా జారిపోయెను. అందువలన నా వివాహమును నిల్పియుంచుటకు ప్రబలమయిన కారణ మొకటి తొలఁగిపోయెను. తన మనస్సు తనంతనే యింతవఱకుఁ జోటిచ్చినతర్వాత, భార్యయు, అత్తగారును, బావమఱఁదియు చనవునను బలిమిని చేయు నిర్బంధములు ఏల సఫలములుకాకపోవును? చైత్రబహుళమున వివాహముచేయుటకు నిశ్చయించిరి. ఈనడుమ నేను సామాన్యపరీక్షకుఁ బోయివచ్చితిని. అందు రెండంశములుమాత్రము నామనస్సును బాధించుచువచ్చెను. మొదటిది; ఇంగ్లీషువస్తూరి వేళ 'ఈ పదిపంక్తులును ఎంతసేపు వ్రాయవలెను' అని కలముచెక్కుచు సగముకంటె హెచ్చుకాలము కడపితిని. అప్పుడారంభించి తొందరతో వ్రాసితినిగాని ఆ తొందరవలన వ్రాఁతచెడ్డదే

కాని పంక్తులు ముగియలేదు. రెండవది; తెనుఁగు ప్రశ్నపత్రమున "సత్యమును గుఱించి రెండుపుటలు మించునట్లు వ్రాయుము." అని యొకప్రశ్నముండెను. "మించనట్లు" అనుటకు "మించునట్లు" అన్నది అచ్చుపొరపాటని తరువాత కొందఱు చెప్పిరి కాని యేమిలాభము? మొదటనే ఆ ప్రశ్నమున కుత్తరమారంభించి నావాగ్రచనా నైపుణ్యమంతయు అందు వెల్లడిచేసి పరీక్షకునకు నా సామర్థ్యమునందుఁ బక్షపాతము కలుగునట్లుగా ముఖపిథానము చేయఁ బూనితిని. పరీక్షాప్రవర్తకులు "ఒక గంటయినది." "రెండుగంట లయిపోయెను," అని బిగ్గరగాఁ జెప్పుచువచ్చినను పడుచు పండితంమన్యునికుండెడు పాండిత్యదర్పమంతతోను అయిదాఱు తెనుఁగుప్రశ్నముల కుత్తరములు వ్రాయుటకు అరగంట చాలదాయని జాగుచేసి తుది తొందరలో నాకే తృప్తికరము కాకుండున ట్లేమేమో వ్రాసితిని. అయినను, సామాన్యపరీక్షకుఁబోవు వారి సంఖ్య వేలకొలఁది నుండుటవలన, వారు వ్రాసిన యుత్తరములను బూర్ణముగా విమర్శింపఁజాలక వ్రాయఁబడిన కాగితముల సంఖ్యనుబట్టి కొందఱు పరీక్షకులు మార్కులిత్తురనియు, కొందఱంతటి యోపికయులేనివారు బల్లమీఁదనున్న యుత్తరపుఁ గాకితములకట్టనుండి నూటికిరువది యుండునట్లు పయికిఁదీసి అవి వ్రాసినవారు మాత్రము కృతార్థులగునట్లు చేయుదురనియు, ఆ దినములలో కలిగియుండిన కింవదంతి నాధారపఱచుకొని యాశపడుచుంటిని.

కాని అప్పుడు మిక్కిలి యాటోపముతో జరగుచున్న నా పెండ్లిసన్నాహము సందడిలో నాకీచింతలంతగా స్మరణకు రాలేదు. జనిత్రైకపుత్రుఁడనయిన నా పెండ్లికి వ్యయమునకు వెనుదీసి యుత్సవలోపము చేయఁగూడదని నా మాతామహియుఁదల్లియు బహుదూరము చెప్పినందున నాతండ్రిగారు తనచేత నప్పుడున్న రొక్కము రెండువేలును గాక భూములమీఁద మఱి నాలుగువేలు అప్పుచేసి పెండ్లి మిక్కిలి వైభవముతో జరగించెను. మను గుడుపులు ముగిసినతరువాత నేనింటికివచ్చునప్పటికి, కోర్టునుండి విన్నఁదనమును విషాదమును తోఁపించు మొగముతో, నాతండ్రిగారింటికి వచ్చెను. నేను భయపడి యూరకుంటినిగాని నాతల్లి ఆయనయొద్దకువెళ్ళి కారణమడుగఁగా, హీనస్వరముతో, నాఁడువచ్చిన గెజెటివలన నేను సామాన్యపరీక్షలో సహితము తేలిపోయినట్టు వార్త తెలిసెనని చెప్పెను. ఆయన ఇఁక నేనెప్పటికిని ఎందుకును బనికిరానని తలఁచెను.

ఇంతకు మునుపును నా పురోభివృద్ధివిషయమున అప్పుడప్పుడు సంభవించిన యాశాభంగములవలన ఆయనకు ఇట్టిభావము కలుగుచునే యుండెనుగాని నాబుద్ధి సూక్ష్మతయం దాయనకుఁగల నమ్మకమును, నాయందుఁగల లోపములను గనఁబడకుండఁ జేయుటయం దద్భుతశక్తిగల ఆయన పుత్రవాత్సల్యమును, ఆయన మనస్సున

దృఢముగాఁ బాదుకొనియున్న నేను గొప్పవాఁడనయ్యెదనను నిశ్చయబుద్ధియును, అసామాన్యములయి యుండినందున ఆవిషాదాదులు ఏవో తాత్కాలిక కోపవచనములుగా వెలికిఁబోవుచుండెడివిగాని మనస్సునఁ బట్టియుండలేదు. ఇప్పుడట్లుకాదు. నాబుద్ధిసూక్ష్మతయందున్న నమ్మకమును పుత్త్రవాత్సల్యమును అంతగా చలింపకున్నను నా భావ్యౌన్నత్యమందలి నిశ్చయబుద్ధిమాత్రము దరిదాపుగా నంతయును బోయెను. అందువలన ఆ మనస్థ్సితి క్రమముగా గాఢమయి గూఢమయియుండి ఆయనకును నాకునుగూడ పెక్కుమడుఁగు లధికతరమయిన ఖేదమును గలిగించెను.

ఈస్థితి కొంతకాలమున్నయెడ నా యభ్యాసమునం దెట్టిమార్పులయినను గలిగియుండునేమో చెప్పఁజాలను. దానికి ప్రతిబంధముగా నొకయవితర్కితకార్యము సంభవించి అంతను మార్చెను. విజయనగరమున నేను చదువుకొనుచుండిన దినములలో, నాకు దేశాటనమునందు మిక్కిలి యభిరుచికలదనియు, అది చక్కని లోకానుభవమును గలిగించుననియుఁ, బుస్తకములు చదివినందువలనఁ గలిగిన జ్ఞానమునకు దేశాటనమువలనఁ గలిగిన యనుభవజన్యజ్ఞానము వన్నెతెచ్చుననియు, ఇప్పటి పశ్చిమఖండవాసులేమి మనపూర్వులేమి యిందువలననే దేశాటనముతోనే విద్యాభ్యాసమును పూర్తిచేయుచుండెడివారనియు, నాసహాధ్యాయులతో తఱచుగా ముచ్చటించుచుండెడివాఁడను. ఆ మాటలను మనస్సునఁ బెట్టుకొన్న నా మిత్త్రుఁడయిన సహాధ్యాయుఁడొకఁడు నాకు జాబువ్రాయుచు విజయనగర మహారాజులుంగారు రీవా మహారాజులుంగారియొద్దకు పెండ్లిమాటల సంబంధమున తన తండ్రిగారిని అల్పపరివారముతోఁ బంపఁబోవుచున్నారనియు, నాకిష్టమయినయెడల నన్నుఁగూడఁ దీసికొనివెళ్ళుటకుఁ దన తండ్రిగారి నొడంబఱిచెదననియు, నాకుఁ దెలియఁజేసెను. ఈజాబందఁగానే నా చిరకాలాభిలాష నెఱవేఱఁ బోవుచున్నదని మిక్కిలి సంతోషించితినిగాని నా తండ్రిగారు నా ప్రయాణమున కంగీకరింపలేదు. నేను దేశాటనమువలనఁ గలుగు లాభములను బహుదూరము పొగడి ముఖ్యముగా మంత్రిపదమును గోరువారికది యవశ్యమయిన శిక్షయనియు, అట్టి అనుకూలసమయము మఱి దొరకదనియు, అప్పుడు మహారాజులుంగారికర్చు వెచ్చములతో వెళ్ళవచ్చుననియు, అంతేకాక మహారాజులుంగారి జనుఁడనై వెళ్ళుటవలన ఆయారాజ్యపరిపాలనా పద్ధతులను దెలిసికొనుట కవకాశములు కలుగుననియు, వాదించితిని. మఱియు, "ఈ పరివారములోని వారెవ్వరయినను రీవా రాజ్యమునందలి రాజుయొక్కయు ప్రజలయొక్కయు వేషభాషలను ఆచారవ్యవహారములను వర్ణించుచు ఆదేశవిశేషముల నొక గ్రంథరూపముగాఁ దెనుఁగున వ్రాసినయెడల వానికి మహారాజులుంగారు తమసంస్థానమున ముఖ్యకార్యదర్శిపని నిప్పించెదమని

సెలవిచ్చినారు' అని నామిత్రుఁడు వ్రాసినజాబు లోనిభాగమును జదివి వినిపించితిని. ముఖ్యకార్యదర్శిపని దివానుపనికి రెండవదియనియు, మొదట నాపనియందుఁ దెలివియు సామర్థ్యమును జూపినవారికి దివానుపని యీయఁబడుననియుఁ జెప్పితిని. నామాటలు విని ఆయన 'అలాగయినయెడ నీవీప్రయాణమునుండి తిరిగివచ్చినతరువాత నొక నెలదినములలో మహారాములుంగారు కోరినప్రకారముగాఁ బుస్తకమును వ్రాసెదనని ఒప్పు కొన్నపక్షమున నిన్ను వెళ్ళనిచ్చెద' ననెను. 'నా యీప్రయాణముయొక్క యుద్దేశమే యది యయియుండఁగాఁ బుస్తకమును వ్రాసెదవా యని మరల నడుగనేల' యనియు, 'తప్పక వ్రాసెద' ననియు చెప్పి ప్రయాణ సన్నాహములుచేయ నిశ్చయించుకొంటిని. నామిత్రునిపేర, నేను ప్రయాణమునకు సన్నద్ధుఁడనగుచుంటిననియు, ఎప్పుడు ఎక్కడ వివరిని గలసికొనవలయునో తెలుపుమనియు, జాబువ్రాసిపంపితిని. తన తండ్రిగారిని ఆ పయిసోమవారమునాఁడు భీమునిపట్టణమునఁ గలసికొనవలయుననియు, ఆయన ఆదినము సాయంకాలమున సపరివారముగాఁ గలకత్తాకు ఓడయెక్కి బయలుదేరు ననియు ఉత్తరము వచ్చెను. నేనాయుత్తరమందిననాఁడు బయలుదేరినయెడ సరిగా వేళకు భీమునిపట్టణముఁ జేరుదునుగాని నిజముగా నేనంతవఱకును వట్టి యాలోచనల తోనే కాలముఁ గడపితినిగాని ప్రయాణ సన్నాహము లేవియు ఆరంభింపనేలేదు. అన్నిపనులును నాఁటి సాయంకాలములోఁగాఁ గావలసియుండెను. ఇతరసమయముల యందు గడియలోఁ గాఁదగినపని ఆతొందరలో అంతయుఁ గలిపియయి గంటలోఁ గాని కాకుండెను. క్షౌరముచేయించుకొనుచు నా వెనుకప్రక్కను కాలిచప్పుడయి నప్పుడెల్లను చాకలవాఁడు బట్టలుతెచ్చెనేమో యని త్రుళ్లిపడి తిరిగి చూచెడివాఁడను. అట్లు తొందరతో శిరస్సు త్రిప్పి చూచునప్పుడు నాలుగుమాఱులు నెత్తిమీఁద గంట్లు పడెను. ఒకమాఱు కుడి కనుబొమ్మ సగము గొరగఁబడిపోయెను. మంగలవాని యజా గ్రత్తకును చాకలవాని మాంద్యమునకును వాండ్రను తిట్టుకొనుచు స్నానముచేసి భోజనముచేయునప్పటికి ఒంటిగంటదాటెను. చాకలవాఁడు బట్టలుతెచ్చినతరువాత పెట్టె యెంతసేపు సర్దుకోవలయునని ప్రాతఃకాలమునుండియు, ఆయాసపడియున్న మనస్సు విశ్రాంతిని కోరినందునను రాత్రిబండిలో తిన్నఁగా నిద్రపట్టదని యూహిం చియు, పరుండి నిద్రపోయితిని. ఆ నిద్రనుండి రాత్రి యెనిమిదిగంటలవేళ నాన్నగారు కోర్టునుండి యింటికివచ్చి లేపువఱకును దెలివిరాలేదు. నాఁటి రాత్రి బయలుదేరనియెడ వేళకు భీమునిపట్టణమందలేను; అప్పటికి చాకలవాఁడు బట్టలు తేలేదు; పెట్టెసర్దలేదు; బండి కుదుర్చుకోలేదు. వెంటనే గబగబ నోట రెండుమెతుకులువేసికొని చాకలవాని కొఱకు స్వయముగాఁబరుగెత్తి బట్టలు తెప్పించిపెట్టెసర్దుకొని బండికొఱకుపరుగెత్తితిని.

పండితరాజశతకము. (౧౮౬-పుట శేషము.)

క. వనములు గాలుచు వహ్నికి । ననిలుండు మహా సహాయుఁడవు; నతఁడే ది
వ్వెను మాయఁజేయుఁ; జెలిమి యె। వనికే నీవసుధఁ గృశునిపయి వెలనెదునే.

ఆ. గీ. బుధపరిశ్రమంబు బుధుఁడె యెఱుంగును; । రంభ భోగమెఱుఁగు జంభరిపుఁడె;
యితరుఁడెఱుఁగఁ; డెఱుగునే! సమధికమగు। ప్రసవబాధ గొడ్డురాలు వసుధ.

క. నరపతులగాధ హృదయులు । పరికింపను గూపసమితి పరిదిన నుగముల్
దొరకమి గుణిఘట కౌఘము । దొరకునె తజ్జీవనంబు తొందరపడినన్. ౮౧.

క. ధనవంతులకే మఱియును । ధనమున ఘనమగు మనోరథము; కోటులు రెం
టినిజెందు ధనువు లక్ష్యా । స్థను బొందదె; యరయు మిందు సందియమేలా. ౮౨.

తే. గీ. గారవింతురు నరు లపకారులను; ఘ। నులను గాదు; వధించు పాములను గొలుతు
రా విషాహుల మర్దించి కావఁజాల । వలఁతి గరుడుని బూజింపఁ దలఁపరుగద.

ఉ. వీనులనొంచు నాదమును వీడుచు వాయస? యాశ్రయింపుమా
తేనెలనొప్పు మావి; పికధీ భజియింతుము; కొన్నివస్తువుల్
స్థానవిశేష ధన్యములు; సర్వజనుల్మృగనాభిశంకలో
నూనరె కాంచి భూభృదళికో పరిభాగ నిపాతిపంకమున్. ౮౪.

తే. గీ. బుధుఁడు గ్రహియించి గుణదోషములను జంద్ర
గరళముల నీశ్వరుఁడుబోలె శిరముతోడ
మొదటిదానిని శ్లాఘించుఁదుదిది కుత్తు
కందె నియమించు లోకమానందమంద. ౮౫.

తే. గీ. అతిభయంకరములకెల్ల నగుదునొజ్జ । నేనయని కాలకూటమ? నీల్గకుండు
మోయి నాయన; లేవె నీతో యసైన । కుజన వచనము లీక్షోణిఁ గోట్లకొలఁది.

తే. గీ. గారవింతురు ప్రభువులుకలనె; యాభి । జాత్యమెన్నరు; శంభువు సకలదేవ
తాగణంబుండ నిజశిరోభాగమందు । బఱానుఁగాదె కలావంతు మానకెపుడు. ౮౬.

మ. ఎవరయ్యా; నివరింతు నన్నెఱుఁగుమీ; వేఁదుమ్మచెట్టు, న్బరా
భవ పాపోపహతుండఁ; బల్కెదిది యుత్త్వైరాగ్యమో; మజ్జి యిం
దవు నాడాపల సర్వథావధిక సేవ్యం; బుండినద్దారి, నా
దవునే నీడయున్నేఁ బరోపకృతి; కర్హంబే వృథాడంభముల్. ౮౭.

తే. గీ. పాత్రమున నీవి, పరగుణ పాళిరక్తి, । పరిజనులతోడి భోగము, భావబోధ,
మాజియోద్ధృత్వ,మనునట్టియధికగుణము। లైదుగలవాఁడు నెగడెడునవనిఁ బ్రభువు

మ. ద్విజ? యెవ్వండవు నీ;వపూర్వుఁడ; భవద్వేశ్మంబెటన్; సర్వమా
నజస్పృష్టం; జెవఁడోము ని; న్ననద; నెందంబాపితల్ ; దత్స్వకృతిన్

భజియింప; న్బ్రియమే, దిలాత్రిపది; యేమల్పం; బజాఁడంబి; దం
చ జహద్భావముగా బలింబలుకు వడ్డాపత్తతిన్బాపెడిన్. ౫౦.

తే. గీ. భువనగృహపతి పురుషోత్తముఁడు గ్రహీత;
ధర ప్రదేయము సప్తసాగర పరివృత;
యాగసమయము సర్వసురైకసేవ్య;
మగునుబాత్ర ప్రదాత బల్యన్యుఁ డెతఁడు. ౫౧.

మ. త్రిజగజ్జంతు హృదార్తి పూర్తికరునాత్మీయాంగనాహర్తఁ బు
ణ్యజనస్వామినినైత, "మీశుగిరి యుయ్యాలూఁచె; లీలన్శిరోం
బుజముల్గోసి గిరీశుపాదయుగమున్బూజించె;" నౌ, సాహస
మ్మజగద్విశ్రుతమంచుమెచ్చ గుణకాముల్రాముఁ గీర్తించెదన్. ౫౨.

మ. ఒనరించున్గనుమాపచాయమెది కల్పోర్వీరుహారామ మం
దు; నఖశ్రేణియదీయ మీగిమణికాంతు ల్రాగమందించు; నిం
ద్రుఁహ స్తంబదిక్రిందు; మీఁదెతని భృత్యుండైన రాధేయుచే;
తనరున్బ్రాగి సుయోధనుండతఁడె భృత్యప్రాప్త పూర్ణార్థతన్. ౫౩.

క. వినలే;దిందెందును గను । గొనమలరున నలరుప్రట్టు; కుందమ్ములు, మం
కెన, బాల? నీముఖాంబుజ । మునఁ గంటిమి నల్లగలువపూవులజతయున్. ౫౪.

మ. విని రోచాన పఠించుపద్యము రసావిర్భావహృద్యమ్ము స
ద్ఘనభావమ్ము సమస్యపూరణము నిష్కర్షించెఁ జిత్తమ్ము నం
దన మిత్రుండగు కాళిదాసుమృతి; యీ ధాత్రీతలంబందు భో
జునిబోలంగల భావ బోద్ధ యొరుఁ డెచ్చో లేఁడనంబోలదే. ౫౫.

మ. సహజీవు ద్రుపదు న్గ్రహించి, ధనురాచార్యుల్ప్రియంబంద, ని
చ్చె; హరున్బూజితుఁజేసె సాయకములం; జెందించెఁ జండాగ్నికి
న్గహనంబాహుతిఖాండవంబు దివిషన్నాథాతిరక్ష్యంబు ధూ
ర్వహుఁడై; కృష్ణసఖుండు పాండవుఁడు సంగ్రామైకయోధుండగున్. ౫౬.

తే. గీ. అప్రియము సత్యమాడిన హానియిందు; । ప్రియ మసత్యము నాడిన భీతియందు;
సత్యము ప్రియమ్ముపలుకంగఁ జనువచనము । సూనృతంబిదిహాముత్రసుఖకరంబు.

తే. గీ. ఎది, విదేశము; నిజదేశమేది, దిటము
తెలివియునుగలవానికి; దేశమేది
చేరునదె చేయు భుజబలార్జిత; మిభారి,
యేయడవి యేలదు! నఖదంష్ట్రాయుధంబు. ౫౭.

తే. గీ. ఎల్లకాలంబులను బాలు నేలు, మంచి । వైద్యుఁ, డామ్నాయమార్గ ప్రవర్తకుఁడు,
బహుధనస్వామి, యధమర్ణు బాగుగోరు । నుత్తమర్ణుండు లేనిచో నుండకహము.

క. పొగడంగఁ దగనివానిని । బొగడుము; దెగడంగరాని పురుషుని దెగడున్;
దగును దగదనక యన్నియుఁ । దెగిచేయునరుండుఁ జేర్పఁ దివిరిన ధనమున్.

తే. గీ. బలముగలవారలకు నతిభారమేమి; । దూరమన నేమి వ్యాపార ధీరమతుల;
కేది పరదేశము సువిద్యనెసఁగువారి; । కెవఁడు శత్రువు ప్రియవాదులగునరునకు.

తే. గీ. ధనముగోరుచు నీమూఢజనుఁడు కష్ట । ములెవియోర్చును వానిలోపల శతాంశ
మైనసైఁచిన మోక్షార్థియై నియతము । ముక్తిగాంచు; నదేమొ విరక్తిఁగనఁడు.

తే. గీ. లేవె? వసుధను వారిరుహావతంస । ములు మరాళవలయితము ల్గొలఁకులెన్నొ;
వానకోయిల కోరియే ఫలము వేచు । నైంద్రిసాశనిపాత నవాంబుధార. ౬౩.

క. ధనము తనకున్నదే చా । లును బొమ్మని శాంతచిత్తులుగనుండెడి స
జ్జనులకుఁగల సుఖ మత్యా । శ, నిటనటన్నరుగులెత్తు జనులకెటులగున్.

క. తనిసినవారికె నమృత । మ్మును ద్రావినవారికివలెఁ బొలుచును సుగముల్;
తనియనివారికొ యేదిన । మును గమనాగమన భజనములఁ గొందలమే. ౬౪.

క. అలిగెదవే మెవనిపయి । న్వలపెసఁగెదు నీదు తేనె వాంఛన్గమలా?
లలివెదకికొనెదు నీవెయి । దలములఁ బ్రతిదళము తేంట్లు తాత్పర్యమునన్.

ఆ. గీ. ఎవనిడప్పిదీర్ప వెవ్వఁడు త్రావఁడు । సొచ్చిలోననీరు శుద్ధహృదయ
యోసరఃప్రకాండ భాసురసన్మార్గ । రేసి మొసలికినుకరేఁగదేని.

ఆ. గీ. స్వాంతనిగ్రహమున సకలేంద్రియములును । సంనిరుద్ధములగు; సవితృమండ
లమ్ముజలధరములు క్రమ్మఁగ్రమ్మంజడు । వేయివెలుగులు; నిది విదితమెకద.

తే. గీ. ఎతఁడు ధర్మార్థమే ధనమిచ్చగించు; । నతనికిని మేలొసఁగదది; యదుసుద్రొక్కి
కాలుగడుగుటకంటెఁ ద్రొక్కకయపోల । నేని వంకరదారి నేనేగుటయురు.

తే. గీ. పిసినివిడువఁడు ధనమిస్తు పేదతనము । తనకుఁగలిగెడు ననుభయమ్మునఁ; బరమున
వచ్చునిప్పచ్చరమ్మని, పాత్రపాణి । సరసిజార్పణ మొనరించు సరగదాత. ౭౦.

తే. గీ. ధనము విడువరు లోభులు, మనలశరణు । సొచ్చెనిది, వీడ దురితము వచ్చునని యొ;
కుడువరు విసంబుకైవడి గొంతుదిగిన । యంతనంతకు సంనిధి కనుపునని యొ.

తే. గీ. మణులుస్థానచ్యుతమ్ములై మహిపమస్త । కములు సేరును; గప్పలా కాకినోళు;
లల్పతరులకె వాసభూత్యాగమున వి । షాదమగు; ఘనులకేదియు లేదబాద.

తే. గీ. పూజకు నిమిత్తములు గుణములె; గుణములు । గలుగువారలు స్త్రీలుపిల్లలన రాదు;
వినతులగునది పురుషులు వృద్ధులిందు । కలకుప్రొక్కరె యెల్లరు నెలపొడుపున.

తే. గీ. ఆపుకటి ధరణీదేవతాంఘ్రి యోగి । హృది కవీశ్వరువచనము శ్రీప్రహయోగ్ని
ముఖమునత్యంతపరిశుద్ధముగ నెఱుంగు । నది సమాలోకనాభి వాదాదులందు.
తే. గీ. మనసిజునిచేతఁ జపలతఁ గనుటయందు । మనుజలోకనివాసుల మాట సెప్ప
వలెనె? పురవైరి మన్మథశలభదహనుఁ । డట్టిముక్కంటి మగతనమర్థమయ్యె. ౨౫.
తే. గీ. పుడమినవ్వునునాదని పోరువానిఁ । దనయముఖచుంబి నగుదురు దారజారు;
లర్థములునగు, నుచితసంత్యాగహీను; । యుద్ధభీతిప్రచలితు మృత్యువుహసించు.
క. కనకము మణి గంధము రో । చన మద్దము మద్దెల గురు సప్తార్చి రవి
న్గనియే, దినముఖమునలా । తిని గనుగొనమేలు గలుగుధీయుతులారా. ౨౭.
సీ. ఇరుపురువైద్యులు, దొరలు, భార్యలు, నొకశేదె, దారినిజేను, గృషియిరుగడ
నేఁ, బెఱయూరనే, నేకుచుబిడ్డలు, కాఱుని, ల్లల్లులకంకటి, పాగ
చూరుని,ప్పప్పునినీరు, మానినవల్వ, వార్చనియోరెము, బాడెదారి,
యండకత్తె, యనిష్టమాడెడు నిల్లాలు, దీప్తిమందంబగు దివ్వె,యప్ప.
తే. గీ. నేయుజనకుఁడు, వెలిచవిఁ జెందుజనని,
పండితుఁడు గానిపుత్రుఁడు, పరమపాప
ఘము ప్రత్యక్షనరకము ల్ప్రాణఘాత
కరము లిరువదియొక్కటి యరయమేలు. ౨౯.
తే. గీ. సతతమిచ్చుకమాడెడు జనులువాంఛ । నాదరించెడువాంఛను నధికసులభు;
లింపుగాకున్ననేమని హితమొసలుకు । పురుషులును వినువారును బుడమినరుదు.
తే. గీ. మబ్బునీడ యసాధులమైత్రి పక్వ । మన్న ముత్తమ వనితలు యౌవనములు
సంచితార్థములును దిరమంచు నమ్మ । కల్పకాలోప భోగయోగ్యములె సుమ్ము.
తే. గీ. పూజితుఁడుగాఁడు బహుగుణములుగల యతఁ
డైన సుజనులు నుడువనియతఁడు; సూర్య
కాంత మాత్మీయతేజముఁ గ్రమ్మఁజేయ
జాలునె? యలబ్ధరవిపద స్పర్శమైన ౩౧.
తే. గీ. దాతయిప్పింపఁ దప్పించు తలఁపుగలుగు
వాఁడొసంగఁడు; దానదాపనపరుండు
శ్రోత్రసుఖముగఁ బలుకఁడు; సుజనుఁడొందు
దానదాపన మృదుభాషితములమూడు. ౩౨.
తే. గీ. పాత్రవితరణమున ధనవంతుఁడగును; । బ్రచురధనత నొనర్చు ధర్మంబు; ధర్మ
మున దివికినేగుఁ దప్పక; పుట్టిమరల । భాగ్యవంతుఁ డఖిలభోగ భాగియునగు.

రామచంద్రవిజయము. (౧౫౪-పుట శేషము.)

ముసలితనమైనను సుందరముగా, దార్ఢ్యముగానున్న యాయనశరీరమును జూచిన వారందఱు పడుచుతనమందాయన స్ఫురద్రూపియై యుండుననని యనుకొనకమానరు. రామచ[illegible]ం డక్కడకుఁబోఁగానే శిష్యులందఱు నితని నెగా దిగచూచి తమలో తాము ముసిముసినవ్వులు నవ్వుకొనుచుండిరి. రామచంద్రుఁడువచ్చి శాస్త్రులవారికి నమస్కారముచేయ నాయన యాతని దీవించి కూరుచుండుమనిచెప్పెను. కూరుచున్న తరువాత రామచంద్రుని సంగతులన్నియు నడిగి యాతఁడు తమదగ్గఱ చదువుకొనుటకు వచ్చినాఁడని తెలిసికొని శాస్త్రులవారు సంతోషించిరి. అంతట నొకశిష్యుఁడు రామచంద్రునితో ముచ్చటింపఁదలంచి యిట్లు సంభాషించెను.

శిష్యు— అయ్యా! తమరెంతవరకుఁ జదువుకొన్నారు?

రామ— కావ్యపంచకమువరకుఁ జదువుకొన్నాను.

శిష్యు— ఎంతకాలమయినది కావ్యములారంభించి?

రామ—మూఁడుసంవత్సరములయినది. ఇంకనేమాత్రమో కొన్నినెలలుతక్కువే.

శిష్యు—ఏమిబడాయిలయ్యా! ఎన్నఁడు కావ్యములముఖ మెఱుగనివారిదగ్గర చెప్పినట్లె చెప్పుచున్నావు. నీవెంత తెలివిగలవాఁడవైనను ఏడాదికొకకావ్యముకంటె నెక్కువ జదువగలవటయ్యా? నీవే చదువుకొన్నావా? ఇంకెవరు చదువుకోలేదా? మేము నీవలె తెలివిగలవారము కాకపోయినను కొద్ది గొప్పచదువుకొన్నవారమే.

రామ— నేనబద్ధములు చెప్పుచున్నాననియా మీ యభిప్రాయము? మూఁడు సంవత్సరములలో కావ్యములు చదువుకొనుటయొకవింతటండీ? నేనీలాగునచదివినాను.

శిష్యు— మీరుగాదుగదా బ్రహ్మరుద్రులైననుసరే యేడాదికొక్కటి చదువ నప్పటికి చచ్చిచెడి చేయఁగల విన్నపములగును. మాటలటండీ? మా గ్రామమునందు బ్రాహ్మణుడొకడు నవద్వీపము వెళ్లి యిరువదినాలుగు సంవత్సరములు వ్యాకరణ శాస్త్రము చదివినాడు. ఇంక గ్రంథముతరువాయి. నీవాకాశముమీదినుండి యూడిపడి నావా యేమిటి? అయితే దినమున కెన్నిశ్లోకములు చదివెదువాఁడవు?

రామ— పది, ఎనిమిది యీప్రకారముగా చదివెదువాఁడను.

శిష్యు— (గుండెచేతితో బాదుకొని) అబ్బా! లోకములో లేనివింత. నీతలమీద చాటి కొమ్ములుదిరిగినవారైనను రెండుమూఁడు శ్లోకములకంటె నెక్కువ జదువలేరు. (అని శాస్త్రులవారివంకజూచి) ఏమండీ? శాస్త్రులవారు! ఇతనిమాటలఁజిత్తగించినారా?

శిష్య— ఆశ్చర్యమేమున్నది? కుశాగ్రబుద్ధులున్న పక్షమున నట్లే చదువఁగలరు. ఇట్లు వారు సంభాషించునప్పటికి బాహుప్రొద్దెక్కఁగా కొందఱు శిష్యులు మాధుకర మునకును గొందఱు వారములకునుఁ గొందఱు పూటకూళ్ళయిండ్లకును బోయిరి.

రామచంద్రుఁడు శాస్త్రులవారి దగ్గర సెలవుపుచ్చుకొని శోభనాచలమునుఁ దీసికొని పూటకూళ్ళయింటికిఁ బోయెను. ఆ పూటకూటియింటి యరుగుమీఁద భోజనార్థము వచ్చిన కొందఱు రాజులు, బ్రాహ్మణులునుఁ గూరుచుండిరి. లోపల నడవలోనున్న దండెమునకు పట్టుబట్టలు వరుసగాఁ జుట్టఁబడియుండెను. ఉదయాస్తమయములు తడికాళ్ళతో మనుష్యులు తిరుగుచుండుటచేత నిల్లంతయు తేమగలిగి కొంచెము జారుగా నుండెను. చేతులను పోచీలును, మురుగులును, బంగారుతీగెలువేసిన రాగిపట్టెలును, మెడలో పలకసరులు పట్టెడ, నానును గలిగి, చలవచేసిన జరీపంచె శరీరమంతయు గనుపడునట్లు గట్టి, జుట్టుసిగ ముడివేసి, యింటఁ గొందరికిని వాకిటఁ గొందఱికిని వడ్డించుచు, భోజనములుచేసినవా రిచ్చుచున్న డబ్బుల నెడమచేత పుచ్చుకొనుచు, మిక్కిలి పనితొందరచే నూపిరియాడక తిరుగుచున్న యొక తలవెంట్రుకల విధవను జూచి, శోభనాచలము "రాజమ్మా! బాగున్నావా? ముసలాయన యేమైన దార్ఢ్యముగా తిరుగుచున్నాఁడా?" యని పలుకరించెను.

రాజ— తమ దయవల్ల బాగున్నాము. మానాన్న మునుపటివలెనే తిరుగుచున్నాఁడు గాని దగ్గుమాత్రము వదలలేదండీ. ఏమి యీవేళ మామీఁద కటాక్షము వచ్చినది?

శోభ— మరేమిలేదు. తాటిపాకనుండి మన మాదిరాజువారి చిన్నవాఁడు వచ్చినాఁడు. అతనికి మీయింట నుండవలెననియున్నది. అతని నిక్కడ నొప్పగించుటకు వచ్చినాను. పిల్లవాఁడు మిక్కిలి బుద్ధిమంతుఁడు. ఈకాలపుపిల్లలవలె నల్లరి చిల్లర వాఁడుగాఁడు. నీవందఱి నొకయెత్తు నీపిల్లవాని నొకయెత్తుగాను చూడవలెను. ఇతఁ డొకరిజోలికి నొంటికిఁబోవువాఁడుగాఁడు. తనచదువేమో, తానేమో

రాజ— దానికభ్యంతరమేమి? తమరింతదూరము శ్రమపడి రావలెనా? ఆపిల్లవానికి మఱొకలోపము రాకుండ జాగ్రతపెట్టుభారము నాది.

శోభ— రూపాయిలతని నడుగవద్దు. నెలకాగానే నేనిచ్చివేయుదును. ఇంక వంట యెంతయాలస్యముగానగును? నాలుగు గడియలకు రావచ్చునా?

రాజ— అక్కఱలేదు. రెండుగడియలలోఁగా రావచ్చును. స్నానముచేసిరా నాయనా.

అప్పుడు శోభనాచలమును, రామచంద్రుడును వెళ్లిపోయిరి. రాజమ్మది పూర్వము పలివెల నివాసస్థలము. ఆమె పెనిమిటి వివాహమైన రెండుమాసములకే కాలధర్మము నొందుటచేతను, పుట్టినింటివారి సంసారము చితికిపోవుటచేతను, రాజమ్మ, తల్లిని, తండ్రిని, తమ్ముని దీసికొని యమలాపురమువచ్చి యచట పూటకూళ్ళను

బెట్టుచు నహోరాత్రములు, వేసెడు విస్తరివేయుచు, తీసెడు విస్తరిఁ దీయుచు వంటలుచేయించుచు, వచ్చినవారికి వడ్డించుచు కాశిలోనున్న యన్నపూర్ణసత్రమునందు వలె నిరంతరాన్నదానముఁ జేయుచు నమలాపురమునందేగాక కోనసీమ యందంతటను మహాప్రసిద్ధికెక్కి విస్తారము ధనమునార్జించెను. పూటకూళ్ళుఁ బెట్టుటకారంభించి మూఁడుసంవత్సరములైనను పంద్రెండువందల రూపాయిలనార్జించెను. ఆమె మొదట నాగ్రామము వచ్చినప్పుడు వండుటకు పాత్రసామగ్రియైన లేనియిల్లు గంగాళములు మొదలైనవానితో నిండియుండఁగా మొదట కేవలము రాగిపట్టెలయిన లేని రాజమ్మ శరీరము బంగారపు నగలతో నిండియుండుట యొక యాశ్చర్యముగాను.

పాపము! దైవమోర్వఁజాలక యామెకు వైధవ్యమును దెచ్చిపెట్టి మనసువచ్చి నన్నినగలు పెట్టుకొనుట కభ్యంతరము గల్పించినాఁడుగాని లేనిపక్షమున పుణ్యస్త్రీలు పెట్టుకొను నగలన్నియు పెట్టుకొనుటకామెదగ్గఱ సామర్థ్యమున్నది. ధనము హెచ్చిన కొలఁది సుకుమారతకూడ హెచ్చినందున రాజమ్మ వంటచేయుట కష్టమని తోఁచి యొక వంటబ్రాహ్మణునిఁ బెట్టెను. మొదట వచ్చినప్పుడు రాజమ్మతండ్రి పెసరట్లు నమ్ముటచేతను, తల్లి నీళ్ళబిందెలు మోయుటచేతను, తమ్ముఁడు చలిపందిరిలో దాహమునకు నీళ్ళిచ్చుట చేతను, తాను పూటకూళ్లు పెట్టుటచేతను సంపాదించిన ద్రవ్యముతో రాజమ్మ యిప్పుడు వడ్డి వ్యాపారము చేయుచుండెను. మొదట సందటిని బ్రతిమాలి కాలక్షేపము చేయుచు కొంతధనము చేతఁజిక్కఁగానె గర్వించి మనుష్యులను రాజమ్మ నిరాకరించ నారంభించెను. ఇంటికి రాజమ్మ పెద్దాడుబడుచగుటచేత తలిదండ్రులును, తమ్ముఁడును ఆమె యడుగుదాటక నామె పేరుఁజెప్పిన గడగడ వణఁకుచుందురు. తనయొడల నాలుగయిదువందల రూపాయిల నగలఁ బెట్టుకొని, తమ్మునకైదువందలిచ్చి పెండ్లిఁజేసి తామున్న యింటివారికి నూరురూపాయ లింటిమీద బదులిచ్చి తరువాత నింకొకమాఱెబది రూపాయిలు వారిచేతిలోఁబెట్టి యాయిల్లుకొనెను. రాజమ్మసంగతి నటుండనిచ్చి యింక కథారంభము చేయుదము. తరువాత రామచంద్రుఁడు స్నానముఁజేసి మడిఁ గట్టుకొనఁగా భోజనము లారంభమాయెను. ఆసమయమునందు రాజమ్మ వడ్డనఁ జేయుచు, రామచంద్రుని వృత్తాంతమునుఁ దెలిసికొని యతఁడు నియోగియని చెప్పిన తరువాత నిట్లు మాటాడ నారంభించెను.

రాజ— మొగమోటపడకు నాయనా! నియోగపు బిడ్డవు. కొంచెము పరువు ప్రతిష్ఠలకు దేవులాడువారు మన నియోగులే. మేముగూడ నియోగులమే యని చెప్పుటకు నీవంటివారిదగ్గఱ సిగ్గుగానుండును. సగము చచ్చి సుమండీ యీపనిఁ జేయుచున్నది.

రామ— అవును. కాలము తప్పివచ్చినప్పు డేమిచేయఁగలము?

రాజ— నీవు చెపితేనమ్ముదువో లేదోగాని మాసంసారస్థితి, యేబదియావుల పాడి. కావలసినంత ధాన్యపుపంట. ఏవస్తువుకైనా నొకరియింటికి వెళ్ళనక్కఱలేకుండ కాలిమీఁద కాలువేసికొని కూర్చున్నవాళ్ళము. ఇవతలచెంబు అవతలఁబెట్టి యెఱుగనుసుమీ. ఆలాటిదానిని, మా యశక్తి యెక్కడనుండి వచ్చినదో బిందెలకు బిందెలు దింపుచున్నాను. నేటికాలమున కింతకర్మమును దెచ్చిపెట్టినావా దైవమాయని పొట్టకోస మీపనిఁ జేయుచుండగుదునన్మాయని తిరుగుచున్నాను. ఎంత సుకుమారముగ పెరిగినానో యంతకష్టము వచ్చినది.

రామ— నియోగులిటువంటిపనిఁ జేయవలసినపక్షమునకష్టముగా నేయుండును.

రాజ— కూచిమంచివారు, మాచిరాజువారు, మంత్రిప్రగడవారు మాకు బాంధవులే. వారెవరయినఁ గంటఁబడినప్పుడు ప్రాణము చచ్చినట్టుగానుందును. ఇప్పుడైన నాకడబ్బుసొమ్ము మిగిలించుకొనవలెనని లేదు. వాళ్ళడబ్బు వాళ్ళకుఁబెట్టి యేలాగునైన మాట దక్కించుకోవలెనని యుద్దేశమే.

ఇట్లు వారు మాటాడుకొనునప్పటికి భోజనమునకు మఱిఁగొందఱు, చిరకాలము క్రిందటఁ దడిపిన పట్టుబట్టలఁ గట్టుకొని యన్నముఁ దినుచుండిరి.

ఒకమనుష్యుడు— రాజమ్మగారు! కొంతయన్నము చల్లగాను, కొంతయన్నము వెచ్చగానునున్న దేమండీ? పొడియన్నమేమయిన గలిసినదా యేమి?

రాజ— ఊరుకోవయ్యా! ఎవరైనను మీ మాటలకు నవ్వుదురు. అన్నము చల్లారినదేమో.

రెండవ— పప్పులో గంజివాసన వేయుచున్నట్లు గనఁబడుచున్నదేమి?

రాజ—మీకు కొంచెము రొంపపట్టినదేమో. పప్పులో గంజివాసనయేమిటండీ?

మూడవ— ఏమిటండీ! అవతలరాజులకు వడ్డించగా మిగిలిన యన్నము మాకు వడ్డించినారేమండీ. అంత బొత్తుగా మాలకూడా? కొంచెము కుడి యెడమవద్దటండీ?

రాజ— చాలులేవయ్యా! నేర్చుకొనిపోయినావు. నీమాటలు నీవుసరే. నీవే యాచారవంతుడవా? ఇవతలవాళ్ళే యంత మాలకూడు తినువాళ్ళా? నేనింటనుండి పళ్ళెము తెచ్చి వడ్డనచేయుచున్నందుకా యీలాటిమాటలు?

నాల్గవ— అన్నట్టు, జ్ఞాపకమువచ్చినది. రాజమ్మగారూ! మీ మఱదిభార్య ప్రసవమైనదట. పురుడు వెళ్లలేదుగదా? మీరు మడిగట్టుకొన్నారేమి?

రాజ— అయ్యో! మాకు వారికి తరములు తప్పిపోయినవండీ.

నాల్గవ— మఱదికి మీకు తరము లేలాగున విడిపోవునండీ? జ్ఞాతులుగనుకనా?

రాజ— పురిటిదినములు వెళ్ళిపోయినవి.

నాల్గవ—ఈవేళకుతొమ్మిది. శుద్ధిస్నానముగాలేదు. రామరామ. పురిటికూడు తినినందుకు రేపంచగవ్యస్నానముచేయవలెను. మీరెప్పుడునిలాగే. వెనుకచద్దియన్నముఁ బెట్టుమన్నపుడు మైలబట్టతోనే పెట్టినారు. ఈయాచార మెక్కడనుఁ జూడలేదు.

మొదటి— పచ్చడిలో మెతుకులు కనఁబడుచున్నవేమండీ?

రెండవ— ఇందాక నెవరో దిగఁబెట్టినపచ్చడి వేరేతీసి దాచుచుండగా నేను చూచినాను. అది పొరబాటుచేత నీకుఁ బడినదేమో.

మొదటి— నారాయణ! నారాయణ! ఎంగిలిగూడ నెక్కడ తినగలమన్నా? ఛీ! నాకీయన్నమువద్దు. (అని ఔపోసనముపట్టి లేచిపోయినాఁడు)

రాజ— (కోపమువచ్చి) వెళ్లవయ్యా! గడియ గడియకు బెదరించి యెంతకాల ముండగలవు. పాపము! పొరుగూరినుండి వచ్చినారు. తల్లిదండ్రులెవరు దగ్గఱలేరు గదా యని సమస్త సదుపాయములుచేసి సొంతయింటికంటె నెక్కువ యాదరణ చేయుచున్నందుకా మీరిలాగున చెవులుపట్టుకొని యాడించుట? పైపైనున్నది మన మాటలుపడుదనని మీరనుకొనుచున్నారుగాబోలు. నే నాలాగునమాటలు పడుదానను కాను. మీయిష్టమయిన నుండుఁడి, కష్టమైనపక్షమున వెళ్లుండి. నావంటివారు లక్షమంది మీకున్నారు. మీవంటివారు లక్షమంది మాకున్నారు. మాతెక్కలు చల్లగానున్నంత సేపు భయములేదు. ఇప్పటికయిన లెక్కఁజూచియిచ్చి మఱీ వెళ్లుండి. అందాక పట్టుపంచె పట్టుకొని వెళ్ళవద్దు.

నాల్గవ— సరే! ఉంచుకొండి పట్టుపంచె. నాకు భయములేదు.

రాజ— అవతల చున్నముండ డబ్బులుపుచ్చుకొని కడుపుఁగాల్చెడిది. అదే మంచిది. పరమార్థమ్మా ంచెడు మావంటి పసుపుగలవాండ్రకు కాలముగాదు. వాండ్రదగ్గఱ నోరేయెత్తరు. ఆమాయముండ కేలాగున డబ్బు దక్కునో తెలియదమ్మా?

అని యనఁగానే పట్టుపంచెవదలి యతఁడుపోయెను. రామచంద్రుఁడును భోజనానంతరము పాఠశాలకుఁబోయెను. శిష్టాచార సంపత్తిగల సంప్రదాయము నందుఁ బుట్టిన రామచంద్రుఁడు పూటకూటియింట బొట్టుఁబెట్టుకొనక, కాళ్లుకడుగు కొనక, మడిబట్టల గట్టుకొనక భోజనముచేయువారలనుజూచి పట్టణవాసములయందు గలవైచిత్ర్యముల కాశ్చర్యమునొందెను. అంతలో నతని యాశ్చర్యము సమాప్తము నొందక రాజమ్మచర్యలు, భోజనమునకు వచ్చినవారి సంభాషణలు విన్నపిదప నధిక మాయెను. రామచంద్రుఁడు ఆ దినముమొదలు విశ్వనాథశాస్త్రిలవారియింటనే పండుకొనుచు నచటి సహాధ్యాయులతో సుఖముగా కాలముగడుపుచుండెను. ప్రతి దినము మధ్యాహ్నము భోజనమైనతరువాత శాస్త్రిలవారు గేదెకు గడ్డినిమిత్తము

పాలమునకుఁ బోయినప్పుడు గురుశుశ్రూషయం దొకరికంటె నొకరు మించవలెనని పనిఁ జేయుచున్న శిష్యులతోఁ గలసి, శాస్త్రులవారికి తనచేత పనిచేయించుట కిష్టము లేకున్నను, తానుఁ గూడ శక్తిలోపము లేక శుశ్రూషఁ జేయుచుండెను. విశ్వనాథ శాస్త్రులవారికి రామచంద్రునిమీఁదగల మంచి యభిప్రాయ మంతకంతకు హెచ్చెను. జనమనోహరమయిన యాకారమును, నాకారమునకుఁ దగిన బుద్ధిసంపదయు, బుద్ధిసంపద కనుగుణమయిన విద్యాసక్తియు, విద్యాసక్తి కలంకారము పెట్టుచున్న వినయసంపత్తియు, నర్జునునియందు ద్రోణాచార్యునకువలెనే రామచంద్రునియందు విశ్వనాథ శాస్త్రులవారికిమంచి ప్రేమను గలిగించెను. శాస్త్రులవారి యింటియెదుటనే గ్రామమునందెల్ల తగు పెద్దమనుష్యులును సంపన్న గృహస్థులునయిన మంత్రిప్రగడ శరభరాజుగారియిల్లు గలదు. ఆయన కుమారుఁడు రామచంద్రుని యీడుగలవాఁడు శాస్త్రులవారి దగ్గఱ చదువుకొనుచు రామచంద్రుని సత్ప్రవర్తనమునకును, బుద్ధికిని సంతోషించి యతనితో స్నేహము చేసి యతఁడెక్కడనుండిన తానక్కడనుండుచు, నీతనికే లోపము తటస్థమయినను సహాయముచేయుటకు తాను సిద్ధముగానుండి యతని నతి గౌరవముతోఁ జూచుచుండెను. వారిద్దరును కృష్ణార్జునులవలె నతిశయస్నేహముచేతఁ బ్రసిద్ధికెక్కిరి. సహజముగా మంచి శారీరముగల రామచంద్రునకు రాగజ్ఞానము వచ్చితేఁగా పుస్తకము నతిశ్రావ్యముగా చదువఁగలుగుటచేత శరభరాజుగారప్పుడప్పు డతనినిఁ బిలిపించి పుస్తకముఁ జదివించుచుందురు. పుష్పసౌరభ్యమువలెనే వ్యాపించిన రామచంద్రుని కీర్తివలన నతనియందు మంచి యభిప్రాయముగల శరభరాజుగారి మనస్సునకు, విశ్వనాథ శాస్త్రులవారును. కుమారుఁడును జేయు న్యాయమైన స్తుతులు చక్కగా నాటి పిల్లవానియం ద [illegible] స్థైన యనురాగమును గలిగించెను. ఇది యిట్లుండఁగా రామచంద్రుఁడు పూటకూటియింటఁ బ్రవేశించి రెండు మాసములయినది. ఒకపర్యాయము రాజమ్మ లెక్కకు తొందరపెట్టఁగా శోభనాచలము రెండురూపాయల నిచ్చెనుగాని తరువాత నొక దమ్మిడీనయిన నియ్యలేదు. తరువాత రామచంద్రుఁడు తన సహాధ్యాయునియొద్ద రెండురూపాయలు బదులుచేసి రాజమ్మకిచ్చెను. ఇట్లు రాజమ్మకొకమాసపుసొమ్ము మాత్రము ముట్టినదిగాని రెండవమాసపుసొమ్ము ముట్టనందున నామె రామచంద్రుని నిలువనీయక బాధఁ బెట్టనారంభించెను. శోభనాచలమే సొమ్మునిత్తునని మొదట నొప్పుకొని, తరువాత నీయవలసిన యవసరము లేదనియు, రామచంద్రుఁడే యడుగుమనియు, రాజమ్మకు రహస్యముగా వర్తమానమునంపెను. శోభనాచలము తన స్నేహితునకు పదునేనురూపాయిల బదులిప్పించి, తానిరువదిరూపాయిల బదులుపుచ్చుకొని స్నేహితునిచేత సొమ్మిప్పిం

చనులేదు, తానీయనులేదు. ధనముపుచ్చుకొన్నపుడున్న చొరవయు, ధైర్యమును మరల సొమ్మునిచ్చునపుడాతనియందుఁ గనఁబడవయ్యెను. తనస్నేహితుఁడీయవలసిన ఋణమునకుఁ దా నుత్తరవాదినిగాననియు, తనసొమ్మే తానీయఁగలననియుఁ జెప్పి, శోభనాచలము, రామచంద్రుఁడు తనయింటికి తడిమన్ను పొడిమన్నగునట్లు తిరిగినను నొకడబ్బయిన నీయక వచ్చినపుడెల్ల సాయంకాలము రమ్మని యొకమాఱును, నుదయమున రమ్మని యొకమాఱును, సొమ్మందలేదని యింకొకమాఱును, మనసులోనే మీయను కొన వద్దని యొకమాఱును, తనకు చాల మొగమోటముగానున్నదని యింకొకమాఱును, చెప్పినమాటచెప్పక వానిని దిప్పుచుండెను. రామచంద్రుఁడేవేళప్పుడు సొమ్మిచ్చెనో గాని శోభనాచలమునకు సొమ్మెన్నఁడు నంద నేలేదు. అవసరమెక్కుడై తనయింటి కేతఁడు వచ్చినకొలంది శోభనాచలమునకు సొమ్మీయవలెనను నభిప్రాయముతగ్గి పలుమాఱతఁడు వచ్చినందులకు విసుకుపొచ్చెను. రామచంద్రుఁ డింటికి వెళ్ళినపుడు శోభనాచలముగుపడక, యింటనుండక, నొకవేళ నింటనుండిన లేఁడనిపించుచు, వీధిలో నెదురైనప్పుడు ప్రక్కసందులో కైనను, దగ్గఱయింటికయినను, బోవుచు, నట్లుచేయ వీలుగానపుడు ముసుగువేసికొని స్నేహితులమధ్య దాగుచు, మొగమున కేదయిన నడ్డముపెట్టుకొనుచు, కాలము గడుపుచువచ్చెను. అతిస్వల్పకాల సంపాదితమైనవారి స్నేహము, క్రమక్రమముగా, మొగమాటమై, లజ్జయై, మనస్పర్థయై, నిష్ఠురమై, యాగ్రహమై, తుదకు రానురాను కలహముగా పరిణమించెను. తుదకు రాజమ్మయొక్క బాధ పడఁజాలక యొకనాఁడుదయాస్తమయములు వాకిటఁ గూర్చుండి వెంకటరత్నముతోఁ గూడ వచ్చుచున్న శోభనాచలమును పట్టుకొని రామచంద్రుఁడు విధిలేక యీప్రకారముగా మాటాడనారంభించెను.

రామ— అయ్యా! శోభనాచలముగారు! ఎంతకాలము తమ యింటిచుట్టు నేను తిరిగినను నామీఁద ననుగ్రహమింకను రాలేదుగదా? రాజమ్మగారు నన్ను నిలువ నిచ్చుటలేదు. ఱేపో మాపో యింటనుండి నన్నామె వెడలఁగొట్టును. నామనవి చిత్తగించి లెక్క దయచేయుఁడు. తమరుచితముగ నిచ్చినట్లు సంతోషించెదను. పుచ్చుకొన్న సొమ్ముగాని మఱియొకటిగాదుగదా?

శోభ—(ఆగ్రహముతో, కన్నులెఱ్ఱచేసి) నీకేమయిన కొంచెము బుద్ధియున్నదా లేదా? పెద్దపిన్నలున్నారను సందేహమేమియు నక్కరలేదా? అందఱు నీవలె తుచ్ఛులే యనుకొన్నావా? నీవు బ్రతికిన బ్రతుకు కొద్ది నీపరువుకొద్ది యడిగినావు. నీసంప్రదాయమెటువంటిది? నీసంగతి నేనాదినముననే గ్రహించినాను.

రామ— అయ్యా! తమకంతకోపమెందుకు? నేనేమన్నాను? నావల్లతప్పున్న క్షమింపుఁడు.

శోభ— మేము నిన్ను క్షమింపదగ్గవారమా? నీవే నన్ను క్షమింపవలెను. చచ్చిచెడి యేలాగో రెండుగుల్లలు తెగనమ్ముకొని నీవుకాఁగా సొమ్ముసంపాదించినావు. నీదగ్గఱ ఋణములు పుచ్చుకొనుట నాదే బుద్ధితక్కువ. నీవీస్వల్పమునకు మొగము చెండుకొనుచున్నావుగాని యీలాటివి లక్షలు సంపాదించినాము. లక్షలు వ్యయము చేసినాము. నావంటివానికిది యొకలెక్కగాదు.

రామ— అందుచేతనే త్వరగా దయచేయించండి. నేరమంతయు నాదే.

శోభ— ఇయ్యకమానుదువూ యేమిటి? ఇచ్చినదాక చచ్చినట్లుండు. అప్పడనుకరాదు నీసొమ్మేంతచేయును? నీవెంతచేయుదువు? నీనైజము కనఁబఱచుకొన్నావు. నీసొమ్ము వారమునాటికి గిరగిరఁద్రిప్పి పారవేసెదను. నీకంటె నిర్భాగ్యుఁడుగాని నీసొమ్ము నపహరించఁడు. నీకు గతిలేదుగాని మాకు లేకపోలేదు. ఉపకారమునకుఁబోఁగా నపకారమెదురయినదట! వచ్చిననాఁడు మాయింటనుఁచుకొని బంధువుఁడుగదాయని సమస్తవిధముల నాదరించినందుకా యీమాటలు? సాటి నియోగపువాఁడవని నీకింత నిర్వాహకము చేయవలెనని యనుకొన్నాను. అయ్యా! వెంకటరత్నముగారు! ఆరాత్రి దొంగలుపడినప్పుడు తాను కుఱ్ఱవాఁడు భయపడునని దగ్గఱగా మీఁద చెయ్యివేసికొని పండుకొన్నాను. ఆ విశ్వాసమయిన లేదు. ఈకాలములో నెవరికి నుపకారముఁ జేయఁగూడదండి. నాయనా! రేపు నీసొమ్ము నీకు పంపెదను. ఇప్పటికివెళ్లు.

వెంక— ఇంత మంచివారు మీతోనే పడినదికాదు. ఇఁక మీ గ్రామమునం దెవరితో సరిపడును? బాగానే స్వార్థాపడఁగలఁడు. సరసముగానే యున్నది.

రామ— మీచిత్తము. ఇఁక నేనడుగను. ఆమాట మీరే దక్కించుకోవలెను.

శోభ— ఆమలాపురము నీళ్లొడలపట్టినవి. పెంకెతనము ముదిరినది. మాట దక్కించుకోవలెనుగాదు? ఇది జ్ఞాపకముంచుకో.

రామ— తమరాచంద్రార్కము నాకుజ్ఞాపకముండునట్లుచక్కనిపనిఁజేసినారు.

అని మెల్లగా ననుకొని మాటలతో లెమల్చి తన్ను శిక్షింపక దయదలఁచి పోనిచ్చినందులకు మనసులో సంతోషించుచు దేవునకనేకవందనములఁ జేయుచు పూటకూటిదానికేమి ప్రత్యుత్తరము చెప్పుదునాయని యాలోచించుచు కొనుచు రామచంద్రుఁడు వచ్చెను. రాఁగానే రాజమ్మ వానినిజూచి యిట్లనియెను.

రాజ— లెక్కఁదెచ్చినావయ్యా?

వివేకవిజయము. (౧౬౯-పుట శేషము.)

హా! ఎంత దేశాభిమానహీనుఁడను? ఔరా! అట్లనుకొనుటకు నాకెంతకష్టముగా నున్నది? ఓ దురభిమానమా! నన్ను బాధించక లేచిపొమ్ము. నాకేమాత్రమైన నాత్మ గౌరవమున్నయెడల నేను నడుముకట్టుకొని నిలిచి, పడుటకు సిద్ధమైయున్న నాసంఘ కుడ్యమును బాగుచేయవలదా? హా! స్వాభిమానము నన్నెట్లు వేధించుచున్నది! ఈలోపలిబాధను తప్పించుకోలేను. నేను తప్పక వితంతువును వివాహము చేసికొనె దను. ... ... ఆఁగు, ఆఁగు. ఓ లేఖినీ! త్వరపడకుము. ఇతరులుకూడవచ్చి నాతోచేరిన నెంత సంతోషముతో నేనీపనిచేయఁగలను? ... ... ఛీ! ఏమి నా మనోదౌర్బల్యము? ఇతరులమాట యెందుకు? ఈశ్వరానుగ్రహము కోరువాఁడ నయితివేని. ఇది నీవు చేయవలసిన విధాయక కృత్యమని నా యంతరాత్మ బోధించు చున్నప్పుడు పరులసాహాయ్య మపేక్షించు టెందుకు? ఇఁక నేనీ నిశ్చయమునుమానను. తప్పక వితంతువును వివాహము చేసికొందును. ఎందఱేమన్నను నా యాత్మబోధ మున కనుగుణముగా నడుచుకొన్నానన్న తృప్తి నాకుండును. ఈశ్వరభక్తుఁ డింత కంటె కోరవలసిన ప్రతిఫలమేమి? నా మనస్సునకు తృప్తిలేకపోయినప్పుడు నాకితర సుఖములు లక్షయున్న నేమిప్రయోజనము? ఇప్పటికి తొమ్మిదిగంటలు దాటిపోయి నది. భోజనమునకుఁ బోయివచ్చి నాయనగారికి నానిశ్చయమును మఱుఁగుపఱచక ఉత్తరము శీఘ్రముగా వ్రాసెదను?

అని భోజనమునకుఁ బోయెను. ఉత్తరమును వ్రాయవలసిన విధమునుగూర్చి యోచించుచు, చంద్రశేఖరశాస్త్రి భోజనము చేయుచుండెను. తండ్రిగారు కుదిర్చిన సంబంధను తన కిష్టములేదని మాత్రము వ్రాసి యూరకుండవలెనని మొదట యోచించెనుగాని, ఎప్పటికైనను తాను చేసికొన్న నిశ్చయము బయలఁబడక మాన దనియు, ఎప్పటికైనను తండ్రిగారి యాగ్రహముయొక్క తీక్ష్ణతను సహించక తీఱదనియు తలఁచి, అంత్యనిష్ఠురముకంటె నాది నిష్ఠురమే మంచిదనుకొని వితంతువును వివాహమునుచేసికోఁ బోవుచున్నానని వ్రాయనుద్యమించియుండెను. పూర్వాచార బద్ధులైన తండ్రిగారి కొక్కసారిగా గొడ్డలిపెట్టువలె నీ సంగతిని తెలుపుట బాగుగా నుండదేమో యను సందేహముమాత్ర మాతనిని బాధించుచుండెను. ఉన్నసంగతి నొక్కమాటే తెలుపుటకు మాఱుగా, ఇప్పుడు వారు మాటలాడిన సంబంధము తన కిష్టములేదనియు, కొంతకాలమువఱకు వివాహము చేసికొనననియు వ్రాయుట యుచితముగాఁ దోచెను. అయిన నిందు కాతనిమనస్సు సమ్మతించినదికాదు. తాను వితంతువును వివాహమును చేసికొనఁబోవుచుండియు, దానిని మఱుఁగుపఱిచి, ఇప్పుడు

వివాహమే చేసికొన నిష్టములేదనుటకంటె నసత్యమెయ్యది? సత్యమును పాలించెడు శీలముగల చంద్రశేఖరశాస్త్రి యింతటి యసత్యమున కెట్లు సాహసింపఁగలఁడు?

"నేనీ యసత్యమున కొడిగట్టలేను," అని తనలో ననుకొన మొదలుపెట్టెను "కాఁబట్టి నేనే మిషను కల్పింపక, ఆఱు సంవత్సరముల పిల్లను వివాహమగుట నా మనస్సాక్షికి బాధకముగానున్నది గనుకను, దేశక్షేమకరమగు వితంతువివాహ సదాచారమును నావంటి చదువుకొన్నవా రవలంబించుట విధిగనుకను, వితంతువును వివాహమాడుటకు నిశ్చయముచేసికొన్నానని నిజమును దాచిపుచ్చక వ్రాసెదను."

నిన్నటిరాత్రి నిద్రపట్టకపోవుటచేతను, ఉదయమునుండియు ముందుచేయవలసిన కార్యమునుగూర్చి యాలోచించుటవలన మనస్సు శ్రమఁజెందియుండుటచేతను, చంద్రశేఖరశాస్త్రి భోజనముచేసి పక్కవేసికొని పండుకొన్న పావుగంటలోపల కనుమోడ్చెను. భోజనముచేసి వచ్చినప్పుడు తాను కృతనిశ్చయుఁడగుటవలన మనోవ్యథ తగ్గినదనియు, దేశమును వృద్ధికిఁ దెచ్చుటకు ముఖ్యసాధనములైన కులాచారసంస్కారములలోనెల్లను కష్టతరమైన పునర్వివాహవిషయమునందు తాను పనిచేయుపాటి భాగ్యము తనకు లభించినదనియు, సంతోషించుచు, ఆసంతోష పరవశత్వముచేత నుత్తరము వ్రాయ తడవుచేసి నిద్రపట్టుచున్నదని పొడకట్టినప్పుడు నిద్రలేచినవెనుక ఉత్తరము వ్రాయవచ్చునని యనుకొనెను. నిద్రలేచునప్పటికి మూఁడుగంటలయ్యెను; మాధ్యాహ్నిక భోజనమునకు వేళ మిగిలిపోయెను; ఆఁకలిబాధ యధికముగనుండెను. అంతట త్వరపడి లేచి యతఁడు రెండవపర్యాయము భోజనమునకుఁ బోయెను.

పూటకూటివాండ్ర యింటినుండి వచ్చినతోడనే యతఁ డుత్తరము వ్రాయుటకు సిద్ధపడెను; కాని నిద్రపోవుటకు పూర్వమున్న కార్యోత్సాహము శమియించిపోయెను; ఉదయమునపుట్టిన సందేహములు రెట్టించి మరల ప్రబలసాగెను; మనోనిశ్చయమునకు తోడ్పడిన యాలోచనలు, నక్షత్రములు సూర్యోదయమునందువలె, అదృశ్యము కాఁజొచ్చెను. ఆరంభించిన యుత్తరమును మానివేసి నిరుత్సాహుఁడై తన్ను తానిట్లు ప్రశ్నవేసికొన మొదలుపెట్టెను.

"కలగంటినా యేమి? నావంటివాఁడేమి? ఇంతటి ఘనకార్యమును సాధింపఁగలుగుటేమి? నేనంతటి సత్కార్యమును సాధించెడుపాటి శక్తిమంతుఁడనా? నాకంతటి ధైర్యసాహసము లెక్కడివి? సాహసమా!— తలఁచుకొన్నకార్యము యొక్క యోగ్యతయు, నాకు విధియైనకార్యమును జేయుచున్నాననెడు మనస్సంతుష్టియు, దేశమునకు మేలుచేయవలెనన్న యిచ్ఛయు, వితంతుకాంత లనుభవించు శోచనీయమైన దుర్దశయు, ఇన్నియు కలిసి నాయందు సాహసమును పుట్టింపఁజాలవా?

ధైర్యమా! — నాకీలోకమున ప్రియతములగు తల్లిదండ్రులను బంధుజనులను విడనాడి, ఈశ్వరునే నమ్ముకొని, కష్టసుఖముల భారము నాయనమీఁదనే వేసి పనిచేయుచున్నప్పు డా మహామహుఁడు నాకు చేయూఁతయై నిలిచి ధైర్యరసముతో నాహృదయమును పూరింపకుండునా? ఛీ! దుర్నీతులెట్లు నాధైర్యమును చూఱగొనుచు, సత్కార్యము నిదివఱకే యవలంబించకుండ నిరోధించి, విద్యాసాగరునివంటి సత్పురుషులు చూపిన మార్గమునసైతము నన్ను నడువనియ్యక యింతవఱకు నడ్డుపెట్టినవి! కడచినదానిని పోనిమ్ము. ఇఁకముం దట్టివాని కవకాశమియ్యను. సర్వశక్తుఁడయిన యీశ్వరుఁడు నాకు తోడయి యున్నప్పుడు కొండలును, ఏఱులును, మహావార్ధులును, అడ్డమువచ్చినను నాకు భయములేదు. ఇటున్న సూర్యుఁడటు తిరిగినను, నేను పట్టిన కార్యమును సాధించితీఱెదను."

ఇట్లనుకొని అతివేగముతో నుత్తరమును వ్రాయనారంభించి రెండుపంక్తులు వ్రాసి, వీధివంకఁ జూచుచుండెను. అప్పుడు రాజవీధియందు జనులు పరుగులిడుచుండిరి. కారణము నరయఁగా 'కుమ్మరగుంట' వద్ద నిండ్లు కాలుచున్నవని చెప్పినందున, గదితలుపు గొళ్లెముపెట్టి, రాజవీధియందు నిలఁబడి, మింటికెగయుచున్న నిప్పుకణములను పొగనుచూచి విచారమును సూచించు మొగముతో రంగస్థలమునకుఁ బోయెను. అప్పుడు గాలి వడిగా వీచుచుండెను, కాలుచున్న గుడిసెలవాండ్రు కొయ్యకొణతములను జాగ్రత్తపెట్టుకొనుచుండిరి. గాలి భయముచే చుట్టుపట్టులనున్న తాటాకుల యిండ్లవాండ్రు పైకప్పును నీటితో తడుపుకొనుచుండిరి. అగ్నిజ్వాలలు రెండుమూఁడు గజములదూరమునుండి మీఁదకు దుముకునట్లున్నను, ప్రక్కవారు ఇంటియాకులను విప్పివేయుటకు మాఱుగా, తమగృహమును రక్షింప గాలిదేవునికి మ్రొక్కులిడుచు, అగ్నిదేవుని శాంతినిమిత్తము నేతితోఁగలిసిన పదార్థములను మంటలపైకి విసరివేయుచుండిరి. చంద్రశేఖరశాస్త్రి వారియవివేకమునకును, అంతకంటె నధికముగా అగ్నిబారినిబడి కాలిపోవుటకు సిద్ధముగానున్న యిండ్లపై తాటియాకులను తీసివేసిగాని అట్లుచేయుటకు యజమానులను ప్రోత్సాహపెట్టిగాని వారికి సాయము చేయుటకు మాఱుగా చోద్యము చూడవచ్చినవారివలె నిలఁబడియున్న మహాజనుల యుపేక్షకును, అద్భుత విషాదములనొంది, కాలుటకు సిద్ధముగానున్న యొక కొంపపై యాకులను దీసివేయ మొదలుపెట్టెను. ఇంటివారాతఁడు చేయుచున్న యుపకారము నపకారముగా నెంచి మొట్టమొదట తిట్టనారంభించిరిగాని, ఆయిల్లంటుకోక తాటియాకులు తీయక పైని నీళ్ళుచల్లుచున్నవారి ప్రక్క యిల్లు కాలిపోయినప్పుడు, వారితనికి వందనములాచరింప మొదలుపెట్టిరి. మనశాస్త్రి చేసినపనికి సంతోషపడి యాతని

చూచి యాపన్నులకు సాయముచేసిన విద్యార్థు లనేకులచ్చటనుండిరి. వారితోడఁగలిసి చంద్రశేఖరశాస్త్రి మంటలు చల్లారి గాలి తగ్గినవెనుక నింటికివచ్చెను.

ఈ తొట్రుపాటువలన మనశ్శాంతిలేక మొదట ఉత్తరమును ముగించవలెనను కొన్నను వ్రాయ మనస్సొప్పక చంద్రశేఖరశాస్త్రి చల్లగాలికి గోదావరి గట్టునకుఁ బోయెను. అచ్చట కూరుచున్న సోమశంకర మాదిగాఁగల విద్యార్థులు కొందఱీతని రాకనుజూచి "ఓహో! సంస్కారకర్తలా! ఎక్కడికిఁ జనుచున్నారు? కొంచెమునే పిక్కడ కూర్చుండి మీ సంస్కారమేమో మాకుకూడ నంటించిపోవచ్చును."

చంద్ర— సంస్కార మొకరంటించుటవల్ల వచ్చునదికాదు. మంచిచెడ్డల నాలోచించుకోఁదగినస్థితిలో నున్నవారికి దాని యావశ్యకము తనంతనది బోధపడి—

సోమ— (తనదగ్గర కూరుచున్న బంధునితో) వీరు సంస్కారమన్న బహు పట్టుదలకలవారునుండీ. రెండవ విద్యాసాగరులంతవారు. వీరిదర్శనము మీరెప్పుడును చేయలేనట్లున్నది.

సో. బంధువు— లేదు. వీరెవరికొమారులు.

సోమ— వ్యాఘ్రావధానులుగారని విజయవాడలో నొక గొప్ప శ్రోత్రియు లున్నారు మీరు వినియేయుందురు. వారికీయన జ్యేష్ఠపుత్రులు.

సో. బంధువు— అట్లయిన తండ్రిగారికి మంచికీర్తియే తేఁగలరు.

సోమ— ఏడిచినాఁడు. ఏమో యిక్కడ చదువుకొనుచున్న నాలుగునెలలు సంస్కారమని చెంకలువైచుకొని తరువాత నిటువంటివారే దేవతార్చన లారంభించెదరు.

చంద్ర—సంస్కారమన్న నీ కిష్టములేకున్న పక్షమున హేతువులుచెప్పి వాదించుము. ఊరక మావంటివారిని నిందించిన నేమిప్రయోజనము?

సోమ— మీహేతువులును మీవాదాలును నాకు గిట్టవు. యుక్తులంటేనే నాకు తలనొప్పి. నేను పలానప్పుడన్నానని కుడిడొక్కలో నుంచుకో; ఒక్క నీవేకాదు సంస్కారపక్షమువారమని యెగిరిపడెడు మీవాండ్రెవ్వరైననుసరే గడ్డిపరకంతైనను పని చేయలేరు; మీప్రయత్నములన్నియు చెడఁగొట్టి వెలివేయించకపోతినా నాపేరు మార్చి పేరుపెట్టు.

చంద్ర— నీవంటివారి బెదరింపులకు జడిసెడువారము కాము. నీవు చేసెడి దేమోచేసి పుణ్యముకట్టుకొనుము; మీప్రయత్నములుమాత్రము మమ్ము నష్టపెట్టలేవు.

నాలుగవ ప్రకరణము.

సాయంకాల మైదుగంటలవేళ విజయవాడయందు చల్లనిగాడ్పులు జీవకోటికిఁ బ్రాణములుపోయుటకుఁ బరమేశ్వరునిచేఁ బంపఁబడిన దేవదూతలవలె, మంద మందముగా వీచుచుండెను. కోకిలకూజితములు శ్రావ్యముగా వినవచ్చుచు కర్ణరసాయనము చేయుచుండెను. ఒకవైపున తూర్పు గవాక్షమునుండి వీచుచున్న మలయమారుతములను సాయముచేసికొని కర్పూర సువాసనలతో వచ్చుచున్న మంచిగంధపునెత్తావులును, రెండవవైపున నుత్తరపుదొడ్డిలోని సగము వికసించిన మల్లెమొగ్గలనుండియు, గులాబి పుష్పములనుండియు, చేమంతి కుసుమములనుండియు గుమిగూడి వచ్చుచున్న పరిమళములును. కలిసికొను స్థానమై యుత్తరపు పంచపాళియందిద్ద రక్కచెల్లెండ్రు గూరుచుండి యుండిరి. వీరిచెంతను చాపమీఁద కొన్ని గ్రంథములు క్రమముతప్పి పడియుండెను. చాపదిగువను వెలిబూడిదయు, పయిడి ప్రత్తిగింజలును, సానయు, వత్తుల పెట్టెయు నుండెను. వీరు కూర్చున్నతావునకు నాలుగడుగుల దూరమున నీరుకావి దోవతులు దండెములందుఁ గదలుచుండెను. ఈ దండెములవద్ద నూతనముగా వేయఁబడిన తోటకూర మడియొకటి యుండెను. మీనాక్షి కొంతసేపు వత్తులనుజేసికొని, పిమ్మట చాపమీఁది పుస్తకముల నప్పుడప్పుడు తిరుగవేయుచు, "పంచీకరణము" ను అందమైన గుండ్రటి "కత్తు" తో పట్టిపట్టి వ్రాయుచుండెను. ఆమె సులేఖనముండే కాక, ఆంధ్రమందలి యుద్గ్రంథములను చదివి స్వయముగా నర్థముచేసికొనుటయందును ప్రతిభావంతురాలని యక్కడి పుస్తకములే తెలుపుచున్నవి. బాల్యమునుండియు నామెకు "తారాశశాంక విజయము", "బిల్హణీయము" మొదలగు శృంగార ప్రబంధములను జదువుటయం దిష్టములేదు; ఆమె ప్రాణతుల్యముగాఁ జూచుకొనుచున్న 'సీతా రామాంజనేయ సంవాదము', 'ఆత్మబోధామృతరసము', 'కైవల్యసారము', 'కైవల్య నవనీతము', 'కైవల్యపారిజాతము', 'అద్వైతముక్తాకలాపము', 'వాసుదేవమననము', 'వసిష్ఠజనకసంవాదము', 'భగవద్గీతలు' 'జ్ఞానవాసిష్ఠము' అను గ్రంథముల నామె తన యత్తవారిచ్చు భరణమునుండి కూడఁ బెట్టుకొన్న మూల్యము పెట్టికొనెను. వ్రాత నేర్పును, చదివిన పుస్తకసంఖ్యయు, ఆమె హస్తము లతిమృదులములనియు, ఆమె శాంతి భూషణురాలనియు విశదీకరించుచున్నవి, అయినను ఆమె రూపరేఖావిలాసములను గూర్చియు కొన్ని ముఖ్యాంశములను స్పష్టముగా వ్యక్తీకరించక సందిగ్ధముగాను వివాదాస్పదముగాను నుంచుట మంచిది కాదు. మీనాక్షి వదనము పసిమిచాయ కలదయినను వెలవెలపోయియుండును; ఆమె పరోపకారముఁజేయు సుశీలముగలది.

నాసిక కొంచెము చిన్నదయినను చప్పిడిముక్కు గాక చక్కఁగానే యుండును; కన్నులు చేరలఁ గొలువఁదగినట్లు విశాలములయి యుండును. పెదవులు రదములు మొదలయిన వేవి యెంత యందముగా నున్నను, సంస్కారశూన్యములయిన శిరోజములక్రమముగా పైఁబడి విభూతిబొట్టుచే సొంపుచెడియున్న లలాటము నాక్రమించియుండుటచేత నిప్పుడు ముఖలక్షణము లంతగా వర్ణనీయములుగాలేవు. ఆమె బుద్ధిపాటవమును గూర్చి యామె స్నేహితురాలితరులతో నిట్లుచెప్పచువచ్చెను. "మనలో మీనాక్షివంటి తెలిసిన మనిషి నాకెవ్వరూ కనపడలేదు. ఆమె మహాజ్ఞాని. ఆమెను నేను కలుసు కొన్నప్పుడల్లా నాలుగు పుణ్యపుముక్కలు వుపదేశించి సాక్షాత్తూ వైకుంఠం నాకళ్ళ యెదుట కనపరుస్తుంది. ఆమెమాటలు మధురంగాను వినడానికి యింపుగాను వుంటాయి. ఆమెకూ మాణిక్యానికీ చాలా తేడావుంది."

మాణిక్యము మీనాక్షివలె నిరుగుపొరుగువారికి ప్రేమాస్పదురాలు కాదు. ఇట్లని యామె మీనాక్షికంటె కురూపిణియనుగాదు; మీనాక్షికున్న సుగుణము లామెకు లేకపోనులేదు. అయినను తోడివారి యనిష్టమునకు హేతువులుండకపోవు. మీనాక్షి వలెఁగాక మాణిక్యాంబ (ఈమె నీపేరనుకూడ పిలుచుటగలదు) అనన్య సాధారణ సహజ సౌందర్యముచేఁ దోడివారినందఱిని మించియున్నది. అప్పవలె సమయమునకుఁ దగినట్లు పరుల యిష్టానుసారముగా నడుచుకొనక, మాణిక్యాంబ తాను దేనినైన చేయుటకు పూర్వము దానికిఁగల సాధక బాధకములను యోగ్యతా యోగ్యతలను తనలో నాలోచించుకొని, అది మంచిదని తోఁచినప్పుడు పరుల మెప్పునకు చూడక స్వేష్టానుసారముగా వర్తించుచుండును. ఈమెను పెండ్లికొమార్తెను జేసినప్పుడు తోడి చెలులెందఱు చెప్పినను, సోదరులు బ్రతిమాలుకొన్నను, బంధుజనులు పెదవులు విఱిచి నను, "రాగిడి చంద్రవంక" అను నలంకారమును ధరింపకుండుట యామె మనో నిశ్చయమునకు నిదర్శనముగా చెప్పవచ్చును. ఇట్లు పరేష్టాతిరిక్తముగా వర్తించినప్పు డెల్లను, ఆమెయొక్క స్వేష్టానుసరణైకమతికిని, అసాధారణ సౌందర్యమునకును సంబంధమును గలిపి, అందమునకు గర్వపడి తమమాటలయందు లక్ష్యముంచదని యామెనుగూర్చి యితరులనుకొనుచువచ్చిరి. తోడివారికందఱికి నామెయెడల నిట్టి యసూయయున్నను, వారెన్నడుగాని తనప్రవర్తనమందికళంక మున్నదని వ్రేలుమడచి చూపుట కవకాశము లేకుండునట్లు మాణిక్యాంబ నడచుకొనుచుండెను. అక్కచెల్లె ల్రిద్దరును దీనులయెడల దయగలవారేయైనను, మీనాక్షి దానార్హులగు సత్పాత్రులని పంచాంగపు బ్రాహ్మణులకే మాత్రమే భిక్షముపెట్టుచుండును; మాణిక్యాంబ యట్లు కాక దయనీయులును అసహాయులునగు వికలాంగులే నిజముగా దానార్హులని వారికి

మాత్రమే బిచ్చముపెట్టుచుండును. రూపలావణ్యములందును బుద్ధిగరిమయందునుగూడ నక్కచెల్లెండ్రకు వ్యత్యాసములున్నవి. పేరునకు మీనాక్షియైనను పెద్దయాబిడకన్ను లుపవాసములచేత కాంతిహీనములయి గుంటలు పడినవి; మాణిక్యాంబయొక్క నేత్రములు ప్రకాశమానములై సౌందర్యలక్ష్మికి స్థానభూతములయినట్లు కనఁబడుచున్నవి; ముఖచ్ఛాయ దేదీప్యమానమై వంగపండుచాయనుబోలి వెలవెల పాఱియున్న మీనాక్షియొక్క మోముచాయను క్రిందుపఱుచుచున్నట్లున్నది; ఇరువురు మాటాడునపుడు స్వభావమధురములైన మాణిక్యాంబ మాటలపొందిక మీనాక్షియొక్క కటుస్వరమునకు మార్దవము నేర్పుచున్నట్లుండును. మాణిక్యాంబయొక్క కలకలలాడునవ్వు మొగమామె సురూపమునకు నూతన సౌభాగ్యమును, ముఖమునకు నూత్నకళలను, సహజలావణ్యమునకు నూత్న శృంగారమును ప్రసాదించుచుండును. మీనాక్షివలె నీమె విరక్తిమార్గోపదేశప్రధానములైన గ్రంథములను జదువక, భారత రామాయణములను, ముఖ్యముగా భాగవతమును నిత్యము జదువుచు భగవంతుని మహామహిమలను సృష్టియందుఁ గనుచు నానందించుచుండును. అక్కవలె నీమె చదువుదానినెల్లను మూఢవిశ్వాసముతోఁ జేకొనక, సహేతుకములై విమర్శకు నిలిచినట్టి వానినిమాత్రమే విశ్వసించుచుండును.

ఇంతవఱకును మాణిక్యాంబయొక్క పూర్వాకారమును సౌందర్యమును ప్రమాదవశమున వర్ణించుచున్నాను. కటా! ఇప్పుడామెరూపమెట్లు మాఱిపోయినది! ఆమె యిప్పుడు ధరించిన యంచులేని నీరుకావిబట్టయు, కళాహీనములై కన్పట్టు నేత్రములును నా పూర్వోక్తవర్ణనము నతిశయోక్తియనియు, అసత్యకల్పనయనియు నిందించుచున్నవి గదా! అయిన నామెరూపము నిపుడు చూఱగొని కనఁబడనీకున్న యీ యమాంగళ్యచిహ్నములు నాలుగుసంవత్సరములకు వెనుక నామెయందుఁ గన్పడలేదని యామెను జూచినవారెల్లరు సాక్ష్యమియ్యఁగలరుగాన నావర్ణన మసత్యకల్పనముగాదని నన్ను క్షమియింపకపోరు. కాలవక్రతచే శిథిలములై పడిపోవుచున్న పూర్వరాజగృహప్రాకారములను వెనుకటి గౌరవముచేతనో యనునట్లాశ్రయించుకొని వానిప్రకృత దుర్దశను జనులదృష్టినుండి మఱుఁగుపఱుచుటకో యనునట్లుమనోహరములైనకుసుమపల్లవములతో వాని నామూలమును గ్రమ్మెడు తీఁగెలవలె, పచ్చనివర్ణము పూర్ణముగాఁ దొఱఁగిపోని యామె సుందరఫాలతలమునందు మలయానిలవశమునఁ గ్రమ్మిన యత్యంతకోమలములైన కురులవస్థా వైపరీత్యముచే నలంకార రహితమైయున్న యామె వదనమునందలి విచార చిహ్నములను గప్పి పుచ్చుటయేకాక దానికొకరీతియందమును సహితమిచ్చుచున్నవి. శోచనీయమైన యా సురూపవతియొక్క వదనదైన్యమును జూచినప్పుడు, పూర్వపు సౌభాగ్యము మరల నామెకు లభించినయెడలఁ గన్నులపండువుగాఁ జూడ

వలెనని జాలిగుండెగలవా రెవ్వరు కోరకుండఁగలరు? అయిననిప్పు డామె మొగమువంక నిపుణముగాఁ బరిశీలించి చూచినయెడల, ఏదియో రాఁగల భాగ్యమును దలఁచుకొని లోలోన నువ్విళ్లూరుచున్నట్లుత్సాహ చిహ్నము లందు బొత్తిగాఁ గన్పడకపోవు.

మీనాక్షి చెల్లెలికి వైరాగ్యోపదేశముచేసి యామె మనస్సు నెటులైన నైహిక సుఖ విముఖముగాఁ జేయవలెనని వేదాంతప్రసంగము లప్పుడప్పు డామెతో జరుపు చుండును. చెల్లెలీదినమున వెనుకటివలె పూలచెట్లలోఁ దిరుగుటయందుఁ బ్రొద్దు పుచ్చక తనవద్దఁ గూర్చుండుట కనిపెట్టి, మీనాక్షి వ్రాతనుమానివేసి యామెనుప్రసంగమునకు దింపెను. ఇదివఱకే చెల్లెలి నొడఁబఱిచి యామెను వేదాంతగ్రంథములను చదువునట్లు చేయఁగలిగినందునకు సంతోషించి, వానిఁజదువుటవలన నామెమనస్సెట్లుం డెనో యని యామెను గదలించిచూడఁగా నామె భక్తియే మోక్షసాధనమని చెప్పి నందున, ఆమెను తన వాదశక్తిచూపి యొప్పించి వేదాంతమార్గమునకు దింపనెంచి, మీనాక్షి యిట్లుపలికెను.

“నీవు మోక్షసాధనమని చెప్పిన భక్తిమార్గము వేదాంతవార్తికమునందు యోగాభ్యాసానికి పనికివచ్చుననిన్నీ, యోగము జ్ఞానసాధనమనిన్నీ, ‘జ్ఞానం వినా మోక్షోన సిధ్యతి’ యని యున్నందున జ్ఞానముమాత్రమే మోక్షసాధనమనిన్నీ చెప్పఁబడినది.”

మాణి— ఏదో గ్రంథమందేమో చెప్పఁబడినదనుటవలన ప్రయోజనములేదు. భక్తి యోగమునకును, యోగము జ్ఞానమునకును, ఎట్లు సాధనములో, కేవల జ్ఞాన మాత్రమున మోక్షమెట్లువచ్చునో, అందున్నదాని నేకరువుపెట్టక నీయనుభవమును బట్టి చెప్పుము.

మీనా— “యోమాంపశ్యతి సర్వత్ర సర్వంచమయిపశ్యతి” అనఁగా సర్వమందున్నా యీశ్వరునిన్నీ యీశ్వరునియందు సర్వమున్నూ భక్తిమార్గంచేతచూచి, పిమ్మట యోగాభ్యాసంచేత “సర్వం ఖల్విదంబ్రహ్మ” యను యీదృష్టిని స్థిరపఱుచుకొని, “అహంబ్రహ్మాస్మి” ఆదిగాఁగల మహావాక్యాలను జ్ఞానంచేత అనుభవఁలోకి తెచ్చుకుంటే కైవల్యం వస్తుంది.

మాణి— ఇందులో నీకెంతవఱకు అనుభవములోనికి వచ్చినది?

మీనా— ప్రొద్దున్నమొదలు సాయంత్రందాకా యింట్లో చాకిరీచేసుకునే నావంటిదాని అనుభవానికేం లే. దేవుడిచ్చిన వేదాల్లో చెప్పబడ్డమార్గం యిది. మనవంటివాళ్ళకి యింత నోమూవ్రతమూ చేసుకుని భక్తి కుదుర్చుకుంటూ ఉండే యింకోజన్మంలోనైనా జ్ఞానం వస్తుంది.

మాణి— ఇంకోజన్మమేయుండి యప్పుడును వైధవ్యమే వచ్చినయెడల—

 (సశేషము) గోటేటి - కనకరాజు.

స్తవరాజము.

గీ. దేవ నాదోషముల నీవు దివ్యమహిమ । కతమునం జేసి యొరులెఱుఁగంగ నేర
రప్పుడప్పుడు నే విను నట్టిరీతి । వారు నను బొగడుచునుందు వారలౌట.

గీ. నేను నన్నెఱిఁగినరీతి నిక్కమొరులు । నన్నెఱింగిరయేనియు నన్ను నిప్పు
డెంత బొగడిరి యవ్వార లంతదూర । వలయుటకుఁ గారణము దేవ గలుగుఁజుమ్ము.

గీ. పరులచూడ్కికి మేలైన పనులుకొన్ని । చేసియుందును బో దేవ చెలిమినైన
ఐన నామదిలో నెట్టివైన పాప । చింతలవిగల వాకొతెల్ప సిగ్గువొడము.

క. నాపశు కామోద్రేకము । నాపాపము చింతలెల్ల నాహృదయములో
నేపారు గర్వపటిమయుఁ । జూప తెలియఁగకున్న నీవు చూడవె దేవా.

క. అదిగావున నాగుణములు । మదినన్నులుకఁగఁ జేయు మాడ్కి నొరులు న
న్నిదితముగఁ బొగడుచుండుట । యదినను సంతోషపెట్ట దక్కటి దేవా.

క. కారణములేక నన్నారు । లేరైనను బొగడఁగడఁగిరే నాల్లనుజూ
కారణము లేకనన్న । వ్వారలు దూరెదరయేని వలచెద దేవా.

క. నాచెయ్యు లెట్టులగపడ । నాచేతో వృత్తమెల్ల నయయుక్తముగా
నాచూపఱ కెట్లుండిన । నీచూడ్కికి నింపుచేసి నిలుపవె దేవా.

బాణగీతము.

గీ. మింటికే బాణ మేయంగ మంటిమీఁదఁ । బడియె నచ్చోటు నేఁ గానఁ బడయనైతి
బాణవేగంబు తలపోయ వాయువేగ । మును జయించుచు దృగ్వేగమును జయించె.

గీ. వదలితిని గీత మొకనాఁడు బయలనదియుఁ । బడియె నెందేని ధరమీఁద బడిన చక్కి
గానఁ బడయను గీతవేగంబు ననుస । రింపఁగల సూక్ష్మదృష్టి యేరికిలేఁగలదు.

గీ. పెద్దకాలంబునకుఁ గంటి వెనుక నొక్క । చెట్టులో బాణమును జెక్కు చెదరకుండ
వెండి యొకచెలి హృదయారవిందమందు । నారగీతము గంటి నాద్యంతముగను.

గీ. నరుల మనములోన నాటిన యానాటు । లౌర నిష్ఠురంబులైన మృదువు
లైన వెడలనేర వది యేమియెన్నియు । పాయములను దలఁప వసుధలోన.

అక్షరమైత్రి.

గీ. ఒకని వెనుక నొక్కఁ డుర్విలో హితులెల్లఁ । బోవువారు హితుఁడు పోనివాఁడు
పుడమిలోనఁ గలఁడె వెడఁబాయకుండెడు । చెలిమి మదిని దలఁపఁగల దెయొండు.

గీ. అస్థిరంబైన యీలోక మకటయొక్క । టే దలంపఁగ నాధారమే నిమనకు
బ్రదికియుండినఁ జచ్చినఁ బడయనేర । మే సుఖంబులు నెన్నండు నిదినిజంబు.

గీ. మనకు గోచరమగు జీవమునకుఁ గాల । మునకు బాహిరముగ దివ్యఘనజగంబు
గలదు జీవంబు స్థిరమందుఁ గల్గఁగాక । సఖ్యసంబంధములును శాశ్వతములందు.

గీ. ఆలజగంబుమీఁదఁ గలదందు నెడఁబాపు । లెవ్వియును గరావ వించుకైన
మేలికొలకయైన మేలువారే కాక । నిష్ఠురైకవార లెవరు లేరు.

గీ. ఇందుఁజచ్చువార లందలకేగి యా । దివ్యలోకమందు భవ్యమయిన
పదవినొంది పెద్ద ముదమందుచొండ్రొరు । లెసఁగువారు ప్రేమ నొసక మెసఁగ.

గీ. ఒకటివెనుక నొకటి యూహింప నవ్విధం । బున నచుక్క లెల్లఁ బోవుచుండుఁ
బాపుఁగొండమీఁదఁ బొడిచిన యది మొ । దలుంటుదాఁక నడిమిమింటఁ బ్రొద్దు.

గీ. ఐనఁ జుక్కయొక్కటే నంధకారంబు । నందుఁ గ్రుంకఁ బోదయవియు నెల్ల
దివ్యమైనయట్టి దేశంబునందున । మఱుగుపడి కరమ్ము మెఱయుచుండు.

భౌతికము.

సీ. పూలతోఁ బండ్లతోఁ బొల్పొందు వృక్షాళిపచ్చని సస్యముల్ పరగుచుండ
భూమిదేవిని జూచిపొలఁతిరోనీతోడమూఁడులోకంబుల నీడుగలదె
ఇదిమొదల్ నడుమిదియిదితుదియన రాక కరఁగిపోసిన వెండికరణిఁబరఁగు
నలసముద్రునిజూచి యయ్యనీకును జూడమూఁడులోకంబుల నీడుగలదె
యనుచుఁబొగడితి నంతనయ్యమ్మయయ్య! భ్రమసితివినీవు మముఁజూచి బ్రహ్మాండ
నేఁటిదేసుమ్మి మాచెల్వునిక్కమునక । టంచుఁ బ్రత్యుత్తరంబిచ్చి రకటనాకు.

సీ. బంగారురథమెక్కి పొంగుచుఁ గ్రాలుచుఁగన్నులు మిఱుమిట్లు గ్రమ్మఁజేయు
సూర్యదేవునిజూచి యార్యనీకునుజూడ మూఁడు లోకంబుల నీడుగలదె
వేసవియందలి వేఁడిమిహరియింప నెలమితో నమృతంబు చిలుకరించు
చందమామనుమింటఁ గనఁజూచినీకును మూఁడులోకంబుల నీడుగలదె
యనుచుఁబొగడితినంతనయ్యయ్యలపుడు! భ్రమసితివినీవుమముఁజూచి బ్రహ్మాండ
మావెలుంగులు మూన్నాళ్లు సూవెనిక్క । మంచుఁ బ్రత్యుత్తరంబిచ్చిరకటనాకు.

సీ. ఇంతంతయనిభక్తు లెన్నంగఁజాలని యురు కరుణారస మొప్పుదేవ
యింతంతయనియోగు లెఱుఁగంగఁజాలని యురు మహిమోన్నతి యొప్పుదేవ
అకటనీసృజియించి నట్టిపదార్థంబు లందల్పమైన యీ యవనిమొదలు
గాఁగల యట్టివేకరమిట్టులొప్పారఁ బాపిష్ఠనరులును వానిఁజూచి
కులుకుచుండంగఁ దత్పాపములుహరించి । యెల్లవైకుంఠపురములో నహహనీదు
సన్నిధినివారి నునుపనీసమ్మతించు । దివ్యభవనంబు లెట్లున్నొ తెలియవశమె.

---

280 తాడూరి- లక్ష్మీనరసింహారావు.

భామినీవిలాసమున శృంగారవిలాసము. (౨౬౦-పుట శేషము)

చ. వినయము హెచ్చఁజేసి, కడు వేడుకఁ బెద్దలమ్రొక్కఁ, బుత్రునిం
గనుమని వారలాడు శుభకారిణిఁ బ్రత్యభివాదభారతి
స్వని విమల, స్సమీప తరుసిద్ధయుత స్స్వరమప్రమోద పూ
ర్ణనవసమాదరమ్ము గమనస్వని నించెఁ గటాక్షమాలికన్. ౬.

క. ననుఁగనుచు వలపునన్నును । జనులకు వెఱపునఁ గలంగు సారంగవిలో
చన యరవిరిదామర పూ । లనుబోలెడు తళుకుఁ గన్నులను మఱవనయో. ౭.

క. ముదిత? బలుపొందివరుసం । బదరామల కామ్రదాడిమ ఘనమ్ముల సం
పదఁగొని నీవక్షోజము । లెపుగుఁగలభ కుంభలక్ష్మి నిపుడుహరింపన్. ౮.

తే. గీ. లీలచేతనె నిరసించి లికుచలక్ష్మిఁ, । బాఁబనంటుల చక్కదనంబునవ్వి,
నీలవారిజలోచన? నీకుచములు । కనకగిరిఁ బిల్చునిప్పుడు గలహమునకు. ౯.

క. లలితాలక, నీగండ । స్థలి యితవై శ్రవణలక్ష్మి దనరెడుదాని
న్దలఁచెదవలకడ లలనా । తిలకమ? లావణ్యమునకు దిగ్గియ? చెలియా? ౧౦.

క. పొడగని వేకువ వెలుఁగున్, । సడలిన పోఁక ముడిబిగిచి, శయనము వీడం
గడఁగు జలజాక్షి పొక్కిలి । నడితమ్మిబెడంగు డిగద నాయెదయెపుడున్. ౧౧.

క. ఆటతమి చెలులతో నా । మాటాడుచు బాల మాటిమాటికి, విని నా
మాట నికటమునఁ, గడు నే । మోటందోలుకారు మెఱపు నొప్పువహించెన్.

ఉ. లేని దెనూపుతప్పు పొరలించి చనంగ హాళికిక్రోసమెం
తేనడరించి చెంతవచియించినఁ జాల్కను నీరుగన్నుల
న్గానుగఁ బేదకొనతి ఘన స్తనభారమునన్వణఁకఁ బ
ద్మానన పల్క నియ్యకొనదయ్యెనె దెయ్యదిపల్కు నెచ్చెలీ. ౧౩.

ఉ. చక్కఁగ సాంగవేదములు శాస్త్రములు న్స్మృతులు న్పురాణము
న్దక్కనవన్ని సద్గురునిదాపున నేర్చుకొనంగఁ దద్దెం
పెక్కు వివేకమందనుకనే పురుషార్థము సంగఁజాలు న
మ్మక్కమృగార్భకేక్షణ యపాంగవిలాసము నమ్మఁడెంతకున్. ౧౪.

క. జనులు పతివచ్చెనన విను । చును జెదరునవచ్చి గవనిచోటికిఁ జంద్రా
నన, చల్లఁజేయు! నాలో । చనములు హరిణాక్షియెపుడు చంద్రికవోలెన్.

క. కడసంజనెపుడు నేవ । చ్చెడుతఱి యిలుగవకునందుఁ జెలి గనులిడుచుం
బొడగనెఁ జేరిన నన్న । ప్పుడు; పిదపను దెలివిఁ జెందె మొగమంగనకున్. ౧౬.

క. చనుమొననిమిరికరమ్మునఁ । జనఁజయ్యన దవులకు న్నిజప్రియుఁడుతదా
ననవనజ మెఱుపుకొనలను । గనుకనులను భామినికనెఁ గనెమిన్నకయే. ౧౭.

క. గురుపరివృతయయిఁ గపోలము । బరికించెను సెపమున బాల, ఘాపులపసిఁడి తా
మరతూఁడించుక కన్నుల । పరువముగా ననుగటాక్షపాత్రుని నర్చెన్. ౧౮.

క. కెద్దలనచుమనతాంగిని । మద్దియనేని ల్పితమ్ము మొగ్గము మోద౦
దద్దచెవియూకులాడఁగ । ముద్దుగ బామముడిచి నన్నుఁ బాడగని కలఁగెన్.

క. కనులెత్తి సేయుదనునయ । మున; క్రొమ్ముక్కున నహహబాష్పములుజాలొక్కనుఁ; బో
దును నా నుసులులువోవునో । యనుసందియ; మెఱుఁగదేన నలరెదో యింతీ.

మ. అదయా? బొంకెను; నాచెఱంగువిడుమీ; యజ్ఞాతమే నాపయి
న్మది నీకుంగలకూర్మియంచు నయనాంభస్సంతతోద్ధార ను
న్మదకోకస్తని ధూతభూషణ వియన్మధ్య న్లతాతన్వి నే
నిదురానివ్వెడభద్ర యెవ్వరుగనంటేఁ జాలువారాసతిన్. ౨౧.

క. దరితరుణి నవ్వు మొగమును, । సరసునవిరిదమ్మిఁ గాంచి సంమోహమున౦
బరువిడు నిటునటు శిశుమధు । కరమాల, మరందపాన కాంక్షాధికతన్. ౨౨.

క. కనిసవతిముత్తె సరి గుతిఁ । బెనిమిటియొద, ముదనుగదురఁ బెనుమూఁపున ము
న్ననిచినతననుచేదీ । వనుభామిని యాత్మణంబ వాయందిగిచెన్. ౨౩.

క. మెడవంచిపట్టి, యింత, మొ । గుడునును గనుదమ్ములమరఁ, గొదలేకూర్పు
ల్వెడల, నాడల విలవిలవో । యెడు నంగనపొందు సమయమెంతేఁదలఁతున్.

క. కినుకను మెయిసోఁకఁగ వెలిఁ । జని యిరుజాములకువచ్చి సన్నయెదో వా
కౌనునను దెలిసియె బెదరునఁ । గనుచునిలుసిరివలె మందగతిఁ జెలివచ్చెన్. ౨౫.

క. ఎడనాఁడిడి యంగము లె । క్కడ నక్కడవిగ్రుచు చెప్పుడుఁ, గాంతునియూఖ్య
న్నడిపెడి సఖులముఖంబునఁ । బడఁతుక గడుఁ బేదచూపుఁ బఱిపెడినదిగో.

క. కొమయింపుండినే తమ భవ । నమునకుఁజని గురులుబలసిన న్నిడద్రిప్పన్
బామవంకరవడి చిఱున । వ్వు మొలకగల మోముటుసలుఁ బుట్టువుఁదలఁతున్.

ఉ. గండపుఁ గొండత్రాఁచు గమిగ్రక్కఁగఁ గ్రక్కనఁ బ్రాణభంగముం
జెందఁగఁ జేయువాయువులు శీతములల్లన వీచుచుండె; మా
కందమునగ్రమందిదిగోఁ గర్ణసుఖంబుగ మ్రోయుచున్న యిం
దిందిరమాలమించెడు మతిన్ననఁ గోరుదునెట్లునిప్పుడూ. ౨౮.

క. సరియగుదు మామకాస్వప । హరణమున శశాంక? నీవు హాలహలముతో;
నరుఁడెవ్వఁడు నిన్ను విపే । కరహితుఁడై వాడెనమృతకరనామమునన్. ౨౯.

క. వడిఁజనుకపోతిఁ గొని కూ । యిడు తత్సహచారియెనుట నిడునన్గని, యూ
పడఁతిచిఱునగవు సరసత । నడరన్ముఖపద్మమల్ల నల్లనఁబాంచెన్. ౩౦.

క. కదలకు ముంగడఁజీఁకటి । సడలించును గాఁకలడఁచు సంతప్తులకున్;
ముడుఁచు నరవిందలక్ష్ముల, । నడరి చకోరాక్షి? నీముఖామలరోచుల్. ౩౧.

ఆ. గీ. మేను గగురుపొడువ మెల్లమెల్లన చన్ను । నంట్ల నడుమ నాదు నఖపదంబుఁ
గనుచుఁబాల జాలమున మన్ముఖముగని । యపుడపొచ్చెనిలు భయానతాంగి.

ఆ. గీ. అలతాంగి తనకపోలమూలము నావ । దనమునందు సరిగనునిచి హృదయ
మునఁ బరున్నయప్పుడనుపమ బలవైరి । యాధిపత్యలక్ష్మినతకరించె. ౩౩.

తే. గీ. నేఁడుసారెకువేఁడుకో, నిదుర చరమ
యామమునఁజూప, హా, సరోజాయతాక్షి
చుబుకముపుడుకునంతలోఁ,జోద్య,మయ్యె
నర్కుఁడును నాపయిని నిర్దయాగ్రసరుఁడు. ౩౪.

తే. గీ. అపుర మణిమణి యరయువేదాంతశతము । భారతమ్మును దాపమ్ముఁబాపనోప
వాపగిది; సౌఖ్యులపుడు రతాంతతాంత।కాంతగాణఁగెడు చాలునన్గామ్యపదము.

ఆ. గీ. నీకపోలపాళి నిజకోమలద్యుతి । లీలనేలకిఁగబలీకరింపఁ;
దెల్లదమ్మిమొత్తముల్లములంబెల్లు । తల్లడంబుఁజెందె నెల్లయెడల. ౩౬.

శా. సంకోచించువికాసమందు జనకక్ష్మానాయకాపత్యదృ
క్పంక ప్రోద్భవలక్ష్ములత్యధిక శంకంజెంది తారుణ్యపుణ్
బింకానన్బల శీలశౌర్య సుషమావిస్తారశోభంబునన్
సంకల్పోద్భవవైరి విల్లుగొనుభాస్వద్వంశ రత్నంబునైన్. ౩౭.

క. హరువిల్లెక్కిడి బంధుల । పరితాపముమాన్చి నిర్వ్యపాయ,మహో, యీ
తరుణుఁడు జనకధరాధీ । శ్వరుకన్నియ పెండ్లియాడ, బలియోఁ; తాఁడో. ౩౮.

క. వరుఁడువిజనమున భుజపం । జరమున వధు వభినవోఢఁ జక్కఁగఁబట్టం
గరమువణఁకు నప్పుడువల । కరిగితగుల్కొన్న బాలహరిణివిధమునన్. ౩౯.

క. ఆనితి నుపనిషదమృతముఁ; । బూనితిమదిఁ గృష్ణుఁగీతఁ బూజితనారా;
యైనను జంద్రాననవా । మానసభవనంపు బాహ్యమహి కేగదయో. ౪౦.

క. విడువనిఁకమీఁద నేనా । ప్పుడు నిర్దయహృదయ ప్రియతముఁడ;యంచును ని
న్నొడఁబాసి, వివశయగునా । పడఁతిచెలియకేలు దమ్మిపట్టిపలికెడిన్. ౪౧.

క. గోధుగ్బాలిక గవ్వలు । సాధింపనేరియిదనుకఁ బల్లమ్ముచుఁబో,
వీధినడుమడొరకెను విబు । ధాధిపనీలమణి పున్నియము పండుట చేన్. ౪౨.

క. పొలిపుంపరూపునగుచిం । బొలయలుకం బొలఁతుక హరిముఖలావణ్యా
మ్మృ,లలిఁజవిగొనఁగ జగమున । నలరెనరుచి మేననాయతాక్షికినాహా. ౪౩.

క. సీమద్గయాశ సెడిపో, । సేమనియెదనాదుతనువు హేమాభయటం;
చీమేసపోల్కఁగనును । ద్దామానలతప్తమైన తఱినయ్యదియే. ౪౪.

క. కనుగొను వేడుక సారెకు । నెనయుచు, సిగ్గునను మరలు చెలపాయప్రుం
వసతలకన్నులు సంబర । మునవననూఁగమమునందుఁ బొందునధికతన్. ౪౫.

క. గరిమమ్ము సంగి, లఘిమము । హరిణాక్షులకుచతటమ్ము నందుండి, వివే
కరహితమై చేకొనియెడు । తరుణులధైర్యంబుకొఱకు దండంబిదిగో. ౪౬.

క. చన మొదటివయసు, రా, జ । వ్వన మప్పుడు వనజనయన వాకులు తియ్యం
దనమందెఁదద్దఁ నడకలు । గనెమందిమ; విభ్రమములు క్రమములయ్యెన్. ౪౭.

తే. గీ. ఎల్ల మీఱిన కాంతి సమృద్ధిగలుగు । నవనతాంగికి లోచన యమళమధిక
చపలమయ్యెఁ బరస్పర సమవలోక । నామితానందలాభంబు లేమిఁబోలె. ౪౮.

ఆ. గీ. గురుల నడుమ బాల హరిణాక్షియుండ, నే । మట్టిముక్కగమిని గొట్టఁదలఁపఁ,
గొఱికి పండ్ల నాల్కఁ గొనఁ జూపు జంకెన, । సేరుపదరనట్టె నిలువరించె. ౪౯.

క. కడకంటఁ జూడ నేనా । ప్పుడు నెట్లును మున్ను సహనముం బోరయని యా
పడఁతి పయనించు ప్రియుఁడి । ప్పుడు గౌఁగిటఁ జేర్చుకొన్న మూవగనుండెన్.

తే. గీ. ప్రియ కినుకచే విముఖియయ్యె, విభుని చేయి । తమ్మిఁజేరుచుఁ జెక్కుటద్దమ్ము నిమర
పోవుచున్నదివలె, భుజముపయి కెగయ, । మెడబిగువు నంతకంతకు సడలుచుండ.

చ. కనువిరిదమ్మి జంటనతి కాంతను యాలల నూఁగు నాక్కనె
మ్మనమును జెందునీయళి సమస్త శుభోచ్చయసేవధీ? చతు
ర్ధిని నెలవంక పొంకమును ధిక్కృతిఁ జేసెడు నీలలాటము
న్మనికి నొనర్చి పొల్చు మృగనాభివిశేషక కైతవమ్మునన్. ౫౨.

క. మాపునఁ బ్రియుడు దాపున గురు । లేపగిది నాబలిమి సెజ్జ నెనయింపసరో
జోపమలోచన కేమగు । నో! పనియిటనంచు శంకయుత్కటమయ్యెన్. ౫౩.

శా. సంకోచమ్మును జెందెఁ జింతల మనోజస్వాంత; మాళుల్వృథా
హంకారాస్త్రనిభల్; విభుండు ప్రణయవ్యాలోలుఁ; డట్లుండని;
మ్మింకన్నీకిది చెల్ప నిస్తిత మటంచీ వెన్నదే; ప్రాకనే
కొంకుం దున్నెలుచున్న సన్ముఖము ముగ్ధా? మానమున్మానమిన్. ౫౪.

మ. కమనీయా? యవతంసకీనులమ్ములంకారంబుకై నొవ్వనూ
త్నము ప్రాపించుటను స్సరుస్సరని వక్త్రింబడ్డుగాఁ ద్రిప్పి పూ
ర్వమహాపుణ్యఫలంబులో యనఁగ సారంగాక్షి హస్తాబ్జ కృ
త్యములానంగను నీమపుట్టువు సమస్తశ్లాఘ్యమై పొల్చెడిన్. ౫౫.

284 (సశేషము) ఆ. వ్యాసమూర్తిశాస్త్రి.

రామాభ్యుదయము. (౨౩౬-పుట శేషము.)

ఉ. హాయను గాధినందన మఖారి నిశాటమదాపహారి బా
హాయను గ్రావజీవదపదాంబురుహాయను రాజలోక సిం
హాయనుఁ బోషితార్యనివహాయనుఁ గానలకేగితే నిరీ
హాయను నిర్వహింపఁగలనా నినుఁబాసి రఘూద్వహాయనున్.

ఉ. హా సుకుమార హారఘుకులాంబుధిపూర్ణ సుధామయూఖ హా
భూసురపూజ్య యాఁడు చెడుబుద్ధులువిన్న ఫలంబు నేఁడు నిన్
బాసితి నిందకోర్చి నిలువంబడెఁ బ్రాణములట్టులేకదా
యాసపవాంఛవర్తిబు దురాత్ముల కెంతయుఁ గీర్తిగల్గునే.

సీ. కానకకన్న సంతానంబుగావునఁ గానకకన్న సంతానమయ్యె
సరయు గోత్ర నిధానస్ఫూర్తిఁ దోఁచుఁగావున సరయుగోత్రనిధానమయ్యె నేఁడు
ద్విజకులాదరణ వర్ధిష్ణుఁడుగావున ద్విజకులాదరణ వర్ధిష్ణుఁడయ్యె
వివిధాగమాంత సంవేద్యుండుగావున వివిధాగమాంత సంవేద్యుఁడయ్యెఁ
గటకటా దాశరథి సముత్కటకరీంద్ర । కటకలితదాన ధారార్ద్రకటక మార్గ
గామి యెట్లుచరించు నుత్కటకరీంద్ర । కటకలితదాన ధారార్ద్ర కటకతటుల.

వ. అని యిట్లు దశరథుఁడు వికల మనోరథుండయి కటకటంబడి పునఃపునర్మూర్ఛా
బోధ దురవస్థలంబొరలుచుండె నంతనటక్కడ రఘూద్వహుండు నల్లనల్లనంజనిచని.

క. తమసానది నసమాధిక । తమసారస హంసకులవతంసం గలిసం
తమసార్యము దీక్షితి ను । త్తమ సాత్త్వికమూర్తిఁగదిసి తత్తటినిలిచెన్.

గీ. అచటఁబౌరుల మరలఁగ ననిచియంతఁ । గాల్యకరణీయములుదీర్చి కడచి పుణ్య
వనవిశేషంబు లాయాయిజనపదంబు । లవనికన్యకుఁ జూపుచు నరిగెనపుడు.

క. తరణికులాగ్రణికానల । కరుగు నెడం బోడ లక్ష్మణావనిసుత లి
ర్వురెకారప్వ డయోధ్యా । పురజనుల మనములుఁ దవిలిపోయెన్ వెంటన్.

వ. అంత.

క. సరయూవేత్రవతీముఖ । సరిదుత్తరణంబొనర్చి శౌర్యాకృతులై
యరిగిరి పవినిభు లిరువురు । నరిగిరి భాగీరథీతటావనిఁ జేరన్.

ఉ. క్రొన్నెలతాల్పునింగిసిగకుం గసుగందని పూలదండయున్
వెన్నునిమించు కాలిబొటవ్రేలికిఁ గూఁతురు వేల్పుటూటకున్
మిన్నుకొలంకు పంటచెలిపద్దపుఁ బయ్యెద పాలవెల్లికిన్
మన్ననయన్నునైతపసి మంతనపుం దెరమైనతొయ్యలిన్.

క. ముజ్జగముల నెలవరి నిజ । మజ్జనసంశీలబుద్ధి మజ్జనసముదా
యోజ్జీవన జీవనయగు । నజ్జాహ్నవిఁ జేరెమారితాధ్వశ్రముఁడై.

లయగ్రాహి.

చేరికనియె న్నిఖిలసూరినిధి దాశరథికోరి సగరాన్వయమువారి కమృతం బ
వ్వారిగనొసంగు తెగుదారి నిజభూరితరవారితరవారి ముఖదారితబుధాంత
రైవ్వరిఁజనిజహ్ను మునికూరిమిఁగనుంగొనుకుమారిభువనత్రయవిహారభువనాభా
గీగతై సమస్తమునఁగిరధిపగణ్య నవనీరధికనూళిమణి నీరధిపురంధ్రిన్.

ఉ. తీరపుజీవనంపుఁ బసతో నిసుమంతయుఁ దూలిపోని గం
భీరగుణానుకూలగతిఁ బెంపగు జాహ్నవిఁజూచి మెచ్చి త
త్తీరని కుంజపుంజవసతిన్ సతికూరట సంఘటించి యా
చేరువభూమి భృత్కులజ సింహముని ల్చె గుహాశ్రమంబునన్.

గీ. రాజపరమేశ్వరుండు శ్రీరాఘవుండు । గుహునిచేత సపర్యఁగైకొని ప్రియోక్తి
నన్నిషాదోత్తముని సేమమరసితనదు । విపినసంచార వృత్తాంత విధముఁదెలిపి.

క. అచలేంద్ర ధీరుఁడవ్విభుఁ । డచట జటావల్కలాజి నాంబరధరుఁడై
రుచిర తపోధనవేష । ప్రచుర శ్రీఁదాల్చి నియమపరతంబొలిచెన్.

మ. అనఘుండగ్గుహలాలనాపరతమై నంచజ్జటావల్కలా
జినముల్ గైకొని జాహ్నవీతటిని భాసిల్లెన్ శిరోభాగ మో
హాన గంగానదిడించి కాననవిహారాకాంక్ష వర్తింపుచు
న్ననగాధీశ్వర కన్యకారమణుఁ డోనాభూతిశోభిల్లఁగన్.

వ. ఇట్లు తపోధనవేషంబుగైకొని.

చ. మనుకులసింహుఁ డప్పుడు సుమంత్రునిఁబిల్చి రథంబు గ్రమ్మఱం
గొనిచని తల్లిదండ్రులు లెదఁ గుందకయుండఁగ విన్నవింపు మా
యునికియు సేమముం దెలియ నుంపు సుఖంబున నీవు నాపుడుం
గనుఁగవబాష్పముల్ నిగుడఁగాఁ బురికిన్మగుడెన్ రథస్థుఁడై.

గీ. అలసుమంతుని వీడ్కొని యర్కవంశ । ఘనులు గంగాతరంగిణిఁ గడచియపుడు
గుహుఁడుచూపినత్రోవ గైకొనిరి చనిరి । యుగ్రకార్ముకధరులై యుదగ్రవృత్తి.

శా. ఆమోదాగ్రణు లిర్వురుంజనిరి యాయాపక్షణప్రక్రమం
బాయాభీత కురంగచంక్రమణ మాయాకుంజపుంజస్థలం
బాయాగ్రావ దరీఝరీపరిసరం బాయావనీవైభవం
బాయాఘోష విశేషముల్ జనక కన్యాదేవికింజూపుచున్.

క. ఒకకొంతదవ్వు చనిచని । తెకతెక సెగలెగయు నెండ తెరలం బొరల
న్నకనకల జనకకన్యకు । నకటా యడుగడుగు గండమయ్యెం ద్రోవన్.

వ. ఇట్లు కొండొకదినంబునఁ జండాతపంబునం గుందుచు నొక మహాదురవగాహ గహనోపకంఠంబునం బోవునెడ.

లయవిభాతి.

పొగలెగయు దావశిఖి సెగలవగలన్ నాగిలి నిగనిగని పచ్చికలసొగసగుబయళ్లన్
దిగితగవసింపఁజను వగయొదగనిల్చుఁదగ గగనమణికాఁక తెగఁ దగిలివిధిగూలున్
బొగిలిపొదమూరుఁదన తెగువ దెలుపుంగదిసి మగనియడుగుందొగరుచిగురులటు చూచున్
వగచు నుదివేఁడుకొనుఁదొగ నెలవులన్నిలువమృగములాలయన్నగువ వెగడుపడువంతన్.

వ. ఇట్లు వేఱొండుదివసంబున జనక తనయ పట్టుపగలింటి మింటినూనికంపుఁగాఁక తళుకుసోఁకులకు నలుకుచు నయలునెత్తమ్ముల వసియింపఁ గనుంగొని సౌమిత్రి యిట్లనియె.

చ. తలకొనియెండలన్ వ [illegible]పదంబులు గందినఁ జాలఁగుంది యీ
స్థలనలినీవనాంతరపదంబున జానకి నిల్చి సొంపు సం
ధిలఁ గమలాలయాసరణిఁ దెల్పుచునున్నది పద్మినీ సుహృ
త్కులతిలకంబ రామ కనుఁగొంటె కటాక్షనిరీక్షణంబులన్.

క. అనవిని డాయంజని విభుఁ । డొనరన్ భూజాను సరణమొనరించెను దో
డనె నీడయగుచు నెంతన్ । వనితలకుం దోడునీడ వల్లభుఁ డెకదా.

క. ఇటులనొక కొంతసేప । చ్చటనించుక సేదదేఱి చనిచని యతిదు
ర్ఘటతరమార్గగ్లానిం । గటకటపతితోడఁ బలుకుఁ గటకటఁబడుచున్.

మ. మనయారెయ్యది యెంతదవ్వు మనమీమార్గంబునం బోవుటల్
మన మెచ్చోటికిఁ బోయి రావలయు నేలా లేదు తేరిచ్చటన్
మనతోఁటున్నవె లేఁ బువ్వుటోవరులు సమ్యక్చంద్రకాంతస్థలుల్
గనరావిప్పుడదేమి నా విభుఁడ శోకంబాత్మలో నాఁగుచున్.

గీ. ఇంతి గురునాజ్ఞఁ బదునాలుగేండ్లు వనుల । నియతిఁ జరియించు వ్రతము పూనితిమి నీవు
విపినసంచారమునకింత వెఱవవలవ । దడవి మునికన్యలాయాసముడిగి రనరె.

క. అనిసీత నమ్మృతశీతల । కనదాలోకనము లాలయఁ గరుణాపరుఁడై
కనిమఱపించెన్ యాత్రా । జనితాయాసంబు దేహసంతాపంబున్.

వ. ఇట్లు రఘువీరుండు మార్గశ్రమంబును మఱపించుచు నక్కుసుమ కోమలాంగి యలపటకుఁ గటకటంబడుచుఁ బలువగలభావగర్భంబులుగాఁగొన్ని సరసోక్తులనిట్లనియె.

సీ. పలు గుహాలోల్లక తొలఁగివచ్చినఁగంటె పలుగు హాలివి గానఁ బడియెసఁగు
నందలంబులుమాని యరుదేరనివెకంటె యందలంబులుచేర నయ్యెనిపుడు
పంజుజాడలనేగు పదవిరోసినఁగన్గెఁ బంజుజాడలనేగు పదవియిచట
నాకులభోగమందకవచ్చియిదెచూడు నాకులభోగమందంగఁగంటి
రేవగలునేఁడు గురుపాద సేవగన్గెఁ । గంటి మజ్జనకృత్యముల్ గన్నవారి
నచటలేని మహాసౌఖ్య మిచటఁగంటి । మొల్లకుండినఁబోవు నే యో మృగాక్షి.

వ. అని సీతతోడం బలుకు పలుకులాకర్ణించి,

క. శ్రీరాముఁడు నీయలమట । లారసి పలువగలఁబలుకు నర్థగభీరో
దారోక్తివింటె జనకకు । మారీయని లక్ష్మణుండు మదివగఁబొందన్.

గీ. ఇట్లు సీతానుజులతో నరేంద్రుఁడవల । నరిగి యధ్వశ్రమనివారణార్థ మొక్క
సమధికతమాల కాననచ్ఛాయనిలిచి । విస్తృత తృణాసనస్థుఁడై విశ్రమించె.

వ. అప్పుడు.

ఉ. వాసి ననంతభోగములవర్తిలు కోమల నోహనాంగ యూ
హా సుఖపీఠి తెల్లుగనవయ్యెనె నీకిపుడంచు నా సుమి
త్రాసుతుఁడన్ననన్న రఘురాముఁడువల్కె సదాశరాసనా
భ్యాసము వంశసిద్ధముగదా విలుకాండ్రకునంచు నయ్యెడన్.

మత్తకోకిల. ఎండమావులకాఁకఁ దమ్ముఁడ యెంతగుందితొయింకనా
యెండమావులఁగేవలం నిలు మల్లసల్లనఁ జండ మా
ర్తాండబింబము పండఁబాఱికరం బపూర్వహరిద్గిరిన్
నిండుకుండవలెన్ దలంకక నిల్చునంతకునావుడున్.

గీ. అతుల భూజాన్వితుండవైనట్టి నీకు । సర్వదా రామయుతకు నిజ్జనకసుతకు
నెలుఁగరాదెండపడ దేవ యిట్టివిపిన । దాజ్జములనీడనున్న నాకలఁతగలదె.

వ. అని విశ్రమించి యచ్చట.

క. ఈగతినిలిచియచ్చటఁ । గోరికలలరంగ తంగ కులమణిచరమాం
భోరాశికినుఁడుచేరన్ । భారద్వాజాశ్రమంబు సజ్జన్నిలిచెన్.

గీ. గాలితేజీమెకంబులు క్రోలుపులులు । కొదమసింగముల్ రెంటఁద్రాగుడు మెకంబు
లలభరద్వాజ మునిరాజ నిలయమునకు । బలకరంబున్న జోదులకుగిదిఁ బొలిచె.

క. మసలకమావంతుని పస । యెసఁగందెఆనోరిమెకమిభేంద్రత్రాణ
వ్యసనోల్లసనోన్నతిమనుఁ । బసిబిడ్డలనేదుదాదివలెఁబులియచటన్.

క. విలుదాల్పుం బ్రోడలుతోవ । చెలిజంటకొలంపురాచ సింగపుఁగొదమల్
నిలిచిరటఁ బుడమిపుట్టగు । చెలఁతుకయుండాముఁ దపసి సెలవుననంతన్.

క. పొడగని మునిశార్దూలము । నడుగుంగవ కెరఁగినం దయామతివారిన్
గడులాలించి సుఖాసన । మిడి యాబోధనిధి సీతనిట్లనిపలికెన్.

క. మునువనమాలికకడ నీ । యునికి తగుంగాన నీకునుండన్‌దగు ని
వ్వనమాలికకడ నిపుడో । వనితామణి పూర్వజన్మవాసనగాదే.

వ. అనిపలికి బహువిధంబుల నుపలాలించి.

చ. అలమునిచిత్రకూట కుధరాధ్వముఁజూపిన సంతసిల్లి య
ప్పలువిలుకాండ్రు రాకొమరుబాగుల జోడులు నేలచూచి యు
గ్మలికి ధనుర్గుణక్వణన గౌరవభీతకురంగచంక్రమా
కలనముఁజూపుచుంజనిరి కాంచిరిచెంతఁ గళిందకన్యకన్.

క. వెండియుఁ బడలికదోఁపక । యుండ సనిద్దుర్గమార్గ ముజ్జార్గ విలా
సాండజ లీలావిహరణ । పాండిత్యము చూపిరపట. బద్మేక్షణకున్.

క. కాళిందీజలశీకర । పాళిందీరప్రసౌరభగ్రహణకళా
కేళిందీపించునవని । గాలిం దీవ్రాంశుకులుల గాసిదొలంగెన్.

క. అలరాచ కొమరులర్యమ । కులమణులఘ్రింకపప్రసు కుసుమగుళుచ్ఛాం
చలమధుకరధ్వనాఘన । కులముఁగనుంగొనిరి చిత్రకూటాచలమున్.

సీ. శోభిలులాయంపుఁ జోటులఁబాటిల్లి యెక్కుడుమావులఁ జెక్కుగాంచి
బలితంపుఖడ్గహస్తుల యోలగముఁజెంది బహురత్నకటక సౌభాగ్యమొంది
సింహాసనస్థల స్థితిఁబొల్చి యొడనెడ వలయునెత్తమ్ముల వఱఁచాలి
కలకంఠులుభజింపఁగా విచిత్రాగారయుక్తి సుఖవ్యాప్తిఁ బల్లసిల్లి
చక్రిపాదసమాసక్తి సరణిగలిగి । చెలఁగినీమామఁబోలె నీ చిత్రకూట
భూమిభృత్సార్వభౌముండు పొలుచుఁగంటె । సంచరద్దివ్యమణిపుత్రి జనకపుత్రి.

సీ. కల్లోలడోలా సముల్లోల లీలాసరాళమరాళ వాచాలఝురము
లుంగలనంగానుషంగి భృంగీజాత సంగీతభంగీతరంగితంబు
వాతపోతోద్ధూత వాసనావశలసన్మల్లికావల్లికావేల్లనంబు
కిన్నరీఖేచరీ పన్నగీజనగీత సుఖదనానాగాన ముఖరశిఖర
మదెకనుంగొంటె రాకామృగాంకవదన । మదనవిశిఖాయమానా నాసమానకుసుమ
సముదయాపార సౌరభోచ్ఛ్వసితదశ ది । శాచలంబగు చిత్రకూటాచలంబు.

మ. అనిచేరంజని శైలమెక్కి యపుడాయా యజ్ఞవాటోల్లస
న్మౌని మూర్ధన్య నమస్క్రియార్చనవిధంబుల్ సల్పితత్కన్యకా
జనసౌభాగ్య మజాతివైర మృగసంచారంబులున్ మేదినీ
తనయాదేవికిఁ జూపుచుం మెలఁగి రాధానుష్కచూడామణుల్.

క. అందులమునిజనభజనా । మందానందరసమగ్నమానసముల నం
దంద విహరించినిలిచిరి । మందమరుత్పోతహృత మార్గశ్రములై.

గీ. తపసిబాబిల్లి జవరాండ్ర దండనుండఁ । బుడమిపట్టికి మదిఁగోర్కి పుట్టు లెఱిఁగి
వేడ్కనాకపర్ణశాలఁ గావించియచటఁ । గొఱలె నారాచసింగంపుఁగొదమదోయి.

క. అంతనొకనాఁడు సీతా । కాంత మునిస్త్రీలపొందికలుమరగి నిజ
ప్రాంత మహీరుహసుమఫల । సంతతిఁగొని విభుఁడెలర్పఁ జనుచేరంగన్.

క. ఏకాకినొండుపర్ణశి । యేకాకియె తోలఁదోల నేగకసీతన్
రాకన్ బోకన్ వెనుకొనఁ । గాకుత్స్థాన్వయవరుండు గనికుపితుండై.

గీ. విసరియొకయూఁచఁగొనివేయ వెంటవెంట । ననియయొక్క మహాస్త్రమైకనియఁ గాకి
లావుసెడివచ్చి ననుఁ గావు కావుమనుచుఁ । బాదములఁ వ్రాలఁబరమకృపాళుఁడగుచు.

క. నాయాశుగంబమోఘము । నీయంగంబొకటి యిమ్ము నీప్రాణము నే
నీయెడఁగాచితినావుఁడు । నాయంబకమునకు నొక్క యంబకమిచ్చెన్.

గీ. అతనుదర్పాంధకార మంతంతఁగనియఁ । గన్నుఁగానక సాధ్వీరాఘవునిదేవి
జనకకన్య జగన్మాన్యఁ జెనకవచ్చి । కన్నుఁగానక చనియెఁ బల్గాకికాకి.

క. సీతాసీతామితఫల । జాతరసాస్వాదమోద జాతసుఖశ్రీ
చాతురిచేతన్ రఘుకుల । నేత తపోధనసమేత నియతింబొలిచెన్.

గీ. అంతనక్కడనయ్యయో యయ్యయోధ్య । దాసి యాశూన్యరథమెక్కి దశరథేంద్రుఁ
డున్నయెడనుంతు నేమని విన్నవింతు । నని సుమంతుండు నధిపుగేహంబుచేరి.

గీ. చేరియరదంబుఁ దద్గృహద్వారసీమ । దిగ్గి యరుదెంచి ప్రణమిల్లి దేవయిపుడు
నీకుమారుల సౌభాగ్య నిధులబుధుల । డించివచ్చితి గంగాతటీవసతిని.

గీ. నాటుచును నాటనటఁ జిత్రకూటశిఖరిఁ । జేరి యంజలి సంయమిశ్రేణిఁగొలిచి
నిలిచి వర్తింతురింతకు వలపుగొలుపు । తరులనీడలఁజాడల దగులరఘుకులు.

క. అనుమసుమంతుఁడు దనతో । ననుపలుకులు చెఱుకుఁ జిలుకులై ఘోరతరా
శనినాలుకుతలుకులై య । జ్జనపతి వీనులకునులుకు సంపాదింపన్.

మ. వినిమూర్ఛిల్లుఁ బొరింబొరిందెలియు నుర్వీభర్త యోలక్ష్మణా
యను నెల్గెత్తిరామరామ రఘురామాయంచుఁ జింతించుఁ దై

కనుఁదిట్టుం దనబుద్ధి కాత్మఁబోఁగులుం గౌసల్యతోఁగూడి హా
యను నవ్వాందలయూఁచు లేచు నింకనెట్లంచుం దలంచున్మదిన్.

సీ. కంటకాశ్మక్రూర కాంతారములునీకుఁ గేళివనములయ్యె నేలతాంగి
దురవగాహగభీర తరతరంగిణులు నీకాటడిగ్గియలయ్యెనామృగాక్షి
చిత్రకూటాదిక గోత్రావళులునీకుఁ గృతకాద్రులయ్యెనే కీరవాణి
హరిణీపరంపరాంతర విహారమునీకుఁ జెలులపొందయ్యెనే చిగురుఁబోఁడి
నాకుఁగోడలవై నీవనేకవిధుల । నిడుమఁబడనింత నోచితేయిపుడుతల్లి
పుడమిఁబుట్టునె యిఁక నినుఁబోలుసాధ్వి! సనయదాక్షిణ్యవినయయోజనకతనయ.

వ. అని మఱియు.

మ. ఘటదీపాకృతిగాదె రాఘవవియోగ ప్రాప్తశోకార్తిలం
పటచిత్తంబునఁ గుందనాప్రతిభ పోల్పం గానచంద్రోదయం
బటులౌగాదె మహీసుతారమణ శూన్యంబైన భాగ్యంబు నేఁ
డటవీచంద్రికగాదె రామరహితంబౌ రాజ్యభోగంబిలన్.

వ. అని దశరథుండు పురపురంబొక్కి పెక్కుమాఱులు రామశబ్దంబుచ్చరింపుచు నిశ్చే
ష్టితుండయి శక్రందనసహాయుండు గావున ననిమిషత్వంబునొందెనప్పుడు.

క. నందన వనవాసము తన । డెందముఁ గుందింపఁగాఁ దొడింగెడఁదానున్
నందన వనవాసమువిభుఁ । డొందె రఘూత్తమునిఁ బాసియుండఁగలఁడే.

చ. సురవరమిత్రుఁడిట్లు సుతశోకవిపద్దశ నంతరించినన్
గురుబుధ వృద్ధబంధులనఘుల్ పరమాప్తులఁ బిల్చిపొందు బం
ధురతరకీర్తిసారభరతున్ భరతుంగొనితెండు నావుడుం
ద్వరితగతిన్ గిరివ్రజనివాసునిఁ దెచ్చిరి యక్కుమారకున్.

చ. దొరసియయోధ్యఁజేరి భరతుం డనుజన్ముఁడుఁ దానుఁగూడి య
ప్పురము తెఱంగు నంతిపురముంగని చింతిలి కైకకు న్నమ
స్కరణమొనర్చి తొంటిసిరిఁగానము పౌరులయందు నీముఖాం
బురుహము విన్నఁబోయినది పొల్పరియమ్మ యిదేమినావుడున్.

చ. వరములు పూర్వదత్తములు వల్లభుముందటఁ దెల్పివేఁడుటల్
గురునియనుజ్ఞ లక్ష్మణునిఁ గోమలిజానకిఁగూడి రాఘవే
శ్వరుఁడు చతుర్దశాబ్ద వనవాసముపూనుట యట్టిచింతఁ బ
ఙ్క్తిరథుఁడు మేనువాయుటయుఁ దెల్పిన మూర్ఛిలిలేచియుగ్రుఁడై.

ఉ. కేకయభూతలాధిపతికిన్ జనియించియు నీచబోధముల్
నైకొని లోకనిందకొడిఁగట్టితి నారఘురాము రాజ్యల
క్ష్మీకరపంకజగ్రహణ కేళికి విఘ్నమొనర్చి దుష్టమా
యాకృతివై చరించు పతిహంత్రివి తల్లివె నీవు రాక్షసీ.

మ. అనితల్లిన్ నిరసించి తండ్రినిగతప్రాణున్ శవాకారుఁ గ
న్గొని శత్రుఘ్నుఁడుఁ దానుఁ జేరి రఘుసూనుంబాపి నిన్నింత చే
సిన యప్పాపసమేతమాతనిఁక నీక్షింపంగఁ బాలైతిమా
యని వంతన్ భరతుండుఁగుంది మది హాహాకారఖిన్నాస్యుఁడై.

క. ననురామద్రోహపరుం । డని యో మతికైకతనయుఁడనియో యేలా
కనుఁగొనవు మగుడ రాముఁడు । చనుదెంచెన్ వీఁడె చూడు జననాథమణీ.

క. అని పెక్కువగలఁబొగులం । గని భరతకుమార యగ్నికర్మములిఁక నేఁ
డునుఁ జేయకుండఁగా రా । దనుచు వసిష్ఠాదిమౌను లానతియియ్యన్.

గీ. సాంగముగఁ దండ్రికగ్ని కార్యములుదీర్చి । వివిధభంగి యథావిధి విప్రవరుల
కిష్టనిఖిలార్థదాన సంతుష్టిఁ జేర్చి । యడలు రఘువీర వనయాత్ర నాత్మఁదలఁచి.

ఉ. ఇట్టితెఱంగునన్ భరతుఁడెంతయుఁగుంద వసిష్ఠుఁడున్ బుధుల్
పట్టణమీయెడం బగిలిపాటి యరాజకమైనదింతటన్
బట్టముగట్టుకొమ్ము జనపాలనశీల నయాభిరమ్యతల్
పెట్టుకొనన్ సమస్తధరణీవలయాంకిత బాహుశాలివై.

చ. అనవిని దైవమానుషబలాఢ్యుఁడు రాముఁడు భాగ్యచాతురీ
ఖనియనివార్యశౌర్యుఁడు జగన్నుతుఁ డగ్రజుఁడుండఁ బాడియే
ననునిటు రాజ్యభార భరణంబునకుం బురికొల్పఁ దెత్తు న
య్యినకులచంద్రు రాక చనె నేనియు నేను వసింతుఁగానలన్.

గీ. అనిభరతుఁడిట్లు ప్రతినమై నపుడయోధ్య । వెడల సరయూ సరిద్దుర్గవిపినమార్గ
వితతులుతరించి చని జాహ్నవీస్రవంతి । తటిగుహాశ్రమవాసంబు దఱియఁజనియె.

క. అలగుహునిచేత భరతుం । డలఘుఁడు పూజఁగొని రాముఁడరిగిన తెరువ
క్కలిహరుఁడు చూప వరముని । కులమఖవాటంబు చిత్రకూటముగనియెన్.

క. కనిడగ్గఱి గిరిమీఁదికిఁ । జనియొక్కెడ రాముఁ బర్ణశాలాధామున్
మునిజాలపూజ్యననుజా । వనిజాన్వితు ధైర్యనిధి నవార్యుంగాంచెన్.

క. అమేటియఘవిరాముని । రాముని గరుణాగుణాభరణుఁ గనివినతుల్
ప్రేమననుసరించి యవ్విభు । సేమమరసి పఙ్క్తిరథుఁడు చెల్లుట చెప్పెన్.

292 (సశేషము)

వివేకవిజయము. (౨౬౮-పుట శేషము.)

రామ— ఔను. నీ మనోనిశ్చయమును కనిపెట్టవలెనని యన్నాను.

చంద్ర— అంతమాత్రముచేత నా మనోనిశ్చయము నీకెట్లు తెలియఁగలదు? విద్యార్థి యాశ్రమమువదలినవెనుక నేనేమిచేయఁగలనో నీకెట్లు తెలియును? బాల్యమునందు ఘనకార్యములను చేయుటకు సాహసించినవారి నెవ్వరినైన నెఱుఁగుదువా?

రామ— చిన్నతనముననే ఘనకార్యములను ఆరంభించినవారు లేకేమి? సమస్తైశ్వర్యముల ననుభవించు మహారాజుకొమారుఁడై, పందొమ్మిదియేండ్లకంటె నెక్కువయీడులేక, రంభాసదృశయైన భార్యనువదలి, ముద్దులుగులుకు తనయుని యందలి ప్రేమపాశములచేఁ గట్టఁబడక, సత్యమును కనుఁగొను నిమిత్త మర్ధరాత్రమున నడవికిఁ బోయిన బుద్ధునిచరిత్రము నొక్కమాఱు తలఁపునకుఁ దెచ్చుకొమ్ము. నీకంటెను చిఱుప్రాయమున హిందూదేశాభివృద్ధికి మార్గప్రదర్శకుఁడైన రాజా రామమోహనరాయ లేమిచేసెనో నీవెఱుఁగవా? విగ్రహారాధనము శ్రుతిసమ్మతముగాదని వాదించుటవలన తండ్రిగారి యాగ్రహమునకు పాత్రుఁడై, పదునాఱు సంవత్సరముల ప్రాయమున నింటినుండి వెడలఁగొట్టబడినప్పుడు, ఆ మహానుభావుఁడు తల్లిదండ్రులను విడిచిపెట్టుదునను విచారములేక, మార్గాయాసమునకు వెఱవక, ఆటవికులవలనఁగాని క్రూరమృగములవలనఁ గాని రాఁబోవు నాపదలకు జంకక, బౌద్ధమత సత్యములను కనుఁగొనవలెనన్న సదిచ్ఛతో పాదచారియై హిమాలయపర్వతములను దాటి తిబెతీయదేశమునకుఁ బోవుటకెట్లు సాహసించెనో యూహించుకొమ్ము. కార్యముయొక్క ఘనతను, అంతరాత్మయొక్క శాంతిని, ఈశ్వరుని యనుగ్రహమును జూచుకొనుటకు మాఱుగా, ఏమో కష్టములువచ్చునని యాలోచించినయెడల నాతఁడట్లు చేయఁగలఁడా? ఆతని మనస్సున నెంతసేపును కార్యోత్సాహమే కాని, వీరు కోపదృష్టితోఁ జూతురనియు, వారు కష్టపెట్టుదురనియు, చీఁకటిలోఁ బోయినపాములు మృగములు బాధించుననియు, పౌరుషహీనులకుండు నాలోచనలేమైన నుండినవా? కార్యమును సాధింపఁ గృషి చేయునప్పుడు గోతులును గొప్పలును అడ్డము రావచ్చును; పుట్టలు పురుగులు బాధింపవచ్చును; పొదలచాటున దాఁగి యెవ్వఁడైన ప్రాణములను దీసివేయవచ్చును. మనకు తెలియని యిట్టి కష్టములేమో తలపునకుఁ దెచ్చుకొని, సత్కార్యమును మానుకొని ప్రాణములు నిలఁబెట్టుకొనుట కీర్తిప్రదమా? వారిధిని దాటుటకు శంకించుచున్న హనుమంతునిగని "ఎన్నటికిని దాటరానియపకీర్తి సముద్రమునకు వెలుపుము." శ్రీరాములవారన్న వాక్యమును స్మరణకుఁ దెచ్చుకొమ్ము. అని యెట్టి ఘనపురుషులకైనను కార్యారంభమున రాఁబోవు కష్టములు మనస్సునకుఁ బొడకట్టియుండకపోవు. అయినను వారి స్థిరబుద్ధియొక్క సమ్మోహన ప్రభావమువలన, వారిలో నవితలయొత్తలేవు; "ఉత్తిష్ఠంతు

భూతపిశాచాః, ఏతే భూమిభారకాః, ఏతేషామ విరోధేన బ్రహ్మకర్మసమారభే" యని వానిని తఱిమివేయుశక్తి వారికుండును కాన నీవలె వారు వానికి దాసులై వందనములు చేయరు. నీవు చేయవలసినదా, బ్రహ్మకర్మ; నీకడ్డము రాఁగలవా, కష్టములనెడు భూతపిశాచములు. బ్రహ్మమును గొల్చెడు నీవా వానికి భయపడవలెను? నిన్నుఁ జూచి యవి పాఱిపోవలదా? నీవు కొంచెము బెదరినట్లు కనఁబడుము; అవివచ్చి నిన్ను బంధించివేయఁగలవు. నీవు ధైర్యముతో నెదిరించుము; అవియే భయపడి తొలఁగి పోవును. నీవు కృతనిశ్చయుఁడవై యెప్పుడు కార్యము నారంభింతువో, అప్పుడే యెండయెక్కినకొలఁది కరఁగిపోవు మంచువలె, కష్టములును ఇబ్బందులును నిన్ను విడిచిపోవును. ఇండ్లలోని దీపములనార్చు సుడిగాలికూడ, పెద్దమంట నార్పలేక దానిని ప్రజ్వరిల్లఁజేయును. నీవు ధీరచిత్తుఁడవయ్యెదవేని కష్టములే నీకు మహోపకారులగును. నిజముగా నీకీకార్యమును జేయవలెనను నిచ్ఛయే యున్నయెడల నీకష్టములను దూరముగా విడిచి, కార్యసాఫల్యమున కుపకరించు నాలోచనలను జేయుము. వితంతువులకు వివాహములు లేకుండుటవలన దేశమందు భ్రూణహత్యలు శిశుహత్యలు నధికమగుచున్నవి; వారు పడు మనోవేదనకు పరిమితియే లేదు; బాల్యవివాహములవలన వచ్చు నష్టములను నీవెఱిఁగియే యున్నావు; విద్యాధికుఁడవగు నీవు దేశమునకు చేయవలసిన విధి నీకు తెలిసియే యున్నది. ఊరక వృథాకాలయాపనముచేసి జాగుచేయక చక్కఁగా నాలోచించుకొమ్ము. వెఱపులకును, కష్టములకును చోరశక్యము గాని ధర్మకవచమును నీ హృదయమునకుఁ దొడిగికొనుము. అన్యచింతలనుడక్కి, నీవు ముందేర్పఱచుకొన్న ధర్మచింతమీఁదనే దృష్టినుంచుము. ఇట్లని నీ ముందుమార్గము సుకరమైనదని తలఁపవలదు. ఎన్నికష్టములువచ్చినను, తుదకు ప్రాణభయమువచ్చినను, అభిముఖుఁడవై కార్యసాఫల్యము చేయుటకు కృతనిశ్చయుఁడవుకమ్ము. నీకు కష్టములు వచ్చినప్పుడెల్లను పరమేశ్వరుఁడే నీకు చేయూఁతయై నిలిచి, కంటకములతోఁ గూడుకొన్నట్లు కనఁబడుచున్న ముందుమార్గమునందు పుష్పములను వెదజల్లి దానిని నీకు సుఖప్రదముగాఁ జేయును. ఈశ్వరప్రీతి తప్ప మఱి యే యితరఫలముల నాశింపకుము.

చంద్ర— మిత్రుఁడా! నీ యుపదేశము సంశయబాధితమైన నామనస్సునకు శాంతిదాయకముగనున్నది. నీయుపదేశాను సారముగా వర్తించెదను. నిన్నటిప్రొద్దున నీవు నన్ను విడిచినప్పటినుండి యిప్పటివఱకును నిశ్చయమునకు రాలేక నామనస్సు, అడవియందు దారితప్పినబాటసారివలె వ్యర్థాలోచనలందు, చరించుచున్నది. ఆలస్యము చేయక కార్యారంభముఁ జేసెదను. సుగుణవతియు, విద్యాగంధముగలదియు, నగు సురూపవతి నెవ్వతెనైన సంపాదించఁగలవా?"

"నీవు సురూపవతికొఱకా, నీయాత్మబోధమునకనుగుణ్యముగా నడుచుకొని దేశక్షేమమును వృద్ధిచేయుటకొఱకా, వితంతువివాహమును జేసికొనుట?"

"క్షమింపుము. నేనుదేశాభివృద్ధికి సంస్కరణ మావశ్యమనియే యవలంబించుచున్నానుగాని సురూపవతియైనందున వితంతువును వివాహమగుటకుఁగాదు."

"అట్లయినచో నీకావ్యర్థపుకోరిక యెందుకు? విద్యయా? విద్యలేకపోయినను తరువాత నీవు చెప్పవచ్చును. మనకు సుగుణవతియే దొరకవలెను. ఒకచోట నొకతె యున్నదిగాని, ఆమె వివాహముచేసికొనుట సందేహాస్పదముగానున్నది."

"ఆమె యెవరో నేను వినవచ్చునా?"

"విన్ననేమి? ఆమెను నీవెఱిఁగియుందువు. దక్షిణామూర్తి చెల్లెలు మాణిక్యాంబ."

"ఆమెను నేనెఱుఁగకేమి? ఆమెకు వివాహమందిష్టమున్నట్లు మనమేలాగున నిశ్చయింపఁగలము?"

"ఈయుత్తరమును జదువుకొమ్ము." అని మాణిక్యాంబ దక్షిణామూర్తికి వ్రాసిన యుత్తరము నాతనిచేతికిచ్చుచున్నాఁడు.

చంద్ర—(ఉత్తరముఁ జూచుకొని జాలినిపూనిన వదనముతో) కనుఁగొనువారున్నయెడల నిజముగా మనదేశములో బాలవితంతువుల స్థితి యిట్లేయుండునుగదా! నాతోడి మానవులిట్టి దుర్దశలోనుండఁగా, వారిని సద్దశకుఁ దీసికొనివచ్చుట నాకు విధాయకకృత్యమని యెఱిఁగియు, నేను వెనుకఁదీయుట నాకేసిగ్గగుచున్నది. వితంతుపునర్వివాహములను వృద్ధిచేయుటకు మన జీవములను ధారపోయవలెను.

రామ—మనము చేయఁగలిగినంత కృషిని జేయుదము.

చంద్ర—ఎట్టి సురూపవతికెట్టి దుర్దశపట్టినదో చూడుము. ఈమెను చిన్నతనములో నాకిచ్చెదమని తండ్రిగారెంత దీనముగా నడిగినను, అప్పుడు అప్పులు లేకస్థితిపరుఁడైయున్న నాయనగారు, అంగీకరించినారుకారు. పిమ్మట నీమెకు తొమ్మిది సంవత్సరములు వచ్చినతరువాత, తండ్రిగారు పదునేనువందల రూపాయలు పుచ్చుకొని యేలూరులోనున్న యఱువదియేండ్ల వృద్ధునకీమెను పెండ్లిచేసెను. ఆయన పోయిన తరువాతనే పేరిచయనులుగారు ఘోరప్రమాణములుచేసి, అన్నదమ్ములు విభక్తులైనారని ఋజువుచేసి యీమె మఱఁదిగారివద్దనుండి నలువది యెకరములభూమిని గెలిచినాఁడు. అప్పటినుండియే వీరు తలయెత్తుకొని తిరుగుచున్నారు. ఆస్థితికిని, నగలకును, రూపాలను ఆశించి తండ్రిగారామెనెట్లు దురవస్థల పాలుచేసినారో చూడుము!

రామ—దేహపరిశ్రమమువలన న్యాయజీవనము చేయలేక మనవారెట్టి దుష్కార్యముల నొడిగట్టుచున్నారు

చంద్ర— రూపమునందును విద్యయందునే కాక సుగుణసంపదయందామెతో సరి వచ్చువారెవ్వరును నాకు కనఁబడుచుండలేదు.

రామా— ఆమె వివాహముచేసికొన్నయెడల నలువది యెకరముల భూమియుఁ బోవునుగనుక, తండ్రియు సోమసుందరమును వివాహము తుదనెగ్గనిత్తురో లేదో? వితంతువునే కాని మఱి యే బాలికను వివాహము చేసికోనని నిశ్చయము చేసికొమ్ము.

దక్షి— నా నిశ్చయమునుగూర్చి సందేహింపవలసినదిలేదు.

రామా— అట్లనఁబోకుము. రేపును, ఎల్లుండియు నొక యేకాంతస్థలమునకుఁ బోయి సాధక బాధకములను జక్కఁగా నాలోచించుకొమ్ము. ఇట్టి విషయములందు మధ్యస్థులైన నావంటివారేమిచెప్పినను చెప్పుదురు. నేను దగ్గఱనున్నప్పుడు నీకు నిశ్చయము దృఢముగానే యుండవచ్చును. ఇంకొకరువచ్చి నిన్ను నిరుత్సాహపెట్టినయెడల నది మాఱవచ్చును. కాఁబట్టి భగవంతుని ప్రార్థించి, మనస్సును శాంతిపఱచుకొని, అన్య విషయములను నీయాలోచనలలోనికిఁ జొరనియ్యక, నీ ఆత్మోపదేశములను, దేశమునెడల నీవొనర్పవలసినవిధిని, ఈకార్యమువలన నీకు రాఁగల కష్టములను బాగుగా నాలోచించుకొని, ఎన్నటికిని తిరుగని దృఢనిశ్చయమును జేసికొనుము.

ఆఱవ ప్రకరణము.

పూర్వయుగములందు స్వర్గాధిపత్యమునకు దానవులు నిత్యమును దేవతలతో పోరాటనులు సలుపుచుండినట్లును, దేవతాసైన్యములను నడపి యింద్రుఁడు యుద్ధమందు పరాజితుఁడై విష్ణుమూర్తిని ప్రార్థించుచువచ్చినట్లును, ఆ జగదీశ్వరుఁడు దేవతల పక్షమున దానవులతో పోరాడి వారిని యుద్ధమందు సంహరించుచు వచ్చినట్లును, చదువరులు వినియేయున్నారుగదా! ఆ పురాణగాథలు సత్యము లగునో కావో కాని, ఇట్టి దేవాసురయుద్ధమొకటి నాలుగుదినములు చంద్రశేఖరశాస్త్రి యంతరంగమున సత్యముగా జరిగెను. రామారావీతనివదలి వెళ్లినతరువాత దేశాభిమానము, సత్కార్యాచరణదీక్ష, అనాథ యువతీ రక్షణచింత, బాల్యవివాహాసహ్యత, ధర్మానుష్ఠానవివేకము, ఆదిగాఁగల దేవతాబృందమునకును, సుఖాసక్తి, జనాభిప్రాయమునకు వెఱపు, తండ్రియాగ్రహమునకు భీతి, తల్లిని విచారపెట్టుటకనిచ్ఛ, తోడివారి పరిహాసదూషణ మొదలుగాఁగల దానవసమూహమునకును, ఘోరయుద్ధము జరిగెను. ఒకప్పుడు సు విజయులగునట్లుండుచువచ్చెను; వేరొకప్పుడు దానవులే గెలుచుచువచ్చిరి;

ప్పుడు ఆత్మప్రబోధముయొక్క నాయకత్వముచేత మొదటిపక్షమువారే రెండవపక్షము వారినోడించిరి; ఇంకొకప్పుడు భయానకమహారాజుయొక్క ధాటికి సహించలేక యాత్మబోధము రంగమువిడిచి పాఱిపోవలసివచ్చెను. అప్పటికి యుద్ధమారంభమయి రెండు దినములు సమాప్తమయ్యెను. మూఁడవదినమున దానవనాయకులైన సుఖాసక్తి మొదలగువారు భయానకునకు పట్టాభిషేకముచేయుట కత్యుత్సాహముతో ప్రయత్నపడిరి. ఆత్మబోధము పరాజయలజ్జవలన తలయెత్తుకొనలేక మూలమూలల నొదిగియుండెను. అప్పుడాతని యంతఃకరణరాజ్యమునకు భయానకుఁడే రాజని స్థిరపడెను; దాస్యము, దైన్యము, కాపట్యము మొదలగు దానవముఖ్యులు మంత్రిపదముకొఱకు విజ్ఞాపన పత్రిక లిచ్చుకొనిరి. అంతట నాలుగవదినమువచ్చెను; బాలసూర్యుఁ డుదయించి బ్రహ్మాండము నావరించియున్న యంధకారమును దిగంతములకు వెడలఁగొట్టెను. ఆతని తరుణ కిరణములు సృష్టియందలి పదార్థములకు నూత్నశోభను గలుగఁజేసెను. ఆసమయమున చంద్రశేఖరశాస్త్రియంతరంగమునందును సుజ్ఞానభానుఁ డుదయించి, అజ్ఞానతమస్సును ప్రోఁద్రోలి, పరాజితులై దీనవదనులై వడఁకుచున్న దేశాభిమానాది దేవతాసమూహమునకు విచారశీతమును శాంతిపఱచి, స్వపక్షవిజయమునకుఁ దగు ప్రక్రియనాలోచింపఁ బ్రబోధించెను. మంత్రియైన మతాభినివేశము మేలుకొని, ఆత్మబోధమునకు దైన్యమునుబాపి, దేవతానీకమునకు వచ్చిన పరాజయమును జగద్గురునికి నివేదించెను. తన ప్రతినిధియైన యాత్మబోధమునకువచ్చిన విపద్దశకు చింతిల్లి భగవంతుఁడు దానవవీరుల నచిరకాలములో నోడించి, చంద్రశేఖరశాస్త్రి యంతరంగతమున నాత్మబోధమునకు తిరుగ పట్టముగట్టెను. అప్పుడుదయమున తొమ్మిదిగంటలయ్యెను. దివాకరుఁ డప్పటికే తీవ్రకిరణుఁడై ప్రకాశించుచుండెను. చంద్రశేఖరశాస్త్రి యందు కార్యోత్సాహమును సమాన తీవ్రత్వము నొందియుండెను. అప్పటినుండియు తీవ్రత తగ్గినట్లు సందేహము పుట్టినప్పుడెల్లను, మనశాస్త్రి అన్యచింతలనుమాని, పరమేశ్వరునే ప్రార్థించుచు, ఆయన వరప్రసాదమును పొందుచుండెను.

అచట రామారావును దక్షిణామూర్తియు, చంద్రశేఖరశాస్త్రి తుదకేమి నిశ్చయముచేసికొనునో యని తత్తరపడుచుండిరి. చంద్రశేఖరశాస్త్రి సునిశ్చయమునకు వచ్చునట్లనుగ్రహింపుమని దక్షిణామూర్తి భగవంతుని ప్రార్థించుచుండెను. ఆతఁడు మనశాస్త్రిచేసికొన్న నిశ్చయమును కనుఁగొని రమ్మని రామారావును కోరెనుగాని, 'ఆతఁడు మనలను సంతోషపెట్టునట్లే చేయ నిశ్చయించుకొన్నయెడల మనమాతని యొద్దకు పోనక్కఱలేక యాతఁడే యిక్కడకువచ్చు'నని రామారావు సమాధానము చెప్పుటవలన నూరకుండెను. అప్పుడు దక్షిణామూర్తికొక యుత్తరమువచ్చెను. చిరు

నామానుబట్టి యది మాణిక్యాంబ వ్రాసినదేయని యూహించి, దక్షిణామూర్తి సత్వరముగా దానినివిప్పి రామారావుకు చదివి యిట్లని వినిపించెను:—

"విజయవాడ. ౩వ యేప్రిల్ ౧౮౮౯.

ప్రియసోదరుఁడా!

"అనాథయువతులను మంచిస్థితికిఁ దీసికొనివచ్చుటకు పూనుకొని వివేకశర్మగారు నీకు నేనుత్తరము వ్రాసిన మఱునాఁడిక్కడకు విజయముచేసినారు. వారు మన పట్టణమువారికి వివేకము నుపదేశించుటకు ప్రయత్నముచేసిరిగాని, వారి సహేతుక వాదములకు సమాధానము చెప్పలేని మూఢమతులైన యిచ్చటివారు చేసినయల్లరిచేత వారు నిన్నటిరాత్రియే తిరిగి వెళ్ళవలసినవారైరి. ఇచ్చటి విశేషములను నీవు తెలియఁగోరుదువుగనుక, ఈ సంగతిని వ్రాసినాను. క్రిందటియుత్తరము వ్రాసినవెనుక, నాయవస్థ యంతకంతకు హీనస్థితికి వచ్చుచున్నది. నాదుఃఖములు పట్టరాకుండ వృద్ధియగుచున్నవి. నిన్నటిదినమున అక్కగారు సంసారము దుఃఖములకు పుట్టినిల్లని నాకు బోధించినమీఁదట, అదియే మోక్షసాధనమని నేను చెప్పినవాక్యములకామెకు కోపము వచ్చెను. నిన్నటిరాత్రి—అయ్యో! తలఁచుకొన్నప్పుడు దేహము కంపించుచున్నది; కలముసాగకున్నది— నాకు కేశఖండనము చేయించుటనుగూర్చి ప్రస్తావన జరగుచుండఁగా విన్నాను. సోదరుఁడా! నాకెన్నిపాట్లువచ్చినవి! నాగతి యేమని చెప్పుకొందును? నాయనగారికిష్టములేక యిప్పటి కుపేక్షచేసినారు. కొలఁదికాలములోనే వారీదురుద్దేశమును కొనసాగించుకొందురని తలఁచుచున్నాను. నా శిరోజములను తీసివేయుటకు వారుపయోగింపఁదలఁచిన కత్తి నాకంఠమునే యుత్తరించునని నమ్ముము. నాకిఁక బ్రతుకునందాశలేదు. నా దుఃఖములు పరిపక్వదశకు వచ్చినవి. దీనికి నీవు వ్రాయు జాబుకొఱకు నిరీక్షించుచున్నాను. తగిన యుపాయము నాలోచించి నీసోదరిని బ్రతికించుకొనుము.—మాణిక్యాంబ"

ఈకడపటివాక్యమును జదివినతోడనే దక్షిణామూర్తికి చేతులు వడఁక మొదలుపెట్టెను; నాలుక తడఁబడఁజొచ్చెను; పెదవులు ఎడమయ్యెను; దుఃఖభారముచే కన్నీళ్లు రాఁజాలకపోయెను. కొన్ని నిమిషములకు తెలివివచ్చినతరువాత, ఆతఁడు దగ్గఱనున్న మిత్రుని మఱచి గదిదాటి నాలుగడుగులు పెట్టెను. రామారావు వంచినతల మెత్తక యుత్తరమునువిని, కొంతసేపు ఱాపడియుండి, ముందు చేయవలసినదానినిగూర్చి ఆలోచన యేదియు తోఁచక, దక్షిణామూర్తి పాదములచప్పుడు విని యులికిపడి తలయెత్తిచూచి, "ఎక్కడికిఁ బోవుచున్నావు?" అని యడిగెను.

దక్షిణా— చెప్పెదను. లేచిరమ్ము.

రామా— తలుపుతాళమువేసి మఱిపోదము. నీవు వెళ్ళఁదలఁచిన తావు నాకు తెలియును. చంద్రశేఖరశాస్త్రివద్దకు పోవుటవలన లాభము లేదు. మనము వితంతువును వివాహము చేసికోవలెననియే యున్నయెడల, అతఁడిదివఱకే యిక్కడికి వచ్చియుండును.

దక్షిణా— అతఁడిక్కడకు వచ్చునని యేలాగున నిశ్చయము చెప్పఁగలవు? ఆతఁడంతగా వెనుకఁదీయుచున్నట్లు కనఁబడినపక్షమున, ఈయుత్తరమాతనికిచూపి, ఆతనిపాదములమీఁదపడి, నాసోదరిని బ్రతికించుమని వేఁడుకొనెదను. మఱెందునకుఁ గాకపోయినను, ప్రాణత్యాగము చేసికొనుటకు సిద్ధముగానున్న, మా మాణిక్యము మేలుకోరియైనను ఆతఁడామెను వివాహమాడకపోఁడు. మేము ముగ్గురమును చిన్ననాటనుండియు నెంతో కలసిమెలసి ఆడుకొనుచుండెడివారము. స్నేహమునకైనను ఆతఁడు నాకోరిక చెల్లించక మానఁడని నాకు ధైర్యమున్నది.

రామా— నీకంతధైర్యమున్నచో నేలాగుననైన ఆతని నొప్పుకొనునట్లుబోధించుమని మొన్న నాతో నెందుకుచెప్పినావు? అప్పుడేమైన దాధైర్యము?

దక్షిణా— అప్పుడు కార్యమింత మిగిలిపోనందున, ఇటువంటి విషయములలో కార్యాపేక్షులయియున్న నావంటివారిమాటకంటె నొక్కతరగతిలో చదువుకొనుచున్న నీవంటి మధ్యస్థునిమాట యెక్కువపాటిగా నుండునని యాలాగునచెప్పినాను.

రామా— సరే వెళ్ళవచ్చును. తలుపుకు తాళమువేయుము.

తాళమువేసి యిద్దఱును చంద్రశేఖరశాస్త్రివద్దకు వచ్చునప్పటికి, ఆతఁడేదియో వ్రాసికొనుచుండెను.

రామా— ఏమిటోయి వ్రాయుచున్నావు?

చంద్రశే— మా నాయనగారి కుత్తరము వ్రాయుచున్నాను.

దక్షిణా— (తడఁబడుచు) ఏ-ఏ మని?

రామా— ఆయన మాటాడిన సంబంధమున కంగీకరించినానని కాఁబోలును.

చంద్రశే— కాదు ; కాదు. నిలఁబడి మాటాడుచున్నారేమి? కూరుచుండుండి.

దక్షిణా— కూరుచుండుటకేమి? మఱేమని?

రామా— మాణిక్యమును వివాహమాడుటకే నిశ్చయము చేసికొన్నావా యేమి?

చంద్రశే— (తలవంచుకొని) దక్షిణామూర్తికిష్టముండిన—

రామా— ఆతనిబదులు నేనుత్తరముచెప్పెదను. ఆతఁడిష్టపడినట్టయిన పెండ్లి చేసికొందువా?

చంద్రశే— (చిఱునవ్వునవ్వి) దక్షిణామూర్తి యూరకుండఁగా నీవుత్తరము చెప్పెదవేమి?

దక్షిణా— నామాట యాతఁడిచ్చిన యుత్తరముక్రిందనే చేకొనవచ్చును.

చంద్రశే— కూరుచుండుఁడి, నీచేతిలోని కాగితమెందునుగూర్చినది?

దక్షిణా— అది యొకందునగూర్చినది.

రామా— నీవు మీనాయనగారి కుత్తరమువ్రాయుటకంటె స్వయముగా వెళ్లి నెమ్మదిగా ఆయనతో చెప్పివచ్చినయెడల బాగుగా నుండునని నాకు తోఁచుచున్నది. నీ యభిప్రాయమేమోయి దక్షిణామూర్తీ?

దక్షిణా— ఔను. నాకును ఆ యాలోచనయే మంచిదిగా కనఁబడుచున్నది.

చంద్రశే— నేనుబోయి గొడ్డలిపెట్టువలె చేయఁదలఁచుకొన్నదాని నొక్క-సారిగా ఆయనతోఁ జెప్పుటకంటె ఉత్తరమువ్రాయుటయే మంచిదనుకొనెదను.

రామా— (దక్షిణామూర్తి చెవిలో నేమో యేకాంతమాడి) ఉత్తరములోనైన సంగతులన్నియు వ్రాయకతప్పదు. అప్పుడును మీ నాయనగారికి విచారముకలుగును.

దక్షి— మీరు వెళ్లినయెడల నింకొకప్రయోజనముకూడనున్నది.

చంద్ర— ఏమిప్రయోజనము?

దక్షి— దీనిని జదువుకొమ్ము. (అని మాణిక్యాంబజాబు చేతికిచ్చుచున్నాఁడు.)

చంద్ర— (ఉత్తరను చదువుకొని, నిట్టూర్పువిడిచి) సరే. దీనికి మీరు మాఱు వ్రాయవచ్చును. నేనక్కడికి వెళ్ళుటవలన మీరు కలుగుననుకొన్న ప్రయోజనమేమి?

దక్షిణా—ఉత్తరములు మాణిక్యాంబకందుట కొకయిబ్బందియున్నది. పైవిలాసమామె పేరునేకలిగియున్నను, ఉత్తరమును తక్కినవారందఱును చూడకమానరు. కాఁబట్టి మీరక్కడకుఁబోయినయెడల, దీనికిఁ బ్రత్యుత్తరమును మీ స్వహస్తములతోనే మాణిక్యాంబకియ్యవచ్చును.

రామా— అంతేకాక నీవువెళ్లినయెడల, మీతల్లిగారితో రాత్రియో యెప్పుడో నెమ్మదిగా సంగతులన్నియుఁజెప్పి నీ నిశ్చయమునుదెలిపి మీ నాయనగారి కోపమును తప్పించుకోవచ్చును.

చంద్ర— సరే. ఆలాగుననే చేసెదను.

రామా— దక్షిణామూర్తీ! ఉత్తరమువ్రాయుము.


ఉత్తరము ముగియునప్పటికి పదిగంటలయ్యెను. “కాలేజి” కిఁ బోవుట కింకొక యరగంటమాత్రమేయున్నందున, దక్షిణామూర్తియు రామారావును ఇండ్లకుఁబోయిరి. చంద్రశేఖరశాస్త్రియు సెలవుచీటీనివ్రాసి వారిచేతికిచ్చి, మధ్యాహ్నమేలూరి కాల పడవమీఁదఁబోవు ప్రయత్నముమీఁద నుండెను.

జ్యోతిశ్శాస్త్రసంగ్రహము. (౨౫౨-పుట శేషము.)

దీనినిబట్టి యెనిమిది సంవత్సరములలో రెండు శుక్రక్రాంతులు వచ్చినతరువాత మరల నూటనైదు సంవత్సరముల వఱకును రావనియు, అప్పుడును పూర్వరీతినే యెనిమిది సంవత్సరములలో రెండు వచ్చినతరువాత తిరిగి నూటనైదుసంవత్సరములకుఁగాని రావనియు, ఈవిధముగా నూటయెనుబదేండ్లకొకపర్యాయము రెండు జ్యేష్ఠమాసములోను రెండు మార్గశిరమాసములోను మాఱిమాఱి వచ్చుచుండుననియు, తెలిసికొనవచ్చును. ౧౮౮౨వ సంవత్సరము డిసెంబరునెల ౬వ తేదిని సంభవించిన శుక్రక్రాంతినిజూపెడు పయిపటములోని పెద్దబింబము సూర్యుఁడు; అడుగువైపున సూర్యబింబములో నొకవైపునుండి యొకవైపున కడ్డముగానున్న చుక్కలవరుసలు శుక్రబింబము నడచినమార్గము; సూర్యబింబములో చుక్కలవరుసలకు నడుముగానున్న నల్లబింబము శుక్రుఁడు. శుక్రుఁడు సూర్యబింబమున కడ్డముగా నెడమవైపునుండి కుడివైపునకు నడచినట్లు డదలిచుక్కలసందులనడుమనున్న బాణములు తెలుపుచున్నవి. ఈశుక్రక్రాంతిసమయమునందు గణకులనేకులు భూమియొక్క యొకప్రక్కను గొందఱును మఱియొకప్రక్కను గొందఱును నిలుచుండి దూరదర్శకయంత్రములతోఁ బరీక్షించి శుక్రునిమూలమున సూర్యబింబమును కొంచెము తక్కువగా తొమ్మిది వికళలయినట్లు కనుఁగొనిరి. అందుచేత భూమికిని సూర్యునికిని గల దూరము తొమ్మిదికోట్ల యిరువది లక్షల పయిచిల్లర మయిళ్లయినట్టిప్పుడు స్పష్టముగాఁ దెలిసినది. మనభూమినుండి తిన్నగా సూర్యమండలమునకు ఋజురేఖవలె నొక యినుపదారివేయుట సాధ్యమయి యహోరాత్రము లెక్కడను క్షణకాలమయినను నిలువక యావిరిబండిదానిమీఁద గంటకు ముప్పదిమైళ్ళచొప్పున విరామము లేక నడిచెడుపక్షమున, బండిలోనున్న వారికి భూమినుండి సూర్యునివద్దకుఁబోయి చేరుటకు మున్నూట నలువదియాఱు సంవత్సరములు పట్టును.

ఇప్పటికి సూర్యుని దూరమును గూర్చిన విచారము ముగిసినందున మనమిఁక సూర్యుని పరిమాణమునుగూర్చి సహితము కొంచెము తెలిసికొనవలెను. భూమియొక్క కర్ణము (అడ్డకొలత) ఎనిమిదివేల మయిళ్ళని చెప్పఁబడెనుగదా? సూర్యునియొక్క కర్ణము దానికి నూటయాఱు రెట్లుకంగా ఎనిమిదిలక్షల యేఁబదివేల మయిళ్ళకంటె హెచ్చుగానున్నది. సూర్యునియొక్క పరిధి (చుట్టుకొలత) యిరువదిరెండులక్షల మయిళ్ళకంటె నధికముగానున్నది. ఇదియు భూమిపరిధికంటె నూటయాఱు రెట్లు హెచ్చగుట స్పష్టమేకదా! సూర్యుఁడు భూమికంటె ౩౧౫౦౦౦ల రెట్లెక్కువబరువైనందున, సమదూరములోనున్న వస్తువులను మన భూమికంటె సూర్యబింబము మూఁడులక్షల పదునేనువేలమడుఁగు లధికబలముతోఁ దనవంక కాకర్షించును.

ఆకాశమునందు దివ్యప్రభాభాసమానమయి సూర్యబింబమట్లు దృష్టి మిఱుమిట్లు గొనునట్లు వెలుఁగుచున్నను, అట్టి తేజోమూర్తియందు సహితము కళంకము లేకపోలేదు. ఇన్నూఱు సంవత్సరములక్రిందట నొకానొక ఖగోళజ్ఞుఁడు సూర్యబింబమును పరిశోధించిచూచుచు దానియందు నొక నల్లని పెద్దమచ్చయుండుట కనిపెట్టి యత్యద్భుతపడెను. ఆమచ్చను జూచినప్పుడతఁడదియేదో సూర్యబింబమున కడ్డువచ్చిన చిన్నమేఘమనుకొని దృష్టి మిఱుమిట్లుకొనునంతవఱకుఁ జూచి నాఁటికాపని చాలించి మఱునాఁడు మరలఁ జూడనారంభించెను. నాఁడును మచ్చ సూర్యబింబమును విడిచిపోలేదుగాని గతదినముననున్నచోటను లేక కొంత ముందుకు జరిగియుండెను. ఆదినము మొదలుకొని యతఁడు ప్రతిదినమును ప్రాతఃకాలమునందు సూర్యబింబమును పరీక్షించుచు రాఁగా, తాను మొదటఁ జూచిన మచ్చ యంతకంతకు ముందుకు జరగుచుండుటయే కాక దానికి వెనుక నొకదాని తరువాత నొకటిగా క్రొత్తమచ్చలు సూర్యబింబమునకడ్డముగా ప్రాఁకుచున్నట్లు కనఁబడెను. తన పూనికను మానక యతఁడీప్రకారముగా ననుదినమును సూర్యుని శోధించుచుండఁగా మొదట కనఁబడిన మచ్చలు క్రమక్రమముగా సూర్యబింబము కొనవఱకునుబోయి యొకటివెనుకనొకటి యక్కడ నదృశ్యములయ్యెను; అయినను మఱికొన్ని దినములయినతరువాత మొదట కనఁబడిన మచ్చలే మరల సూర్యబింబముయొక్క రెండవకొనయందు పొడచూపి యథాప్రకారముగా



బింబమున కడ్డముగా వెనుకటివరుసనే యొకటివెనుక నొకటి యొకకొననుండి యొక కొనవఱకును నడిచి యచ్చట మరల నదృశ్యములయ్యెను. ఈప్రక్కపుటలోని పటము వలన సూర్యబింబములోని మచ్చల క్రమము బోధపడవచ్చును.


ఆ ఖగోళజ్ఞుఁడు తాను సూర్యబింబములోఁ జూచిన వింతలను లోకమునకు వెల్లడిపఱచినప్పటినుండియు నితర ఖగోళశాస్త్రజ్ఞులుపనిపూని శోధించి యిప్పటి దూరదర్శక యంత్రములయొక్కయు మసిపూసిన యద్దములయొక్కయు తోడ్పాటు వలనఁజూచి చాలవఱకు తత్త్వమును కనిపెట్టియున్నారు. సూర్యునిలో మచ్చలున్నవని ప్రచురించినప్పుడు పామరులుమాత్రమే కాక పండితులు సహితము చిరకాలమాశోధకుల మాటలను విశ్వసింపక సూర్యునిలోఁగాక యాకళంకదోషము చూచువారి దృష్టిలోనే యున్నదనియు చూచెడి యద్దములలో నున్నదనియు నానావిధముల పరిహసింపఁ జొచ్చిరి. అయినను కాలక్రమమున సందేహ నివారణమగుచు రాఁగా సూర్యునిలో మచ్చలున్నవిషయ మిప్పుడు సర్వజనసమ్మతమయిన సిద్ధాంతమయినది. ఈ నూతన సిద్ధాంతమువలన నిష్కళంకుఁడనుకొనుచుండిన సూర్యునిలోఁగూడ కళంకమేర్పడినను, ఈ కళంకమువలననే సూర్యునివిషయమయి పూర్వులకుఁ దెలియని యనేకాంశము లిప్పటివారికిఁ దెలియవచ్చినవి. వానిలో ప్రధానమైనదొకటి మన భూమివలెనే సూర్యుఁడును తన యక్షముమీఁద పడమటనుండి తూర్పునకు తిరుగుచుండుననుట. మన భూమివలె సూర్యబింబ మిరువదినాలుగు గంటల కొక్కసారి యాత్మప్రదక్షిణము చేయదు; అదియొక్కసారి యాత్మప్రదక్షిణము చేయుటకు దాదాపుగా నిరువదియైదు దినములుపట్టును. అయినను సూర్యునికీయాత్మ ప్రదక్షిణములవలన మనభూమికివలె పర్యాయమున వెలుతురును చీఁకటియు మాఱిమాఱి కలిగి దివారాత్రములుగల దినము లేర్పడక యెప్పుడును పగలుగానేయుండును.

సూర్యమండలముమీఁద మొట్టమొదట కనఁబడినవియు నిప్పుడు కనఁబడు నవియు నేక చిహ్నములుకావు. పూర్వపు మచ్చలు మాసిపోవుచు, క్రొత్తమచ్చ లుద్భవిల్లుచు, పూర్వమొక్కటిగానున్న విప్పుడు రెండుగా చీలుచు, పూర్వము రెండుగానున్న విప్పుడొక్కటిగా కలిసికొనుచు, ఇట్లు నానావిధముల సూర్యమండలములో సదా వింతలయిన మార్పులు కలుగుచున్నవి. ఇట్లు కొన్నిసమయములయందు గంటగంటకునుకూడ క్రొత్తక్రొత్తమార్పులు కలుగుచున్నను, ఈమచ్చలలో ననేకములు మార్పుచెందక బహుకాలమేకరీతిగానుండి సూర్యునివెనుకప్రక్కను పండ్రెండుదినములు మఱుఁగుపడియుండి మరలవచ్చి దర్శనమిచ్చినప్పు డివి వెనుకటివేయని యానవాలు

పట్టఁదగినవిగానున్నవి. ఒకమచ్చ బింబముయొక్క మొదటను తలచూపినది మొదలు కొన్ని యేడుదినములలో మధ్యభాగమునకువచ్చి మఱి యేడుదినములలో కొనకుఁబోయి వెనుకప్రక్కను పదునాలుగుదినములు మఱుఁగుపడియుండి మొదట తలచూపినభాగమునందే మరల నుదయించును. భూమికూడ సూర్యునిచుట్టును దిరుగుచుండునుగాన దానివేగమును మొత్తపుదినములలోఁ దీసివేసి సరిపఱుచుకొనఁగా, మచ్చ లిరువదేసి దినములలోనే యొక్కసారి చుట్టు తిరిగివచ్చునని యేర్పడుచున్నది. భూమి తిరుగక స్థిరముగా నొక్కచోటనే యున్నపక్షమున, సరిగా నిరువదియైదు దినములలోనే చుట్టుతిరిగి మరల పూర్వస్థానము చేరుచుండునట్లు మనము కనుఁగొనవచ్చును. ఈమచ్చలలోఁగల మార్పులు సహితము నియతముగా పదునొకండు సంవత్సరముల కొకొక్క పర్యాయము వచ్చిన క్రమముననే మరల వచ్చుచుండునని సిద్ధాంతులిప్పుడు కనిపెట్టియున్నారు.

ఇఁక నిప్పుడీమచ్చలతత్త్వ మెట్టిదన్నవిషయము విచారింపవలసియున్నది. ఈవిషయము యింకను బూర్ణముగాఁ దెలియదుగాని బృహదగ్నిపిండమని చెప్పఁదగిన సూర్యమండలముయొక్క యుపరిభాగమునందు సదా నడుచుచుండెడి దారుణ సంక్షోభమువలననే యీ మచ్చలు కలుగుచున్నవని కొంతవఱకు నిశ్చయజ్ఞానము కలుగుచున్నది. కొందఱు సూర్యబింబమంతయు కరఁగి సలసలలాడుచుండు తేజోమయమయి యత్యుష్ణమయిన ద్రవపదార్థమని చెప్పుచున్నారు; కొందఱు తేజోమయమయిన జ్వాలావరణమునకు లోపల చల్లని ఘనపదార్థము కలదని చెప్పుచున్నారు. ఇందెవ్వరియూహ యెంతవఱకు సత్యమో నిశ్చయపఱుచుటకు వలనుపడదుగాని సూర్యబింబ మపరిమితమయిన వేఁడిమితోను మంటలతోను గూడియున్న మేరమీఱిన కొలిమివంటిదనిమాత్రము దృఢముగాఁ జెప్పఁగలము. సూర్యుని యుష్ణతేజస్సుల ననుభవించుచు లక్షలకొలఁది యోజనములదూరములో చల్లనిభూమిమీఁద సుఖముగాఁ గూరుచున్న మనకిప్పటి కింతకంటె నధికముగాఁ దెలియదు.

సూర్యునిలోఁ గానఁబడు మచ్చయంతయు నేకముగా నల్లగానుండదు. దానిలో మధ్యభాగము నల్లగానుండును; దానిని ఛాయయని చెప్పుదురు. ఛాయయనఁబడు నల్లనిభాగమునకు చుట్టును కొంతభాగము ధూసరవర్ణముకలదిగా నుండును; ఆభాగమును ఖండచ్ఛాయయని చెప్పుదురు. కొన్నిసమయములయందు ఛాయకు నడిమిభాగమునందు గర్భమనికాని బీజమనికాని చెప్పఁబడెడు మఱింత నల్లనిచుక్క యుండుటయుఁ గలదు. సూర్యునియందుండు మచ్చలలో నొకదాని స్వరూప మీక్రిందిపటమునఁ జూపఁబడియున్నది.



దీనిలో ఛాయయు, ఖండచ్ఛాయయు, గర్భమును స్పష్టముగాఁ జూడవచ్చును. కొన్ని మచ్చలలో ఖండచ్ఛాయలేక ఛ్ఛాయయు గర్భమునుమాత్రమే యుండును; మఱికొన్నిటిలో ఖండచ్ఛాయమధ్య ననేకములైన ఛాయలుండును. సూర్యునిలోఁగల తేజోమయమైన యితరభాగముయొక్క ప్రకాశాధిక్యమునుబట్టి న్యూనకాంతిగల ఛాయ నల్లనిదని చెప్పఁబడినదే కాని యదియు పూర్ణిమాచంద్రునికంటె రెండువేల మడుఁగు లధిక కాంతిమంతముగానే యుండును. సూర్యుని పరిమాణమునుబట్టి యీ నల్లనిభాగములు మచ్చలని చెప్పఁబడినవే కాని వానిలో నొక్కొక్కటియే బహు సహస్రయోజనముల వైశాల్యముకలదిగానున్నది. ౧౮౫౮ వ సంవత్సరమునందు చూడఁబడిన యొకమచ్చ లక్ష యేనుబది వేలమైళ్లు వ్యాసముకలదిగానుండెను. అటువంటి యొకమచ్చలో మన భూమివంటి నూఱు భూమండలములను వేసినను నిండదు. సాధారణముగాఁ గానఁబడు మచ్చ లింత పెద్దవిగా నుండకపోయినను, ఏఁబదివేలమయిళ్లు మొదలుకొని లక్షమయిళ్ల వఱకును వ్యాసముకలవిగా నుండును. వీనిలోని చిన్నమచ్చలో సహితము మనభూమి యంతటిగోళముల నేడింటినడ్డముగా నొకకొననుండి యొకకొనకు వరుసగా నిలువఁ బెట్టవచ్చును. ఈమచ్చలవిషయమయి యనేకు లనేకములయిన యూహలు చేయుచున్నారు. కొందఱు మనకు మేఘముల నడుమనుండి నీలాకాశము నల్లమచ్చలవలె కనఁబడులాగుననే చుట్టును క్రమ్ముకొనియున్న తేజోమయమయిన మేఘములసందుల నుండి నల్లని సూర్యబింబస్వరూపము మచ్చలవలెఁ గానఁబడుచున్నదని భావించుచున్నారు. ఇట్టివారి మతమునందు సూర్యబింబము మన భూమివలెనే చల్లని నల్లగోళముగానుండి, చుట్టును వాతావరణములయొక్కయు మేఘావరణములయొక్కయు పరంపరలను గలదిగానుండును. వానిలో బింబమునకు సమీపమునందుండెడి లోపలి వాతావరణము దట్టముగాను కాంతిహీనముగాను నుండి బింబము నుష్ణాధిక్యమునుండి

కాపాడుచు వెలుతురును ప్రతిఫలింపఁజేయుచుండుననియు, దానిపయినుండు మేఘావరణము నిరంతరమును జాజ్వల్యమానముగా మండుచుండుననియు, కడపటిదైన మూఁడవ యావరణము నిర్మలవాయుమయము లోపలి యగ్నిజ్వాలా సముద్రముచేత ప్రకాశించుచుండుననియు, ఈయావరణత్రయములో నొకటిగాని రెండుగాని మూఁడును గాని పాయయిచ్చినప్పుడు సందులనుండి కనఁబడు ధూసరవర్ణముగల వాతావరణమును నల్లనిబింబమును మచ్చలవలె నుండుననియు, చెప్పుచువచ్చిరి. అయినను లోపల నల్లని చల్లని బింబమున్నదన్న వాద మిప్పుడు పూర్వపక్షమయి యించుమించుగా విడిచిపెట్టఁబడినది. దృశ్యమానమైన నీలత్వమునుబట్టి నిజముగానే లోపల నల్లబింబమున్నదని కాని యది యుష్ణరహితమైనదని కాని యెంచుటకువలను పడదు. ఎఱ్ఱగా కాలిన యినుపగుండును దెచ్చి యెండలోఁ బెట్టినపక్షమున నల్లగాఁ గనఁబడును. ఆప్రకారముగానే చుట్టునుగల దీప్తిమండలములో నడిమిగర్భము నల్లగా కనఁబడనువచ్చును; అదియే యన్నిభాగములకంటె నధికోష్ణత కలదిగాను నుండవచ్చును.


నీలమేఘములు సూర్యునిచుట్టునుగల వాతావరణములో తేలి నడుచుచుండుటనుబట్టి మచ్చలుగా కనఁబడుచున్నవని కొందఱు మఱియొక యూహనుజేసిరి. ఈమచ్చలు సమముగానుండక మధ్య పల్లముకలవిగానున్నట్లు దూరదర్శక యంత్రమువలన సిద్ధాంతమయినందున, ఈమతము పూర్వపక్షమయిపోయినది.

దూరదర్శకయంత్ర మెంతదూరపువస్తువుల నెంత స్ఫుటముగాఁ జూపఁగలశక్తి కలదయినను, సూర్యునివస్తుతత్వమును నిశ్చయముగా నెఱిఁగింప సమర్థమయినది కాదు. ఈ నడుమను రూపదర్శకయంత్ర మనఁబడెడు మఱియొక విచిత్రమయిన యంత్రము నిర్మింపఁబడినది. ఈ యంత్రసామర్థ్యముచేత ఖగోళశాస్త్రజ్ఞులిప్పుడు సూర్యతత్వము మఱింత యధికముగా కనుఁగొనఁగలిగినారు. తెల్లని సూర్యకిరణములోఁగల యేడు రంగులను విభజించి (యింద్రధనస్సులోని రంగులవలె) చూపఁగల కోణములుగల యద్దపు ముక్కవలెనే యీ రూపదర్శకయంత్రమును నక్షత్రాదుల తేజస్సును వివిధ వర్ణములుగా పృథఃకరణముచేసి, ఆతేజస్సెట్టిపదార్థములనుండి పుట్టినదో, ఘనపదార్థమునుండివచ్చినదో ద్రవపదార్థమునుండివచ్చినదో వాయుపదార్థమునుండి వచ్చినదో, తెలిపెడిశక్తి కలదిగానున్నది. ఈ యంత్రసాహాయ్యముచేత సూర్యకిరణములను పరిశోధించిచూడఁగా, అందినుము సున్నము మొదలయిన ఖనిజపదార్థములు కలవనియు, బంగారము వెండి రాగి మొదలయిన లోహము లేవియు లేవనియు, భూలోకములో లేనివేవో మఱి రెండు క్రొత్తలోహములు కలవనియు, అందున్న లోహములు మొదలయిన సమస్తపదార్థములును ఘనరూపముననుండక సలసలలాడుచు మఱుఁగుచున్న

యావిరిరూపమున నున్నవనియు, విస్పష్టమయినది. భూమిమీఁదనగ్ని వేఁడిమి నీళ్ళ నావిరి రూపమునకు మార్చునట్లే యత్యద్భుతప్రమాణ మహాగ్నిగోళమయిన సూర్యబింబము యొక్క వేఁడిమి లోహములను సహిత మావిరిగా మార్చుచున్నది. మనభూమియు భూమికంటె మున్నూరురెట్లకైక పరిమాణముగల బృహస్పతియు లోనుగాఁగల సమస్త గ్రహములు నొక్కటిగాఁ గలిసి యేర్పడఁబడిన దానికంటెను వేనూఱుమడుఁగు లధిక ప్రమాణముగల తేజోమయబింబమునద్భుతప్రమాణము కలదని చెప్పవలసినందుకు సందేహము లేదు. ఆశ్చర్యకరమయిన యీ జ్యోతిర్మండలముయొక్క యుపరిభాగము సదా మండుచుండు జ్వాలాతరంగములతోఁగూడి యగ్నిమయమహాసముద్రమువలెనుండును. కొన్ని సమయములయందీజ్వాలాతరంగములు రెండులక్షల మైళ్ళవఱకును పైకిలేచును.

రూపదర్శక యంత్రప్రభావముచేత సూర్యుని స్వరూపతత్త్వము కొంత తేటపడిన విమ్మట శాస్త్రజ్ఞులు కొందఱు సూర్యబింబ మగ్నిమయగోళమనియు, మనకువచ్చెడు వెలుతురు చుట్టునుగల వాతావరణములనుండి రాక బింబగర్భమునుండియే వచ్చుచున్నదనియు, మచ్చలు లోహములు కరఁగుచున్నప్పుడు మూసలలోఁ దేలెడు కంటువంటివనియు, చెప్పుచున్నారు; మఱికొందఱు వేఱువిధముగాఁ జెప్పుచున్నారు. అల్పాంశములలో నెన్ని యభిప్రాయభేదములున్నను, సూర్యునిలోని పదార్థములు ఘనరూపముననుండక యావిరి రూపముననున్నవన్న ముఖ్యాంశమునందఱు నంగీకరించుచున్నారు. ఈ రూపదర్శకయంత్రము లోకమున కిప్పుడు తెలిపిన యద్భుతవిశేషము సూర్యుని చుట్టునుగల వాతావరణము ముఖ్యముగా లోహబాష్పమయమనియు, అందుచే నక్కడ లోహమయమేఘము లుద్భవించి లోహరసవర్షమును కురిసి సలసలలాడెడు లోహనదీప్రవాహములను వఱపఁగా నందుండి లోహపుటావిరి లేచి వాతావరణముయొక్క లోహమయ స్వభావమును కాపాడుననియు, అయియున్నది. ఆహా! ఏమి యీయద్భుతము! ఈశ్వరసంకల్పమునకసాధ్యమేదియు లేదుగదా! అది యటుండనిండు. సూర్యుని పయిని కనఁబడెడు మచ్చలు ప్రకాశమానమయిన పదార్థములోని పల్లములని పలువుర యభిప్రాయము. ఈ పల్లములు శూన్యములుగాక క్రిందినుండి వెలువడు వెలుతురును మఱుఁగుపఱిచెడి యావిరితో నిండియున్నట్లు కొన్ని సాధనములవలనఁ దెలియవచ్చుచున్నది. ఇప్పుడు మనకంటికి కనఁబడునది సూర్యమండలములోని సాంద్రపదార్థము మాత్రమే. అదిగాక విరళములయిన తేజోమయ వాయువులు వేలకొలఁది యోజనముల దూరమువఱకును పయికి వ్యాపించియున్నవి. పగలు నక్షత్రములను చూడలేనట్లే వానిని సహితము మనము చూడలేము. కాని గ్రహణసమయమునందు చంద్రబింబము సూర్యతేజస్సును మఱుఁగుపఱిచినప్పుడు నక్షత్రములవలెనే యవియు మనకు నేత్ర

గోచరములగును. అప్పుడవి ముఖ్యముగా రక్తవర్ణము కలవిగానుండును. రక్తవర్ణము గల యీ మంటలు సాధారణముగా నేఁబదివేలు మొదలుకొని లక్షమైళ్ళవఱకును పైకిలేచును. ఇట్టి యొక జ్వాలలో మనభూమి వంటిగోళములను పదింటిని దెచ్చి యొక దానిపై నొకటి నిలువుగాఁ జేర్చినను మంట యింకను పైకేయుండును. ఈ జ్వాలా మాలికలలో మిక్కిలి యున్నతమైనదాని నొకదానిని కొలిచినప్పుడది లక్షయిరువదివేల మైళ్ళయెత్తునకు లేచియుండెను. చుట్టునులేచెడు జ్వాలలయొక్క గతిమొదలగునవి సంపూర్ణసూర్యగ్రహణమును దెలిపెడి యీ క్రిందిపటమువలన బోధపడవచ్చును—



ఈప్రకారముగా స్థిరముగా మంటలు లేచుచుండుటయే కాక మన భూమిమీఁద నప్పుడప్పుడు సుడిగాడ్పులును తుపానులును వహ్నిపర్వతోత్సరణములును కలుగుచుండు నట్లే సూర్యమండలములో నిరంతరమును ఝంఝామారుతములచే నమిత సంక్షోభము కలుగుచుండును. అయినను మనభూమికంటె ౧౨౫౦౦౦౦ ల రెట్లు పెద్దదిగానుండు మహాబింబముచుట్టును వేలకొలఁది మైళ్ళవఱకును వ్యాపించియుండు వాతావరణములో నడుచుచుండు వాత్యలు మొదలయిన మహాదారుణ సంక్షోభములకును మన చిన్న భూగోళముచుట్టును నేఁబదిమైళ్ళలోపల నేయున్న వాతావరణములో నడిచెడి యల్ప సంక్షోభములకును పర్వతమునకును పరమాణువునకును గల యంతవాసియుండును. ఒకసారి తీవ్రప్రభంజనమువలన నగ్ని మేఘశకలములు పదినిమిషములలో రెండులక్షల మైళ్ళదూరము సూర్యబింబమునుండి పైకిలేచినప్పుడు వాని వేగాధిక్యమెంత యద్భుతమైనదో చదువరులే యూహించుకోవచ్చును.

308 (సశేషము) కం. వీరేశలింగము.

ఆధునికకవులు. (౨౮౬-పుట శేషము.)

మ. తనరన్ వ్యాకరణజ్ఞుఁ దండ్రియనుచుం దర్కజ్ఞునిన్ భ్రాతయం
చును మీమాంసకునిన్ నపుంసకుఁడటంచు న్వీడి దూరంబునం
గనియస్పృశ్యునిఁబోలె ఛాందసుని వేడ్కంగావ్యలీలారస
జ్ఞు నిజేచ్ఛం గవితావధూమణి వరించున్ భావగర్భంబునన్.— ఆ. ౨.

అధ్యాత్మరామాయణము.

సీ. సంసారదావాగ్ని సంతప్తులకుసుధా స్తోమవర్షనియుక్తి రామభక్తి
తాపత్రయామయ తాపపీడితులకు రమ్యభేషజయుక్తి రామభక్తి
పంచమహాపాప పటలసర్పములకు రచితగారుడశక్తి రామభక్తి
భవవిపద్వారాశి పాతభీతులకును బ్రబలతరీయుక్తి రామభక్తి
ప్రేమబోధిత గురుసూక్తి రామభక్తి। కామితాత్మ జనాసక్తి రామభక్తి
శ్రీమదురుసంపదనురక్తి రామభక్తి।సామరస్యోదిత విముక్తి రామభక్తి.— బాల.
చ. సారిదిఁ గళత్రపుత్ర పితృసోదరబాంధవ ముఖ్యసంగమం
బరయ నదీప్రవాహ పతితాగత కాష్ఠములట్లకూడుచున్
బరిపరివీడు నైజము ప్రవాగతజంతులఁబోలి మోహమున్
బారయకయుండఁగా వలయుఁ బోవుచునున్నడవచ్చుచున్నడన్.— అయోధ్యా.
ఉ. అంతటదైత్యకాంతుఁడు సురాది విరోధి సరోధిదాటి య
త్యంత విభాకలంకను శుభాంకను లంక నశోకకాన నా
భ్యంతర సీమలో నిలిపె నాసురకాంతలు కాచియుండఁగా
సంతతపూత సాధుగుణజాతను నాక్షితిజాతనెంతయున్.— అరణ్య.
ఉ. అంచలుపాఱెఁ గేకులకు నాటలుగేరె ఘనంబులూరెఁ గ్రొ
మ్మించులుగూరె శీతలసమీరములారె మరుండుచేరి మ్రు
మ్మించుగ జాతిబాణతతినూఱె నటంబధికాళిధైర్యముల్
గ్రించుకజాఱె మాఱెనల గ్రీష్మము మీఱె జలాగమంబిలన్.— కిష్కింధా.
చ. కమలవిరోధి కామజయకారి కిరద్యుతి కీర్తనీయుఁడున్
కుముదహితుండు కూటమృగగోప్తకృతాంకుఁడు క్లృప్తసత్కళా
క్రముఁడును కేశవేక్షణము నైరణీశుఁడు కోకభేదనా
గమనుఁడు కౌముదీకరుఁడు కంధిభవుండుదయించెఁ దూర్పునన్.— సుందర.
ఉ. దానవనాశనార్థముగఁ దత్సతిఁ దెచ్చితి వీవునన్మహా
మీనము నామిషంబనుతమిన్విషపిండము గ్రోలిసోలు నె

ట్లా నెఱి నామహేసుతసమాహరణం బొనఁగూడెమీఁదటన్
గానగునట్టి కార్యమది కానగుచున్నది దానవాగ్రణీ.— యుద్ధకాండము.

మ. శ్రవణానందకరంబు సుందరముగా షడ్జాదిసప్తస్వరా
ర్జవమున్ జాతిగతుల్ త్రికాలకలితస్థానత్రయీ పూర్ణమూ
ర్ఛవిధుల్ తోఁపఁగవల్లకీ చతురతన్ రంజిల్ల గాంధర్వ సా
రవిదుల్గానమొనర్చిరా కుశలవుల్ రామాయణంబాసభన్.— ఉత్తరకాండ.

కాకమాని-మూర్తి.

ఈకవి కాకమాని కులజుఁడైన బ్రాహ్మణుఁడు; కౌండిన్యగోత్రుఁడు; రామలింగ భట్ట పుత్రుఁడు. ఇతఁడు పాంచాలీపరిణయము, రాజవాహనవిజయము. అను రెండు ప్రబంధములను రచియించెను. రాజవాహన విజయములోని యీ క్రిందిపద్యమునుబట్టి యీ కవి యింటిపేరు పెన్నావారని తెలియవచ్చుచున్నది—

సీ. గుణధన్యుఁ గౌండిన్య గోత్రు నాపస్తంబ సూత్రుని వెలనాఁటి శుభచరిత్రుఁ
గాకమానీ మహాగ్రామాబ్జమిత్రుఁ బెన్నాకలశాబ్ధితారాకళత్రు
సరసవిద్వత్కవి సార్వభౌముని రామ బుధసంభవునకుఁ బ్రబోధసుధికిఁ
బౌత్రునిఁ బినరామ భట్టాగ్రజన్ముఁడై తనరు శ్రీరామలింగనకుఁ దిమ్మ
మాంబికకుఁబుత్రు సూర్యనారాయణద్వ । యైకసహజన్ము నుభయభాషాకవిత్వ
తత్త్వనిధినన్ను మూర్తివిద్వత్కవీంద్రు । హర్షమునఁజూచి యిట్లని యానతిచ్చె.

ఇతఁడు తన గ్రంథములను నరాంకితములఁ జేయక రాజవాహన విజయమును శ్రీ వేంకటేశ్వరులకును, పాంచాలీపరిణయమును శ్రీరంగపతికిని, అర్పించినందునఁగృతిపతులనుబట్టి కవికాలమును నిర్ణయించుట కాధారము లేదు. ఇఁకఁ గవిస్తుతిలోనైనను పాంచాలీపరిణయమునందితఁ డితరాంధ్రకవులను బేరుకొనక తన ముత్తాతయుతాతయునైన రామ పండితుని ప్రబోధపండితునిమాత్ర మీపద్యమునందు పేరులుపెట్టి నుతించియున్నాఁడు—

చ. ప్రబలమతిన్నుతింతుఁ బ్రతిభాకృతి భాషితభారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్
నిబిడ తపోవిలాసులఁ దృణీకృతవాదులఁ గాకమాని రా
మబుధవిధున్ బ్రబోధసుధి మత్ప్రపితామహునిన్ బితామహున్.

రాజవాహనవిజయమునందు వీరినిగాక యీపద్యమునందుఁ గవిత్రయమునుగూడఁ బేర్కొనియున్నాఁడు—

ఉ. శ్రీరఘురామ కావ్యకృత శిష్టవిధిజ్ఞుఁ బరాశరాత్మజున్
భారవిఁ గాళిదాసు శివభద్రు మురారి మయూరు బిల్హణున్
జోరుని మల్లనాదిసురసూక్తి కవీంద్రులఁగొల్చి యెంచెదన్
భారతకర్తృతాచణుల నన్నయఁ దిక్కన నెఱ్ఱనార్యునిన్.

ఇతఁ డన్యకవుల నెవ్వరిని గొనియాడకపోయినను వసుచరిత్రకర్తయైన బట్టుమూర్తికిఁ దరువాతివాఁడయినందుకు సందేహములేదు. వసుచరిత్రకర్తమూర్తి యన్నమాట వినఁబడఁగానే మూర్తి నరసభూపాలీయకర్తగాని వసుచరిత్రకర్తకాఁడనియు, ఉభయగ్రంథకర్తలు బట్టువంశజులయి యేకకాలపువారగుటచేఁ బూర్వకాలమునుండియుఁ బండితపామర సాధారణముగా వసుచరిత్రకారుఁడు బట్టుమూర్తియన్న భ్రమ యంధపరంపరగా వచ్చుచున్నదనియు, కొందఱు చెప్పవత్తురు. ఒక్కకాలమునం దిద్దఱు కవులుండివారిలో నొక్కఁడు సుప్రసిద్ధుఁడును రెండవవాఁ డప్రసిద్ధుఁడునునయినప్పుడు సుప్రసిద్ధుని పేరడఁగిపోయి యప్రసిద్ధుని పేరు పైకివచ్చుట యెన్నఁడును సంభవింపనేరదు గాన, అధిక ప్రసిద్ధుఁడయిన రామరాజభూషణుని పేరడుగంటి యాతని గ్రంథకర్తృత్వము బట్టుమూర్తిమీఁదఁ బడెననుట యుక్తియుక్తము కాదు. ఒకవేళ భ్రమకలిగెడు పక్షమున, నరసభూపాలీయకర్త రామరాజభూషణుఁడని కలుగవలెను. అప్రస్తుతమైన యీ యంశము నటుండనిచ్చి కార్యాంశమునకు వత్తము. అనేకు లీకవిని బట్టుమూర్తినిగా భ్రమించి యితని పాంచాలీపరిణయములోని యీ క్రిందిపద్యమును

గీ. అల్లసానివాని యల్లిక బిగిసొంపు । ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగ సుకవి పద్యంబు హరువును । గాకమానిరాయ నీకెకలదు.

బట్టుమూర్తినిగూర్చి రామకృష్ణకవి పలికినట్లు చెప్పుచున్నారు. ఇది నామసామ్యమును బట్టి కలిగిన భ్రమగాని వేఱుకాదు. మఱియు నీ పద్యమునుబట్టి యీ కవి తెనాలిరామకృష్ణుని కాలమునకుఁ దరువాతివాఁడనుట స్పష్టమగుచున్నది. పయిపద్యములో శ్రీరంగేశుఁడు తన కవిత్వమునుగూర్చి యట్లు పలికినట్లు చెప్పుకొనుటయే కాక రాజవాహనవిజయములో సరస్వతిని ప్రార్థించునప్పుడుకూడ నిట్లు చెప్పియున్నాఁడు—

ఉ. చోరునలంక్రియావిహృతిసొంపు మయూరుని సౌకుమార్యమున్
భారవికాంతిసంపదయు బాణుగుణాఢ్యతరప్రయోగ మా
దారి మురారికోమల పదంబు ప్రసాదముఁ గల్గునట్లుగా
భారతి యిచ్చుఁగాతఁ బ్రతిభారతి మత్కృతికిం జమత్కృతిన్.

ఈతని కవిత్వమునం దీకవి పొగడుకొన్నంత యాధిక్యము లేకపోయినను, రసవంతమయి సలక్షణమయి యమకాది శబ్దార్థాలంకారయుక్తమయి కవితారచన యనర్గళ

ధారగా ప్రవహించుచున్నది. గ్రంథములందన్యదేశ్య పదములును పూర్వలాక్షణిక సమ్మతములుకాని ప్రయోగములును గొన్ని యందందుఁ గానఁబడుచున్నవి. కవి ౧౬౭౦ వ సంవత్సర ప్రాంతములయందుండి యుండియుండును. కాకమానిమూర్తి బహుళాశ్వ చరిత్రములోనివని కొన్నిపద్యములు రంగరాట్ఛందమునందును సర్వలక్షణ సారసంగ్రహమునందును ఉదాహరింపఁబడియున్నవికాని యితఁడు రచించినబహుళాశ్వ చరిత్రము నాకు లభింపలేదు. ఈమూర్తి కవిరాజ వాహనవిజయములో చంద్రగిరి హనుమంతుని స్తుతించియుండుటచేత నీతని వాసస్థానమైన కాకమాని గ్రామము చంద్రగిరి సమీపమున నుండియుండును. కవిత్వరీతిని దెలుపుట కీతని గ్రంథములనుండి కొన్ని పద్యముల నుదాహరించుచున్నాను—

రాజవాహనవిజయము.

శా. ధాటీఘోటఖురాగ్ర నిర్దళిత గోత్రాధూళికా గంధచూ
ర్ణాటోపాతి పరిస్ఫురత్కఠిన సర్వాశావధూటీ కుచా
ఘాటచ్ఛాయదరాగశాటిత సమాఖ్యా విక్రమ ప్రక్రమా
త్యాటీశాహిత రాజహంసుఁడగు నాహారాజహంసుండిలన్.— ఆ. ౧.

ఉ. మీసపు మొక్కనిక్కనకు మిక్కిలి తోల్కరివాన కుంతలా
శీసురపాల నీలమణి లీలకుఁ గ్రొన్ననుసోన విభ్రమ
శ్రీ సరసీరుహంబు మదసింధు రసప్రసవంబు సూనబా
ణాస తపః ఫలంబపుడు యావనమబ్బెఁ గుమారమౌళికిన్.— ఆ. ౨.

శా. పూవుందోఁట నొయారిచేరి బలితంపుంజందురాతిన్నెలం
బూవుందేనియ సోనవానచొతుకల్లోవైచు గొజ్జంగి పూ
పైవాటుల్గలదాసనంపుఁ గనిమల్ పన్నీటి మున్నీటి బల్
త్రోవంగట్టిన పచ్చమెట్టికలపైఁ దోడ్తోడఁ గ్రీడింపఁగన్.— ఆ. ౩.

ఉ. తాలిమిడూలి తూలిచెలి దర్పకుఁ డప్పుడెవంచు తమ్మిపూ
వాలికతూపు క్రొంజెమట వానకుఁ గారణమైన నిద్దపుం
గోలమెఱుంగొ యాననచకోరహితాగత రశ్మియోరయో
లోలమృగాక్షి నాపయిఁ దళుక్కునఁ జూచిన చూపుశాపురే.— ఆ. ౪.

మ. కటకంబుల్గలయుత్కటద్విపఘటల్ ఘంటాపథప్రస్ఫుట
త్కటకంబుల్మారయంగఁ జక్కఁజనవాద్యధ్వానశక్తిన్ మహా
కటకంబుల్ ప్రతినాదమీన విభవోత్కంఠన్ దిశాభూమి భృ
త్కటకంబుల్గన రాజు చేరఁజనియెం దన్మందిరాళిందమున్.— ఆ. ౫.

పాంచాలీపరిణయము.

ఉ. ఏయఁగఘోరమార్గణము లివ్వలికవ్వలి కద్రిదూయఁగా
వ్రేయుధరాస్థలిన్ సబిళివెంటనె గాంగ ఝురంబులేవఁగాఁ
జేయును నుగ్గునూఁచములు చెట్టునుజట్టును గొట్టిబిట్టుగా
నాయనలాయన ప్రభువుఁడాయన యావనగర్వసంపదన్.— ఆ. ౧.

ఉ. ఎంతటివన్నెఁదెచ్చె గుఱియేసియితండు ద్విజన్మజాతికిన్
వింతయటంచు రాజులగణింపక తిట్టుచు గేలిగొట్టుచున్
గంతులువైచుచుందలకుఁ గట్టినచెంగెగవైచిపట్టుచున్
గొంతులురాయఁ గోయనుచుఁ గూఁతలుపెట్టిరి గ్రామ్యభూసురుల్.— ఆ. ౨.

ఉ. ముందఱఁగాంచె విప్రమణముఖ్యుఁడు వారుణవేషభాషణున్
మందరకంధరా కనకమందిర మధ్యవితర్దిమంద పౌ
రందరనీలకందరధురంధర సింధురవైరి పీఠ భా
సేందుకళాకలాపు హృదయేశ్వరితోడుత నెత్తమాడఁగన్.— ఆ. ౩.

శా. నీకేవచ్చు సువాలయున్ ధవళమింతీ యల్లొనేరేళ్లు గౌ
రీకళ్యాణములంచు నింటికడ నేరీతి న్విజృంభింతువే
వాకీవిచ్చుటనంచు నిద్దఱుసతుల్వాక్కోప వాక్యంబులన్
గాకై ముందలపట్లకుందొడఁగిరా కళ్యాణవేదిస్థలిన్.— ఆ. ౪.

శా. ఆఁడుంగాన్పను గంటకన్న సతి గొడ్రాలౌటయేమేలు నూ
ఱేఁడుల్పెంచినఁ గూఁతురేమి సతమా యీ వియ్యములొక్కడలిన్
గాఁడంబల్కినఁ దాళఁగావలసెఁగా కాఁగాని తిట్లాడికల్
నేఁడీతండ్రియుఁ దల్లివంగడముకానీపంచుకోనాయెఁగా.— ఆ. ౫.

కామేశ్వరకవి.

ఇతఁడు సత్యభామా సాంత్వనమను నాలుగాశ్వాసముల శృంగార ప్రబంధమును రచియించి, మధురనాయకుఁడైన ముద్దలగిరి నృపాలున కంకితముచేసెను. ఈ మధుర శ్రీకృష్ణుని జన్మస్థలమయిన మధురాపురముగాక పాండ్యమండలమునకు రాజధానియైన దక్షిణమధురయైనట్లీక్రిందిపద్యమువలనఁ దెలిసికొనవచ్చును—

క. లక్షణ లక్షితకమలా । వీక్షణ పుంఖానుపుంఖ విభవోన్మేషా
నుక్షణ తతవిశ్రుతియై । దక్షిణ మధురాపురంబు తనరుధరిత్రిన్.

కృష్ణదేవరాయల యనంతరమునఁ దెలుఁగు నాయకులు పాండ్యమండలమును జిరకాలము పాలించిరి. ఈకవి యాకాలమునందు మధురాపురమును బాలించుచున్న ముద్దళగరి రాజుసభలోఁ గూరుచుండి తన్నుఁగూర్చి యిట్లు పలికినట్లీపద్యములలోఁ జెప్పినాఁడు—

శా. ఆరీతిన్ సభ ముద్దళగ్గిరి ధరాధ్యక్షుండు కొల్వుండి తా
హేరాళంబుగ నయ్యెడన్నుడుచు సాహిత్య ప్రసంగంబు గరి
ష్ఠీరప్రౌఢిమ విందు నన్బిలిచి నెమ్మిం బల్కె వీణా కన
ద్ధారిపాణి సువర్ణ కంకణ ఝణత్కారాను కారోక్తులన్.

చ. అనువుగ రుక్మిణీ పరిణయంబును ముక్తహ వణించి యార్యులౌ
ననఁదనియించినావు మమునప్రతిమంబుగ నవ్యకావ్య మిం
పున రచియింపుమీ సొగసుపోఁడిమి మీఱఁగ సత్యభామ సాం
త్వనమును గప్పురంపుఁ జలువంగెలువం దిరుకామసత్కవీ.

క. కాకులవలె నింటింటను । గాకవులున్నారు హంస కైవడి భువిలో
శ్రీ కామ నీకెతగురా । యేకడ నుడిపాలునీరు నేర్పఱుపంగన్.

క. ఏభాషనైనఁ గృతిపతి । శోభనములు చెందు నీదు సూక్తులవలనన్
నీభాగ్య మసదృశము గా । రీభవ కరుణానివేశ శ్రీ కామేశా.

ఈ ముద్దళగరి తన సవతియన్నగారయిన చొక్కనాథుఁడు స్త్రీలోలుఁడయి రాజ్య భారమును తమ్మునిమీఁదఁ బెట్టి తంజాపూరిలోనున్న కాలములో యువరాజుగా రాజ్యముచేసెను. చొక్కనాథుఁడు క్రీస్తుశకము ౧౬౬౦ వ సంవత్సరము మొదలుకొని ౧౬౮౨ వ సంవత్సరము వఱకును రాజ్యముచేసెను. కవి యీ ముద్దళగరినే రాజునుగా వర్ణించినను, ఆతని వర్ణనలోఁగల యీ క్రింది పద్యమునుబట్టియన్న యుండఁగానే యతఁడు రాజ్యభారము వహించినట్టు స్పష్టమగుచున్నది—

ఉ. అన్నయుఁ దమ్ములీకరణి నందము నొద్దికయై యశోరమల్
చెన్నువహింపరాము కృపచేఁదనుఁ జెందిన రాజ్యసంపద
భ్యున్నత భోగభాగ్యుఁడయి యుర్విని సర్వనృపాలకోటిలో
నెన్నికకెక్కె ముద్దళగిరీంద్రుఁడు తాను మహోన్నతస్థితిన్.

ఈ ముద్దళగరి ౧౬౭౬ వ సంవత్సరప్రాంతమునఁ దానే రాజ్యము నాక్రమించుకొని సంవత్సరకాలము స్వతంత్రముగాఁ దనపేరనే పాలనముచేసెను గాని యింతలో చొక్కనాథుఁడువచ్చి దేశము మరల స్వాధీనముచేసికొనెను. చొక్కనాథుఁడును, ముద్దళగరియు, మఱిముగ్గురును ౧౬౮౩ వ సంవత్సరము మొదలుకొని ౧౬౮౯ వ సంవత్సరమువఱకును రాజ్యముచేసి ప్రసిద్ధికెక్కిన తిరుమలనాయకుని కొమాళ్ళు.

ఇందుఁ దెలుపఁబడిన చరిత్రమునుబట్టి కవి యీ గ్రంథమును ౧౬౭౫ వ సంవత్సర ప్రాంతమునందు రచించినట్టు తెలియవచ్చుచున్నది. ఇతఁడు రుక్మిణీపరిణయమునుగూడ రచియించినట్టు చెప్పఁబడినదిగాని యీ పుస్తకము నాకు లభింపలేదు. "దక్షిణసింహాసనాధ్యక్ష తిరుమల క్షమాకాంత కరుణాకటాక్ష లక్షిత స్వచ్ఛముక్తాగుళుచ్ఛసితచ్ఛత్ర చామరకళాచికా కనకాందోళికా విరాజోపచార" యని యాశ్వాసాంత గద్యమునఁ జెప్పుకొనియుండుటచేతఁ గవి తిరుమలనాయకుని కాలమునందు సహితముండి ౧౬౫౦ వ సంవత్సరప్రాంతములనుండి కవిత్వమునందుఁ బ్రసిద్ధినొందియుండును. ఈ గద్యమునందే యితఁడు "శ్రీకాళహస్తీశ్వర చరణారవింద మిళిందాయమాన జ్ఞానప్రసూనాంబికాకృపాలంబ విజృంభమాణ సారసారస్వత సుధాతరంగ" యని చెప్పుకొనుటచే నితఁడు కాళహస్తినివాసుఁడయి మధురనాయకుల యాదరమువలన మధురసంస్థానముఁ జేరినట్టు కనఁబడుచున్నది. విజయవిలాసమువలెనే యిదియు శుద్ధద్రవిడదేశమునం జేయఁబడిన ప్రబంధము. ఇవిగాక యఱవదేశమునందుఁ జేయఁబడిన తెలుఁగు కావ్యము లింకను పెక్కులు గలవు. "వల్లకీవాదన ధురీణ వర్ణ గీతాది గాంధర్వ స్వర నవీనకల్పనాప్రవీణ" యనియు గద్యమునందు కవి వ్రాసికొన్నాఁడు. అందుచేత నితఁడు సాహిత్యమునందు మాత్రమేకాక సంగీతమునందును బ్రవీణుఁడని విశదమగుచున్నది. ఈ కవి యింటిపేరు లింగనమఖివారు; తండ్రిపేరు నాగనామాత్యుఁడు; తల్లిపేరు కామాక్ష్యంబ. ఈతని కవిత్వము ప్రౌఢమయినది. సత్యభామా సాంత్వనమునుండి కొన్నిపద్యముల నిందు దాహరించుచున్నాను—

ఉ. ఆపురమందుఁ గెంపు జిగియందవుఁ గోటపయోధికన్యకన్
 బ్రాపయితమ్మిపోలికను భాసిలెఁ గొమ్మలు తేకులట్లు చా
 లై పరఁగెం దదంతరగళన్నవమౌక్తికలీలనబ్ధి వీ
 చీపృథు శీకరమ్ములెగనైన్ హరినీసలుచల్లుకైవడిన్.

ఉ. తావులవెంబడింగదలి తార్కొనెఁ దేఁటులు తేఁటి తెక్కలం
 బోవక నాటెఁ బుప్పొడియుఁ బుప్పొడితోఁ దగెఁ బూవుసోనయా
 పూవులసోనతో మిగులఁ బొల్చెను గల్పతరు ప్రసూనమా
 ధ్వీవిసరంబు నావెనుకవీచెను జల్లని కమ్మతెమ్మెరల్.— ఆ. ౨.

ఉ. చూడక చూచినట్లు తమిసోలుచు సొక్కుచు మోహముంచి మా
 టాడక యాడినట్లు కలయంగమకించి మదింగణించి యీ
 చేడియ తోడిలోకమయి చింతిలి కార్యము నెంచకుండుటల్
 పాడియె తెల్పుమా యవితపాండవకాళియమౌళితాండవా.— ఆ. ౩.

శా. భాసిల్లెన్నిజసోదరేందు శుభగంభావక్రియావీక్షణో
ల్లాసోదార ముకుందదార కృతలీలాలాస్య సారస్య భృం
గీసంగీత తరంగితాబ్జరుచి భంగీజాతరంగోల్ల స
త్కాసారాబ్ధితరంగ జాలము శరత్కాలం బవేలంబుగన్.— ఆ. ౪.

సముఖ - వేంకట కృష్ణప్పనాయకుఁడు.

ఈ కవి యహల్యాసంక్రందనమను మూఁడాశ్వాసముల ప్రబంధమును రచించెను. ఇతఁడు శూద్రకులజుఁడు; సముఖమీనాక్షినాయకుని తనుజుఁడు. "శ్రీమత్పాండ్య మండలాధీశ్వర విజయరంగ చొక్కనాథ మహీనాథ కరుణాకటాక్ష సంపాదిత గజ తురంగమాందోళికా చ్ఛత్రచామరవిజయ ఢక్కాహళకాహళభూరిభేరీ బిరుదధ్వజప్రముఖ నిఖిలసంపత్పారంపరీసమేత" యని యాశ్వాసాంత గద్యమునందుఁ జెప్పుకొనుటచేత కవి మధురాధినాథుఁడయిన విజయరంగ చొక్కనాథుని కాలములోనున్నవాఁడగుట స్పష్టము. ఈ విజయరంగ చొక్కనాథుఁడు క్రీస్తుశకము ౧౭౦౪ వ సంవత్సరము మొదలుకొని ౧౭౩౧ వ సంవత్సరమువఱకును పాండ్యమండలాధీశ్వరుఁడుగానుండెను. కాఁబట్టి కవియు ౧౭౦౦ సంవత్సరప్రాంతములనుండి యున్నవాఁడే. ఇతఁడు జైమిని భారతమును వచనకావ్యమునుగా రచించిన ట్లహల్యాసంక్రందనములోని యీక్రింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది—

గీ. సముఖమీనాక్షి నృపగర్భ విమలజలధి। చంద్ర వేంకటకృష్ణేంద్ర శౌర్యసాంద్ర
మును పు జైమినిభారత మనఘవచన । కావ్య మొనరించినట్టి సత్కవివి కావె.

ఈకాలమునందే మంచి కవులచేత తెలుఁగున వచనకావ్యము లారంభింపఁబడినట్టు కనఁబడుచున్నదికాని యీ వచనకావ్య మిప్పుడు కానరాదు. తారాశశాంకమును రచించిన శేషము వేంకటపతి యీకవికాలమునందుఁడినవాఁడు. కవితాను "పురోహిత భృత్యామాత్య సామాజిక బంధువర్గంబులు కొలువం గూరుచుండి యుభయభాషా కవితా విశేషుండైన శేషము వేంకటపతి కవీంద్రుం డాప్తసఖుండుగానఁ బిలిపించి" నప్పుడతఁ డీక్రిందిపద్యమును జెప్పెనఁట—

చ. నలనాసత్యవసంతులం గెలుచు సౌందర్యంబు ధైర్యంబు దో
ర్బలముల్ స్వామి హితానువృత్తి దయయున్ ప్రౌఢత్వము న్విద్యయున్
వెలయన్ బాల్యమునందె నీవు మధురోర్వీనాథు మెప్పించవా
బళిరా వేంకటకృష్ణభూవరమణీ భాషాఫణిగ్రామణీ.

(సశేషము) కం. వీరేశలింగము.

భాస్కరవిలాసము. (౨౨౬-పుట శేషము)

నీమాంద్యముచేతనే నీవు వాటి నన్నింటినీ మించబెట్టినావు. వజ్రశుంఠ అని నీచే పిలుస్తూవచ్చిన కృష్ణమూర్తికి సహా నాలుగుపద్యములు చెప్పడములో నీ వోడిపోయినావు—" అని నాన్నగారు ఇంకను ఏమో అనఁబోవుచుండఁగా, "పద్యములు చెప్పడములో వాడికి నేనోడిపోలేదు. వాడి పద్యములకంటె యెందరో పండితులు చెప్పినారు. నేనాపద్యములను సాఫు వ్రాయడముమాత్రము కొంత ఆలస్యమయినది." అని అడ్డముచెప్పితిని.

నాన్నగారు:— అవును, అదే యిప్పుడు నేను కూడదంటూవున్న గుణము. నీవు చేయఁబోయే రీవావృత్తాంతగ్రంథము ఇప్పడీవుత్తరములో వ్రాసినదానికంటె శ్రేష్ఠముగా వుంటుందని చెప్పతావుగాఁబోలు.

నేను— అందుకు సందేహమేమి? తెలివితేటలు రచనానైపుణ్యమూ అటుండగా, మొదట యీదేశమువాడయి యిక్కడిస్థితీ ఆచారములూ బాగా యెరిగినవాడయి రీవాకువెళ్లి అక్కడిరాజు మన్ననపొంది అక్కడే స్థిరపడి ఆదేశముయొక్క స్థితిన్నీ ఆచారములున్ను సంపూర్ణముగా తెలుసుకునివున్న శాస్త్రిలుగారి పరిచయలాభము నాకొక్కడికే కలిగినదిగాని మాలో మరెవ్వరిక కలుగలేదు.

నాన్న— నీసూక్ష్మబుద్ధియెందుకు? నీరచనానైపుణ్యమెందుకు? నీశాస్త్రుర్లుగారి పరిచయమెందుకు? నీగ్రంథమిప్పటికి సిద్ధముకాలేదు. ఇంకెప్పటికీ సిద్ధముకాదు. ఒకవేళ అయినప్పటికీ సమయము మించినతరువాత అవుతుంది. మరెవ్వరిగ్రంథమో మహారాజులుంగారి యెదుట బడడమున్ను వారికావుద్యోగము కావడమున్ను జరుగుతుంది. భాస్కరా! యిన్నిమాటలెందుకు? నీవు బాగుపడవలెనంటే యీలాటి సమయము మళ్లీరాదు. ఇప్పడయినా నీ మామూలు కాలయాపనమానుకొని చురుకుగా పనిచేయగలవేమో చూడు.

నేను— తప్పకుండా రేపు ఆరంభిస్తాను.

అని యొట్టుపెట్టుకొని అన్నట్టే మఱునాఁడు పెట్టెతీసి కాగితపుముక్కలను జూచునప్పటికి పెట్టెలోని కెట్లో సముద్రమునీరు పడినందున అవి కొన్ని చెడెను. కొన్నింటిమీఁది యక్షరములు పెన్సిలుతో ప్రాఁత కాగితపుముక్కలమీఁద వ్రాయఁబడిన వగుటవలన స్ఫుటముగాఁ గనఁబడినవికావు. తక్కినవానిమీఁద వ్రాయఁబడిన యంశములు అప్పటి తొందరచేతను పొడియక్షరములుగా వ్రాయఁబడి యుండుటవలన వానిని మరల గ్రహించుట కష్టసాధ్యమయ్యెను. ఒక కాగితపుముక్కమీఁద, 'రీ-కో-వె-౧౮౦౦-పొ-౧౬౦౦-ప్ర-ఎ-౧౭-ము-౧౩' అని యుండెను. నేనెంత ధారణాశక్తిగలవాఁడనయినను నా యీప్రాఁత కర్థమేమో నాకు స్మరణకు

రాదయ్యెను. ఆ కాగితపుముక్క అక్కడఁ బడవేసి యిటునటు తిరిగితిని, మీఁదికిఁ జూచితిని, క్రిందికిఁ జూచితిని, బుఱ్ఱ బరకుకొంటిని. ఇట్లొకగడియసేపు ఆందోళన పడఁగా, "రీవాకోట వెడలుపు ౧౪౦౦ గజములు, పొడవు ౧౬౦౮ గజములు, ప్రహారిగోడయెత్తు ౧౨ గజములు, ఈకోట ౧౩ ముట్టడులాఁగెను" అని యాపొడి యక్షరముల యర్థము స్మరణకువచ్చెను. ఇట్లొక్కొక్కముక్క కెంతోసేపు చిక్కులు పడఁగాఁ గొన్నిమాత్రము తెలిసెను. ఆ తెలిసినవానిలోను గొన్ని కేవలము అక్కఱకు మాలినవని పాఱవేసితిని. మిగిలినవి మిక్కిలి స్వల్పసంఖ్యగలవయి యుండెను. వీనితో నేను రీవావృత్తాంతమంతయు నెట్లు వ్రాయఁగలనని కొంతసేపు విచారించితిని. కాని నాశైలిమహిమచేతను కల్పనా చాతుర్యముచేతను గ్రంథమందు వృత్తాంత లోపము కనఁబడకుండఁజేయ నిశ్చయించుకొంటిని.

ఈ నిశ్చయముతో గ్రంథారంభము చేసితినిగాని రాయవరములో నాయీఁడు స్నేహితులువచ్చి మాటలాడించుచును, వినోదముకొఱకుఁ దోటలకును పేటలకును దీసికొనిపోవుచును, నాపనికి అభ్యంతరములు కలిగించుచు వచ్చినందున లింగరాజు పాలెమువెళ్లి అక్కడ మామగారియింట నిరంతరాయముగా గ్రంథ పరిసమాప్తిచేయ నిశ్చయించుకొని నాన్నగారితోఁ జెప్పి యెండ చల్లఁబడినతరువాత బయలుదేరఁ దలఁచుకొని అట్టట్టే జాలముచేసి రాత్రి బయలుదేరి వెన్నెలలో ఆడుకొనుచుఁ బాడుకొనుచు జామురాత్రికి మామగారియింటికిఁ జేరితిని. అమ్మమ్మకును మామగారికిని అత్తగారికిని నా నమస్కారములును, వారి ప్రేమపూర్వకమయిన దీవనలును, అయినతర్వాత నా మఱఁదలు నాకుఁ గాళ్లుకడుగుకొనుటకు నీళ్ళుతెచ్చియిచ్చెను. నా భార్యయొక్కతె తప్ప తక్కినవారందఱును నాకుపచారగౌరవములు చేయుచుండఁగా అది సిగ్గువెనుకకును ప్రేమముందటికిని లాగుచుండఁగా నీవలకు రానులేక లోపలనుండనులేక తలుపు చాటున నిలువఁబడి తొంగిచూచుచుండెను. మొదటిసందడి కొంత యణఁగినతరువాత నాయవితర్కితపురాక యింటిలో మిక్కిలి కలకలము కలిగించెను. తుదకత్తగారు చాటున నిలువఁబడి నాకుఁ గొంత వినఁబడునట్లుగానే 'ఇంత తెలియకుండ ఇంత రాత్రివేళ వచ్చినాఁడేమిచేయుదును. ఇంటిలో కూరలులేవు. ఇప్పుడుపెరుగు దొరకదు.' అని యేమో గొణుగుచుండఁగా మామగారందుకొని, "ఓసీ! వట్టిమామనేకాకుండా మేమనుకూడా అయినప్పటికీ నాకు తాను దూరదేశానకు వెళ్ళుతూన్నాడని వారమున కొక ఉత్తరమయినా వ్రాస్తూండుమని యెంతో బతిమాలుకొన్నా ఒట్టుపెట్టుకొన్నట్టు ఒక్కముక్కయినా వ్రాయనివాఁడు ఈరోజున తానిక్కడకు వస్తానని ముందుగా మనకు తెలియజేయనందుకు వింతయెందుకు? ఇంక అతని భోజనానకా? ఇక్కడ

మనము ఉత్తరదేశభక్ష్యములు చేయలేముగాని మన ఆవకాయకును మజ్జిగనీళ్ళకును కొనవలేరుగదా.'' అని కటూక్తులాడ నారంభించెను. "అబ్బాయీ! నాలుగుబంతులు క్షేమసమాచారము వ్రాయడానకు తీరుబడిలేకపోయినదా?'' అని అత్తగారడిగెను. నేనును సిగ్గుచేత మొగమువంచుకొని, ఆయనయెడ భక్తిలోపముచేత నేను జాబు వ్రాయక పోలేదనియు, మొదట 'రేపు వ్రాసెదను, రేపు వ్రాసెదను' అని జాలము చేసిచేసి యిట్లు బహుదినములయినతరువాత 'ఇన్నాళ్లూరకుండి యిప్పుడేమి వ్రాయుట' నని సిగ్గుపడి యూరకుంటిననియు, ఇంకనేమేమో చెప్పితినిగాని నామాటలు వారికి తృప్తిని కలిగించినట్టు కనఁబడలేదు. ఇంతలో మఱఁదలువచ్చి "బావా! నాకూ అక్కయ్యకూ కాశీగాజులుతెచ్చిపెట్టావా?'యనియడిగెను. "అమ్మమ్మవచ్చిఅబ్బాయీ! భాస్కరా! నాకు గంగగిండి యేదిరా?" అనెను. "అమ్మా! నీవింత వెఱ్ఱిదానవేమి. మనమే జ్ఞాపకము రానప్పుడు మన గంగగిండ్లూ కాశీగాజులూ జ్ఞాపకమువస్తాయా?'' అని మామగారడిగెను. "మామయ్యా! ఇందులో నానేరములేదు. మనవాళ్లు చెప్పిన వస్తువులన్నీ నేను కొనితెస్తూన్నానుగాని అవి పెట్టినగంప ఒకనాడు ఓడ ఒరిగినందున సముద్రములో పడిపోయినది'' అని నేనంటిని. "కొన్నావు సరిగాని, భాస్కరా! అవి గంపలోపెట్టి ఓడతట్టుమీఁద నెందుకుంచినావూ? పెట్టెలలో భద్రముగా ఉంపించి నీగదిలో ఎందుకుంపించలేదు?'' అని మామగారడిగెను. ఈప్రశ్నముతో నాకంతకు ముందున్న దిట్టతనము పోయెను. కాశినుండి మేము బయలుదేరు నాఁటిసాయంకాలము వఱకును నేనావస్తువులు కొనుటకు జాలముచేసితినని యొప్పుకొనక తప్పదయ్యెను. ఎటుచూచినను ఒక్క నా భార్యతప్ప తక్కినవారందఱును నాకు ప్రతిపక్షులుగానే కనఁబడిరి. పాపము నాభార్యమాత్రము చెల్లెలినిబిలిచి, "మనకు కాశీగాజులెందుకే? చేతులను బెట్టుకొని మూణ్ణాళ్లకు ముక్కలుచేయడానకేకదా'' అని యూరకుండఁ బెట్టెను. అమ్మమ్మమాత్రము ముసలిదాననయినాను. ఇఁక తీర్థయాత్రలు చేయలేను. ముద్దులమనుమఁడవు కాశివెళ్లినావు, నాకు గంగాజలస్నానము లభించు ననుకొన్నానురా, అబ్బాయీ! అని లోపలకువెళ్లి, నాకు త్వరగా అన్నముపెట్టి గదులలో బల్లలు గింజలు మొదలయిన సామగ్రియంతయుఁ దీసి అప్పుడు బాగుచేయుటకు వేళలేదు. గనుక భోజనముల యింటిలో మాకు పక్కవేయుమనియుఁ దాను నడవలోఁ బరుండెద ననియు నా అత్తగారితోఁ జెప్పి తొందరపెట్టెను. నా జాగుచేసెడివాఁడుక అక్కడను నన్ను బాధింపక మానదయ్యెనని వగచుచు ఆకటూక్తులను తప్పించుకొని వెళ్లి రెండు మెతుకులను నోటవేసికొని యెంతవేగముగాఁ బడకింటికిఁ బోయి నాయందు త్రికరణ ములచేతను సంపూర్ణమయిన యనురాగమునే వహించియుండి మాసమావేశమునకు

మనస్సున నావలెనే తొందరపడుచున్న జనమును గలసికొనుటకువ్విళ్లూరుచున్న హృదయముగల నాకు నాఁటిసాయంకాల మాడఁబడిన మాటలలోనెల్లను ఆమ్మాట యొక్కటియే సంతోషమును బుట్టించెను. వెంటనే మడిగట్టుకొని విస్తరియొద్దకు వెళ్లితినిగాని, ఆ నిమిషమువఱకును వినఁబడుచుండిన వెగటుమాటలును ఉత్తరక్షణమున లభింపఁగలదని తెలియఁబడిన యిష్టజనసంగతియును నామనస్సునందుఁ గలిగించిన ఖేదమోదములు ఎదురుప్రక్కలనుండి వచ్చి కలసికొన్న బలముగల ప్రవాహములవలె సంక్షోభకారులగుటవలన నాకు కడుపునిండినట్టేయుండి తిండి తిన్నఁగా లోపలకుఁ బోలేదు. భోజనానంతరము, భోజనాలయింటిలోనే నాకు పక్క వేయవలసి యుండుటవలన, ఎంగిలియెత్తి పక్క వేయువఱకును మరల నప్పుడు పెద్దలతో సంభాషణము నెదుర్కొననొల్లక వీధిలోఁ దిరుగుచుంటిని. "అబ్బాయీ! వచ్చి పరుండు" మన్నమాట వినఁబడగానే వెళ్లి పరుంటినిగాని గడపలో అడుగు చప్పుడయినప్పుడెల్లను నిలోపమితో ఆవంకఁ దిరిగి చూచుచుంటిని. మఱి పదినిమిషములకు— నాకవి గడియలవలెఁ దోఁచెను— నాభార్య లోపలకువచ్చి మంచముప్రక్కను నిలుచఁబడెను.

* * * *

అన్యోన్యానురాగముగల చిర ప్రోషిత దంపతుల పునస్సమాగమము వారికెట్టి యానందమును బుట్టించునో యది యనుభవైక వేద్యముగాని మాటలకు లోఁబడదు గదా? కాని నాకీయానందము కొన్నిదినములయినను నిరంతరాయముగా ననుభవింప నల్లలేకపోయెను. మఱునాఁటి ప్రాతఃకాలమునకు తక్కినవారందఱును నాయెడఁ గలకదేరిన మనస్సులుగలవారయిరిగాని మామగారికిమాత్రము మునుపటి సంతుష్టి మరల వచ్చినట్టుగాని యెప్పటికయినను వచ్చునట్టుగాని కనఁబడలేదు. ఇది నా మనస్సును మిక్కిలి యొఱియఁజేసెను. పుత్త్రప్రాయముగా నన్నాదరించుచుండిన మేనమామయు మామయునయి నాయనయొక్క సంతుష్టదృష్టికి దూరమగుట తనంతనే చాలినంత దయనీ యావస్థ. ఈచింత నధికము చేయఁదగిన కారణము మఱియొకటియుఁగలిగెను.

నా మామగారికిఁ బుత్త్రసంతానము లేదు. ఆయనకూతుల నిద్దఱను మిక్కిలి ముద్దుతోఁ బెంచుచుండెను. మొదటనుండియు ఆయన తన యాస్తిని, నేను మేనల్లుఁడను గూడనయి యున్నందున, మా దంపతులకు రెండువంతు లీయవలయుననియుఁ, జిన్న కూతునకొకవంతీయవలయుననియు, సమస్తమునకు నన్నే పుత్త్రునిగా భావింపవలయుననియు, నిశ్చయించుకొనియుండెను. కాని నాఁటనుండియు ఆతలంపునకుఁ గొంత మార్పు కలుగనారంభించినట్టు కనఁబడెను. ఆయనకు ప్రేమ లేకపోలేదు. అది కోపమిళితముసుగాదు. అయినను, నన్నెన్నటికిని బాగుపడనీయనంత సంపూర్ణముగాఁ

జరయతాగుణము నన్నాశ్రయించియుండెనని ఆయన నిశ్చయముగాఁ దలఁచెను. ఆయన కట్టి యభిప్రాయము కలిగెనని నేనును దెలిసికొంటిని గాని దానిని బోగొట్టుటకు నా పాడిమాటలు రవ్వంతయైనను సఫలములు కావయ్యెను. సరిగదా, క్రమక్రమముగా ఆయనకా యభిప్రాయము మఱింత దృఢపడినట్లు కనఁబడెను. తుదకొకనాఁటి రాత్రి యాయన, భార్యతో మాటాడుచు, 'ఓసీ! భాస్కరుఁడు మొదట మనకుఁ గలిగించిన యాశల నన్నిటిని ఇటీవల తన ప్రవర్తనమువలన మరలఁ జెడఁగొట్టినాఁడు. వాఁడు తాను సుఖపడనేరనివాఁడును ఇతరులను సుఖపెట్టలేనివాఁడును అని నాకు నిశ్చయముగాఁ దోఁచుచున్నది. సద్గుణములు వానియందు లేకపోలేదు. కాని యెంత ముఖ్యమయినవని యయినను 'ఱేపు, ఱేపని తుదకు సమయము దాటిపోవువఱకును చేయక నిల్పియుంచెడి దురభ్యాసము గట్టిగా వేళ్ళుపాఱి సర్వాతిశాయియయి వానియందు వ్యాపించి తక్కిన గుణములను దలయెత్తకుండ నణఁచివేయుచున్నది. వీఁడు మనకుఁ బుత్త్రప్రాయుఁడయి మన సంరక్షణము చేయునన్న యాశ యిఁక మనము విడువవలసినదే. ఇప్పుడు మనము తగినపిల్లనిఁ జూచుకొని పుత్త్రస్వీకారము చేసికొనుట మంచిదని తోఁచుచున్నది.' అను నర్థమిచ్చెడి మాటలనఁగా అవి నేనాకస్మికముగా ఆచేరువనుండుట సంభవించినందున నా చెవినిబడెను. నాలుగు పంక్తుల జాబొకటి వ్రాయుటకు అశ్రద్ధచేసినందువలనఁగదా యింత ముప్పువచ్చెనని అప్పుడు నేనుపడిన ఖేదమునకు మేరలేదు.

ఆయన కొకనాఁటికొకనాఁడు నాయందు విముఖతయే హెచ్చుచుండెను గాని నేను మాటలవలనను చర్యలవలనను ఎంతప్రయత్నము చేసినను ఆయన యభిప్రాయము మాఱదయ్యెను. అయినను నేనుమాత్రము విసిగి పరాఙ్ముఖుఁడనయి యూరకుండక ఆయనకు మరల నాయందు సదభిప్రాయము కలిగించుటకు శక్తికొలఁదిని సర్వప్రయత్నములును జేయుచునేయుంటిని. ఆయన మనస్సు లేశమును జలింపలేదు. అయినను నా ప్రయత్నములు మఱియొకచోటఁ గొంత పనిచేసెను. అత్తగారు ఒకమాసము నాఁటికి సంపూర్ణముగా నాపక్షమున నిల్చెను. నావిషయమున నట్టి దురభిప్రాయమును మామగారు తొందరపడి యేర్పఱుచుకొనెనుగాని అది న్యాయమయినది కాదని ఆమె మరలింపఁ జూచ్చెను. 'ఓసీ! నీవు వేయిచెప్పు, లక్ష చెప్పు. భాస్కరుఁడు తన దురభ్యాసమువల్ల తాను సుఖపడలేఁడు. ఇతరులను సుఖపెట్టలేఁడు. అని ఆయన యెప్పుడును ఒక్కటియే యుత్తరమిచ్చుచుండెను. అయినను అత్తగారుమాత్రము ఆ ప్రస్తావము వచ్చినప్పుడెల్లను నాకనుకూలములయిన మాటలే యాడుచుండెను. ఆమె మాటలు విని విని తుదకొకనాఁడు, 'భాస్కరునివిషయమున నా యభిప్రాయమును మార్చుకొనుటకు

పనిలేదుగాని, పెంపకను నీకిష్టముకానియెడ నేనేమియుఁజేయలేను. బిడ్డను పెంచవలసిన భారము నీపయినిగదా యుండును.' అనెను. అప్పటితో పెంపకపు భయము పోయెను. నేను యింటికివెళ్లితిని. నా రీవావృత్తాంతమున నొక్కపత్రమయినను వ్రాసియుండలేదని మీరే యూహింపవచ్చును. మనస్సితరచింతలలో మునఁగియున్నప్పుడు గ్రంథరచనమెట్లుసాగును.

నేనింటికి వచ్చునప్పటికి నాన్నగారు విజయనగరమునుండి యప్పుడే వచ్చిన జాబును చదువుకొని నామీఁద విసరిపడవేసెను. అందు, వేంకటపతిరాజుగారు వ్రాసిన రీవావృత్తాంతమును శ్రీమహారాజులుంగారు చిత్తగించి మెచ్చి యాయనకుఁ దమ సంస్థానమున కార్యనిర్వాహకపదమును దయచేసిరి, యని యుండెను. అదిచూడఁగానే నాగుండె జల్లుమనెను. మొగమెత్తి నాన్నగారివైపు చూడఁజాలనయితిని. నాఁడు మొదలు నాన్నగారు నాతోనేకాక యెవ్వరితోను ఆయన వాడుకప్రకారముగా సోల్లాసముగా మాటలాడలేదు. ఆయనకు దుర్భరాని మనోవ్యాధిపట్టుకొని గట్టిగాఁ బీడింపసాగెను. శరీరమును క్రమక్రమముగా నస్వస్థముకా నారంభించెను. ఇంతలో మునసబుకోర్టు రాయవరమునుండి యెలమంచిలికి మార్చిరి. అక్కడి నీరును గాలియు ఆయనకుఁ బడనందున ఆయన శరీరస్థితి మఱింతచెడెను. ఆయన కోర్టుపని తిన్నఁగాఁ జూడలేక నాకు అది క్రమక్రమముగా నేర్పి ముఖ్యాలికపని నాచేతనేచేయించుచుండెను.

ఇట్లు ప్లీడరువద్ద సామాన్యలేఖకుఁడు చేయఁదగినపని చేయుచు అనామకుఁడుగాఁబడియుండుట నాకెంతమాత్రమును దగిన యుద్యోగము కాదని తఱచుగాఁ దోఁచుచువచ్చెను. దీనికిఁదోడు నన్ను మునసబుగారి దయకుఁ బాత్రునిజేయవలయునని తలఁచి నాన్నగారు నన్ను దినదినమును వారి దర్శనమునకుఁ గొనిపోవుచుండెను. అక్కడ మునసబుగారి మదాంధతయు, ప్లీడర్లు, గుమాస్తాలు, మొదలగువారి మాటలయందును చేఁతలయందును గనఁబడెడి పరమదైన్యమును జూడఁగా నాకు వెఱ్ఱియెత్తినట్టగుచుండెను. ఇట్లు దినదినమును ఈ నాటకమునందు బల్లని సామాజికుఁడనగుచుండిన నన్నొకనాఁడు, అంతవఱకు నెన్నఁడును నాపయికి దృష్టిప్రసారమేఁ జేయని మునసబుగారు కటాక్షపూర్వకముగా, నాఁటనుండి నిత్యమును సాయంప్రాతఃకాలములయందు 'దమపిల్లలకు ఇంగ్లీషును హిందుస్థానియు నేర్పుమ' ని గడ్డముదువ్వుకొనుచు గంభీరస్వరముతో చిన్నఁగాగాని హిందుస్థానితో నాజ్ఞాపించెను. అంతకుమునుపే రవిలి మండుచుండిన నాకోపాగ్నికిది యాజ్యధారయయ్యెను. నాముఖముగసిన కందగడ్డవలె నెఱ్ఱఁబడెను. దేహమునిండఁ జెమటపట్టెను. నోటమాటరాలేదు. నాన్నగారు వెంటనే చిత్తము. ఆలాగే చేయున' ని యుత్తరము చెప్పి నన్నురక్షించెను. ఈ నాస్థితియంతయు

నాకతి దుస్సహమైయుండెను. ఏ మహారాజులుంగారి సభయందో ఆస్థానకవినో మంత్రినో అయియుండునని ఆశపడిన నేను ఒక దూదేకుల సాహెబుపిల్లల కింటివద్ద మొదటిపాఠపుస్తకములు నేర్పుచుండుట కెట్లు సహింతును? అయినను, నాన్నగారి మనోవ్యాధికిని కొంతవఱకు శరీరవ్యాధికిని నేనే కారణమని తెలిసినవాఁడనగుటవలన ఆయన మనస్సునకు మఱింతవేదన కలిగింప నొల్లనివాఁడనయి ఎంతటి యవజ్ఞకయి నను సహించితిని.

నా దుర్దశకు మనస్సునమాత్రము దుఃఖపడుచు ప్రతిదినమును నా వెట్టికొలువు నేను కొలుచుకొని వచ్చుచుంటిని. నాన్నగారికి నానాఁటికి జబ్బు హెచ్చుచుండెను. ఎట్టి మందు మ్రింగినను ఎంతకఠినపథ్యము చేసినను తగ్గుట కనఁబడలేదు ఇందువలన నాన్నగారు కాకితములమీఁద సంతకములు చేయుటకును బల్లకిలోఁ గూర్చుండి కోర్టుకు వచ్చి అక్కడ పేరునకుమాత్రము గూర్చుండుటకును శక్తి కలిగియుండెను. మునసబుగారు మాయందు దయచేసి కోర్టులో నాన్నగారు చెప్పవలసిన మాటలు నేను చెప్పుచుండుట కంగీకరించెను. తఱచుగా, కోర్టులో దాఖలు చేయవలసిన కాకితములు పని తొందరచేత 'రేపు' దాఖలుచేయవచ్చునని మఱునాఁటికి నిలిపియుంచఁ జూచుచుంటిఁ గాని నాన్నగారి విషయమునమాత్రము దయమాలి నన్నెంతశ్రమకయినను పాలుపఱిచి యేనాఁటిపని ఆనాఁడే చేయించుచువచ్చెను. అంతకుమును పెన్నఁడును శ్రద్ధ గలిగి యేకదీక్షతోఁ బనిచేయుట కలవాటులేనివాఁడ నగుటచేత నట్టిబ్రతుకు నాకు దుస్సహముగాఁ గనఁబడుచువచ్చెను. కాని దినదినమును వృద్ధియగుచున్న వ్యాధిచేతఁ బీడింపఁబడుచుండిన నాన్నగారి ముఖము చూడఁగానే నాకెంతకష్టమయినను ఆయన మాటచొప్పునఁ జేయవలయుననియే బుద్ధిపుట్టుచువచ్చెను.

ఈ నాపూనికి నాప్రయత్నమువలనఁ గలిగినది కాకున్నను దానిపని యదిచేసెను. కొన్నిదినములలో నాకు ప్లీడరుపని బహుభాగము తెలిసెను. అప్పటప్పటికిఁ బ్రస్తుతములయిన రాజశాసనములును ధర్మశాస్త్రములును కోర్టులోఁ జూపవలసివచ్చుచుండుట వలన వాదమందు ప్రాగల్భ్యము కనఁబఱుపవలయునన్న యాశతోఁ దీరుబడియయినప్పుడెల్లను ఆ పుస్తకములను జదువుచు సాధారణుఁడయిన ప్లీడరుకుఁ జాలినంతవఱకవి నేర్చితిని. మొత్తముమీఁద నాపని నాన్నగారికిని మునసబుగారికినిగూడ తృప్తికరముగా నుండుచువచ్చెను.

ఇంతట నాకొక యవితర్కితలాభము కలిగెను. అప్పటి మా మునసబుగారు దూదేకుల కులమువారు. ఆయనతండ్రి యొక క్రీస్తుమతబోధకుఁడయిన యాంగ్లేయుని యొద్ద గుఱ్ఱమును గాయుచుండెడివాఁడు. ఆయాంగ్లేయునికొడుకు మొదట సీమలో

కవి నెంబెడు సివిలు సర్వీసుపరీక్షయందుదేరి యీదేశమునకువచ్చి కొన్నిసంవత్సరములలో జిల్లాజడ్జియయ్యెను. అప్పటికి మా మునసబుగారు పూర్వోక్త మతబోధకుని దయవలన ఇంగ్లీషు నేర్చుకొని సామాన్యపరీక్షయందు దేరియుండెను. అంతట దయాళువయిన యా మతబోధకుఁడు తన కొడుకుతోఁ జెప్పి కన్నంసాహెబుకు- ఇది మా మునసబు పేరు- జిల్లాకోర్టులో నొకపని యిప్పించెను. కన్నంసాహెబును శ్రద్ధచేసి ఆదినములలో మునసబగుటకుఁ గావలసిన పరీక్షయందుఁ దేరెను. అప్పటి కాతనికి పనియిచ్చినదొర చెన్నపురి హైకోర్టులో జడ్జియయ్యెను. కాఁబట్టి కన్నంసాహెబు వెంటనే మునసబయ్యెను. కాని మునసబయినప్పటినుండియు ఆయనకు సయ్యదు కులమువాఁ డనిపించుకొనవలయునని కోరికగలిగెను. అంతకుమునుపు గడ్డముగొరిగించుకొనుచుండినను తరువాత గడ్డము పెంచెను. అంతకుమునుపు పంచెలుకట్టుకొనుచుండినను తరువాత ఇజారులు తొడుగనారంభించెను. హిందుస్థానిమాటలాడుటయుఁ గొంచెము నేర్చెను. తన్ను వట్టి కన్నంసాహెబుగారని పిలిచినవారికంటె సయదు కన్నానసాహెబుగారని పిలిచినవారు ఆయనకు ఇష్టతరులయి యుంచుండిరి. ఆయనయొక్క యీ దౌర్బల్యమువలన లాభము పొందఁదలఁచి కొందఱు ఆయనకు ప్రియమగునట్లుపిలుచుచు ఆయన ఉత్తమకులమందుఁ బుట్టిన మహమ్మదీయుఁడను నభిప్రాయమిచ్చినట్లు మాటలాడుచు ఆయన దయను సంపాదించిరి. మునసబుగారిదయ తమమీఁద జాలినంతవఱకు స్థిరపడిన తరువాత వారు తమకుఁ ప్లీడరుపట్టాలను ఇప్పించినయెడల వారికుటుంబముల నన్నిటిని పోషించిన మహాపుణ్యము లభించుననియు ఆయనకీర్తి ఆచంద్రతారకముగా నుండుననియు నైపుణ్యముతో దైన్యము తోఁచునట్లు మొఱ్ఱపెట్టిరి. మునసబుగారును మిక్కిలి యాశ్రితవాత్సల్యముగలవాఁ డగుటవలన వారికోరిక చెల్లించెదనని సెలవిచ్చెను. ఆయన చిరకాలమునుండి దేవప్రీతిగా మసీదొకటి మహమ్మదీయుల దేవారాధనము కొఱకుఁ గట్టింపవలయునని యెంచియుండెను. కాని అది ద్రవ్యసాధ్యమగుటవలన నప్పటివఱకును నెఱవేఱదయ్యెను. ఆయన బుద్ధిమంతుఁడుగనుక ఇప్పుడు ఆశ్రితపోషణమును ఆశ్రయ తోషణమును ఒక్కకార్యముతోనే సాధించి ఒక సంస్కృతకవి చెప్పినట్లు ఒకపనినే రెండుప్రయోజనములను నెఱవేఱుచుదానినిగాఁ జేయఁ బ్రయత్నించెను. మసీదుకొఱకు చందాజాబితా నొకదానినిబెట్టి క్రొత్తగా ప్లీడరుపట్టాలను గోరినవారి యొద్దకుఁబంపెను. వారందఱు హిందువులే యయినను తలకొక రెండేసివందలచొప్పున పఁదొమ్మండ్రు చందా వేసిరి. నాన్నగారు నా పేరున కెదురుగా నాలుగువందలువేసెను. అంతకుమునుపే నాన్నగారి ప్రియవచనములచేతను నాసేవచేతను సంప్రీతుఁడయిన ఆయన కీ యినుమడిచందా మాకుటుంబమందు మఱింత యాదరముకలుగునట్లుచేసెను.

324 (సశేషము) బులుసు-పాపయ్యశాస్త్రి.

రామచంద్రవిజయము. (౨౮౫-పుట శేషము)

రాజగోపాల మాటలనమ్మి, వెంకటరత్నమునందు నిందారోపణ చేసినందు లకు నొచ్చుకొనుచు, రాత్రినంతయుఁ గడపెనుగాని, యాపని చేసినవాఁడు మన వెంకట రత్నమే తప్ప మఱొకరు కారు. గోపాలముంగరమును మీఁదుకట్టి జ్యోతిష్కులు వచ్చి నపుడెల్ల రామచంద్రుని నక్షత్రమును జెప్పి యతనికాదినములయందు మారకమున్న దేమోయని యడుగుచు, నిది నీచమైన ఘనమని యెంచక సమస్తవిధములయిన యుప చారములఁగూడఁ జేయుచుండెను. అహాహా! స్నేహమెట్టిదో యోచింపుఁడు. ఇది జరగిన నాలుగుదినములకు రామచంద్రుని పినతండ్రి జగన్నాథ మమలాపురమునకేదో పనిమీఁదవచ్చి వెంకటరత్నముతో మాటలాడుచు, తన యన్నకొమారుఁడు శరభరాజు గారియింట నున్నాఁడనియు, ప్రాణముమీఁదికి వచ్చినదనియు విని యిట్లనియెను. "వెంకటరత్నముగారూ! వాఁడు మా యన్నకొడుకని చెప్పుకొనుటకు సిగ్గుగానున్నది. నియోగులయింటఁబుట్టి సాటివారియింట పొట్టకూటికుండి మా కవమానముఁ దెచ్చి నాఁడు. వీఁడు పుట్టకపోయినను బ్రతికిపోదుము." అనిచెప్పి వెళ్ళిపోవుచుండగా వెంకటరత్నమాఁతనుకూడ రామచంద్రుని ప్రవర్తనావళిలో తన యభిప్రాయముతో నేకీభవించినందులకు సంతసించుచు "మీ పిల్లవానికి జబ్బుగానున్నది. చూచిపొండి" అని చెప్పెను. జగన్నాథను గామాటవిని "వానికేమి భయములేదు. వాఁడు మన వంటివారి నెందరినో కడతేర్చిగాని పోఁడు" అనిచెప్పి పశువులసాలలోనికిఁ బోయి రామచంద్రునియెదుట నిలిచెను. అతనిని చూడఁగానే రామచంద్రుఁడను కన్నులనుండి గిఱ్ఱున నీళ్లుతిరుగ,మాటరాక, ప్రక్కమీఁద పినతండ్రిని కూర్చుండుమని సంజ్ఞఁజేసియతఁడు కూర్చున్నపిమ్మట నాతని మెడమీఁద చేతులువేసికొని కౌగిలించుకొనియిట్లనియెను.

రామ—"బాబూ! వచ్చినావా? నిన్నుచూడఁగనే మా బాబయ్యను మాయమ్మను చూచినట్లు పంచప్రాణములు లేచివచ్చినవి. నాకు రోగము కుదిరినదాక నాలుగు దినములు నీవిక్కడనుండుము. నిన్నుచూడఁగనే నా రోగము సగము కుదిరినది" అని చెప్పిన రామచంద్రునిమాట లతని గాతిగించెను ఛేదింపలేకున్నను సమీపమునున్న వారందఱికి జాలిని బుట్టించెను. అంతట జగన్నాథమిట్లు చెప్పెను.

జగ—"నాకుండుటకు తీరుబడిలేదు ఇంకొకమాఱు వచ్చెయుండెదను. నీకు వారే తల్లి, తండ్రి, నేను పోవుచున్నాను" అనిచెప్పి వెళ్లిపోయెను. రోగము కొంచెము తిరుగు మొగమునకు రాఁగానే శరభరాజుగారు రామచంద్రుని మంచమును లోపలఁ బెట్టించిరి. రామచంద్రునకు క్రమక్రమముగా నన్నియు హితమై, నల్లరక్తము పట్టి బలము చేరనారంభించెను. అతఁడు పూర్ణదార్ఢ్యవంతుఁ డగునప్పటికి రెండుమాసములయ్యెను. ఆరోగ్యస్నానముఁ జేసినతరువాత రామచంద్రుఁడు యథాప్రకారముగా పాఠశాలకుఁ

బోయి చదువుకొన నారంభించెను. ఇప్పటికి లక్ష్మీసహస్రమును, నైషధమును, ముగించి యలంకారశాస్త్రముఁ జదువఁదలంచి కువలయానంద మారంభించెను. కావ్యములయందే గాక వేదమునందుఁగూడ పరిశ్రమఁ జేయఁదలంచి విశ్వనాథశాస్త్రులవారు చతుర్వేదవేత్తలు గనుక రామచంద్రుఁడాయనదగ్గఱ నమక చమకము లారంభించెను. ఈసంగతి వెంకటరత్నమునకుఁ దెలిసి యొకనాఁడు ప్రసంగవశమున నతఁడీప్రకారముగా మాటలాడ నారంభించెను.

వెంక— ఏమోయి! నీవుకూడ నమకచకములు చెప్పుకొనుచున్నావా యేమి?

రామ— ఆ. మొన్న విదియనాఁ డారంభముఁ జేసినాను.

వెంక— సరిసరి. బాగుగాచేసినావు. కొంచెము పెద్దవాఁడవున్నావుగదా, మాతో నాలోచన చేయఁగూడదా? మన కేమిటి వేదమేమిటి? అది బ్రాహ్మణులకుఁ జెల్లినది. మన నియోగులకుఁ దగదు.

రామ— నియోగులుమాత్రము బ్రాహ్మణులుగారా? మనము వేదములు చదువుకొనఁగూడదని యెక్కడనున్నది? అందఱము బ్రాహ్మణులమే.

వెంక— నీకు తెలియను తెలియదు. ఒకరుచెప్పినది విననువినవు పాత్తరలు పట్టి సంభావనకు వెళ్ళువారు బ్రాహ్మణులు— మనము కరణాలము, బ్రాహ్మణులమందుమా? కుఱ్ఱవాఁడవు. నీవిటువంటి తెలివి తక్కువమాట లాడఁబోకు. మనవాండ్రు విన్న తప్పుపట్టుకొందురు.

రామ—నియోగులకు వైదికులకు వేదోక్తకర్మ సమానమేగదా? ఆచారభేదములే గాని శాస్త్రభేదమేమున్నది?

వెంక— మీసములఁ బెంచుకొని లౌక్య వ్యవహారములు చేయుచు, వ్రాతకోతలు చేతనైనవారు నియోగులు. మన కేమి మహారాజులము. మనయిండ్లలో పురోహితులుగా నుండి ప్రొద్దున స్నానముఁజేసి బిళ్ళగోచులను పెట్టుకొనవలసినవాండ్రును, నిత్యకర్మలు చేయవలసినవాండ్రును బ్రాహ్మణులు. వారి మంత్రములు మనము నేర్చుకొనఁగూడదు. ఇంతేగాక నియోగులకు స్వరమురాదు. అపస్వరము నెత్తి నణచును.

రామ— వైదికులనియా బ్రాహ్మణులకర్థము? వేదమును జదువుకొన్నమాత్రము చేత మన నియోగమునకు భంగములేదు. మీసము లెవ్వరును బెంచఁగూడదు. మనము పెంచవచ్చునని ధర్మశాస్త్రములో లేదు.

వెంక— నీదగ్గర నేనీసంగతిఁ జెప్పినపక్షమున నీవు నమ్మవు. నీకు మనవాళ్ళ సంప్రదాయములు తెలియవు. మఱి యెవరినైన నడుగు. తద్దినపుమంత్రములు చదువుకోవలెనని దిక్కుమాలినబుద్ధి పుట్టినదేమి? ఇంక దేవతార్చన మంత్రములుకూడ

నేర్చుకో. మనచేతికిందబ్రతుకు వైదికులకును, మనకును సాపత్యమా? నీయిష్టము
వింటేవిను; లేకపోయినమాను. నీక్షేమముకొఱకే చెప్పినాను.

అని బ్రాహ్మణులకర్థము వేదాది విద్యాభ్యాసము చేయువారనియు, నియోగులను
బ్రాహ్మణులనఁగూడదనియు, మూర్ఖమైన యభిప్రాయముతోనున్న వెంకటరత్నము
యొక్క మనసునకు వాదమూలమున యథార్థస్థితి తెలుపవలెనని రామచంద్రుఁడు
ప్రయత్నము చేసినాఁడు, గాని, బుద్ధిహీనులలో చక్రవర్తియగు వెంకటరత్నము
ముందట నితని వాదము పనికిరాదయ్యెను. ఇప్పటికిని ననేక నియోగులు తమ్మెవ్వరైన
బ్రాహ్మణులన్నప్పుడు, కరణము లననందులకు కోపించి యది నిందాస్పదమని యెంచి,
వారితో కయ్యమునకు డీకొందురు. అంతేగాక యాచారసంపత్తిలేని, నియోగుల విష
యమై మాటలాడుచు, వైదికులు "వారికేమి నియోగప్రభువులు! ఈ మంత్రములు
వారికెందుకు" అని చెప్పుచుందురు. సాహిత్యమునకుఁ దోడు సంగీతమును, వానికిఁ
దోడు వేదమును, నాతఁడు నేర్చుకొనుచుండెను. ఇట్లుండఁ గొన్నాళ్ళకు శరభరాజు
గారి రెండవకుమారుఁడగు నరసింహమునకు నక్షరాభ్యాసముఁజేసి చదువవేసిరి.
ఆ దినమున గ్రామమునందందఱిని భోజనమునకు పిలిచిరి. ఆ దినమున వెంకటరత్నము
గారి సొంతమేళమే యక్కడ గానవినోదమును జరిగించినది; గనుక నాయన
యానందము మితము నెఱుఁగకుండెను. అక్షరాభ్యాసమైనవెనుక నాగ్రామమందున్న
తెనుగుబడి కతనినిఁ బంపి యలవాటయినదాక పిల్లవానితోఁగూడ రామచంద్రుని
వెళ్లుమని శరభరాజుగారు పంపుచువచ్చిరి. ఆ గ్రామమునందదితప్ప వేఱు పాఠశాలలు
లేవు. రమారమి డెబ్బదిసంవత్సరముల వయస్సుగల యాబడిపంతులు, పూర్వకాలము
పెద్దాపురపు సత్రమునందు పద్దులువ్రాయుటకుగుదిరి, యక్కడ దొంగలెక్కలువ్రాసి
నందులకు తఱుమబడి, పిమ్మట ముక్తేశ్వర గ్రామమునం దొకరియింట దేవతార్చన
బ్రాహ్మణుడుగాఁ బ్రవేశించి, అక్కడయొకముండనుంచుకొన్నందులకై వారుపొమ్మనగా
పిమ్మట పలివెలగ్రామమువెళ్లి యక్కడ జనులకుపకారముఁజేయుటకు వైద్యము నారం
భించెను. ఆయూరిప్రజలట్టి మహానుభావుడు వైద్యము చేయుచుండగా నది వినియోగ
పఱచుకొనజాలక యెవరు నతనియొద్దమందు పుచ్చుకొననందున వారందఱిమీఁద కోపము
వచ్చి చెప్పకుండగ నాగ్రామమువదలి యమలాపురమువచ్చి వృత్తులన్నిటిలో సౌఖ్య
కరమైనది యుపాధ్యాయత్వమేయని బాలురను బాగుచేయుటకతడు, బడియొకటి
పెట్టెను. అమలాపురమందా బడి కరణముగారి వీధియరుగులమీద నుంచబడెను. బడి
స్థాపించబడినప్పు డందుజేరినవారు మఱిసంవత్సరమునకుగూడ నాపుస్తకమునే చదువు
చుండిరి. చదువుచెప్పెడు దినములు తక్కువయు, సెలవుదినము లెక్కువగనుండెను.

పిల్లలాటవిడుపు డబ్బులెన్నిపర్యాయములు తెత్తురో యన్ని సెలవులుండునుగనుక, సెలవుల నిర్ణయము డబ్బులబట్టిగాని పండుగులనుఁబట్టిగాదు. రామచంద్రుఁడొకనాఁడు నరసింహమును దీసికొని బడికిఁబోయెను. ఆ పాఠశాల యమలోకమును, చదువవచ్చిన బాలురు నరకమనుభవింపవచ్చిన పాపకర్ములును, పంతులొక యమధర్మరాజుగా నుండెను. రామచంద్రుఁడు నరసింహమును దీసికొనివెళ్లి కూర్చుండగానే కొందఱు బాలురు వీపులమీఁద చదరలువేసికొని, కర్ర పలకలను, జొన్నకలములను, తాటి యాకు పుస్తకములను, గంటములను, బట్టుకొని, కొందఱు కోణములను గట్టుకొనియు, కొందఱు లాగుల దొడుగుకొనియు, కొందఱుమీఁద రుమాళ్ళు వేసికొనియు బడికివచ్చి చదరలు క్రిందపఱచుకొని కూర్చుండిరి. ఏడెనిమిది చింతబరికెలను రెండుప్రక్కలఁ బెట్టుకొని, యొక నున్నని బొబ్బిలి పొడుము కాయ నెడమచేతనుంచుకొని, వార్ధకదశ చేత రక్తమాంసహీనమగు తనశరీర మెముకలపోగువలె చూచినవారికి భయము కలుగ జేయుచుండ, కేక నేసైన విన్నపుడులికిపడి లేచుచు పంతులొక స్తంభమునకు జేర్లబడి యొక చిరుగు గోనుగుడ్డమీఁద కూర్చుని, కునికిపాట్లుబడుచుండెను. కొందఱు నేలమీఁద త్రవ్విన గుంట ఓనమాలను దిద్దుచుండిరి. పంతులు బాలరామాయణమునందొక శ్లోక మును చెప్పగా నది బాలురకు నోటబట్టనందున మహాకోపమువచ్చి యతడు శ్లోకములో నున్న యక్షరమునకొకదెబ్బచొప్పున కొట్టి పిల్లల వీపుమీద చింతాకంతయెడమయినను లేకుండ దెబ్బలతోనింపి, దానితో తృప్తిబొందక కొందఱిని గోడకుర్చీలువేయించి, మరికొందఱాటవిడుపులు డబ్బులుతేనందుకు మొట్టికాయలతోను, చెంపకాయలతోను, తొడపాశములతోను, వారిని చేతనైనంత శిక్షజేసి, చెయ్యి నొప్పిపెట్టినతరువాత నెండలో నిలువఁబెట్టి, కొంతసేపు కొందఱిని నూరుగుంజీలుదీయించి విసికి యూర కుండెను. ఇంతలో నొక పెద్దధ్వని వారందఱకు వినఁబడెను. అపుడు నలుగురుపిల్ల లొకపిల్లవానిని కాళ్లిద్దరును చేతులిద్దరునుపట్టి తీసికొనివచ్చుచుండిరి. ఆబాలుడుకాళ్లతో తన్నుచు, చేతులకందినవారినిరక్కుచు, నోటికి దొరకినవారిని కఱచుచు, మధ్యమధ్య "అమ్మో! నాయనో! చచ్చినానురో. వద్దురా" యని యెలుగెత్తియేడ్చుచు దండములు పెట్టుచు చూచినవారి కందఱకును మహా విస్మయమునుఁ గలిగించుచుండెను. అతడు బడికిరానందున పంతులవారు పంపిన పిల్లలతనిని మోసుకొని వచ్చుచుండిరి. గ్రామ దేవతగుడికి తీసుకొనిపోబడు మేకపిల్లవలెనే యాబాలుడు యమకింకరులవంటి యా నలుగురు పిల్లలచేత పంతులవారియెదుట నిలువఁబెట్టఁబడఁగా నతడు కోదండము దీయించుమని యాజ్ఞాపించెను. వెంటనే యా నలుగురును యిదివఱకే యొకదూలము నకు వేయబడిన జనపనారత్రాడుదగ్గర కతనినిఁదీసుకొనిపోయి, నరహత్యఁజేసినవారిని

నురి స్తంభము నెక్కించునట్లు త్రాడునుపట్టుకొనునట్లుజేసి, క్రింద గింటములఁ బాలపెట్టి తాటియాకుల మంటవేసి కాళ్ళు క్రిందఁబెట్టనుండజేసిరి. అలోపుగా పంతులవారు బెత్తమును పుచ్చుకొని చేయవలసిన పనినంతయుజేసి, నరసింహావతారమువలె శాంతనుండక, బడిలోనున్న బాలురనందఱిని, పక్షపాతములేకుండ చావఁగొట్టెను. అందులో నొక పిల్లవాఁడు "అయ్యా! నేనల్లరిజేయకుండఁ గూర్చున్నాను. నన్నెందుకు కొట్టినారండీ" యని యడుగగా పంతులు "వెధవా! అనక నీవుమాత్ర మల్లరిచేయవా? అప్పుడు నీకోసరమింకొకపర్యాయము పనిచేయుటకొని యెవరురాగలరు? అందుకని పనిలోపని యిప్పుడేగొట్టినాను" అని మఱలగొట్టెను. ఈచిత్రవధ జరుగుటచే బాలురందరొకమాటింటిమీది పెంకులెగిరిపోవునట్లు గొల్లున గోలెత్తిరి. పెయ్యేల? దొంగతనములు మొదలయిన క్రూరకృత్యములనుజేయు మహాద్రోహులనుగూడ చరసాలకుపంపక యీబడికి పంపిన, నేరములను వారెన్నడును జేయరు. ఈబడికి వచ్చినతరువాత నేపిల్లవాఁడును పుస్తకము పట్టియెఱుగఁడుగనుక పంతులవారికావిధమైన పంచెలచాపెన్నడును జన్మమధ్యమున దొరకనేలేదు. ఈవిధముగానున్న యీపాఠశాల వైఖరినంతయుఁజూచి రామచంద్రుడాశ్చర్యము నొందెను. నరసింహమును నోటివెంట మాటలేక నిశ్చేష్టుడయ్యెను. కోదండమెక్కిన యాపిల్లవాఁడును, కొంతసేపటికి దేహము తెలియక క్రిందఁబడగా చప్పున పంతులు చల్లనినీరుదెచ్చి మొగమునగొట్టి, చెవులుమూసి, మంచితీర్థము దాహమిచ్చి చావగొట్టి చెవులుమూసెనను సామెతను సార్థకముజేసెను. తలిదండ్రులకీసంగతి తెలియనీయవద్దని పంతులవారధికారమంతయుమాని బాలుని బ్రతిమలాడ నారంభించిరి. ఆపిల్లవానిని శిక్షించునప్పటి కోపముకంటె వదిరెట్లెక్కువగానున్న యీముసలి బ్రాహ్మణుని తొందర చూచితీరవలెను చెప్పనలవిగాదు. పంతులువారికి, పొగాకును, పండ్లును, మజ్జిగ దాహమునుఁ దెచ్చిపెట్టు బాలురందఱు దెబ్బలు తక్కువదినుచు, నాయన దయకు పాత్రులగుచుందురు. రామచంద్రుడింటికివెళ్లినతరువాత మన నరసింహమును యీ పాఠశాలకంపుటవలన నుపయోగములేదని చెప్పెనుగాని శరభరాజుగారామాటను వినుపించుకొనలేదు. ఈ దారుణమైన శిక్షలఁజూచి నరసింహము, బడికి వెళ్లవలసినప్పుడు కడుపునొప్పివచ్చినదనిచెప్పి బడిమానుచు, నాలాగున జేయుటకు వీలులేనపుడు చద్దియన్నము తిని బడికిపోదునని చెప్పి యెక్కడికోపోయి, యీసంగతి తెలిసినపక్షమున తమవారు కోపింతురని యింటికిరాక, యన్నవస్త్రములులేక యెండలపాలైతిరుగుచు, తల్లిదండ్రులు వెదకునపు డేదొడ్డిలోనో తోటలోనో కనఁబడుచు, తనప్రాణమునకుగూడ భయముగల్గునేమోయనితలిదండ్రులకు దోచునట్లునడచుచుండెను. ఒకానొకదినమున రామచంద్రుఁడు పంతులవారితో నిట్లు ప్రశంసించెను.

రామ— అయ్యా! పంతులుగారు! మీరీలాగున కొట్టినపక్షమున పిల్లలు రారండీ. పిల్లలమీద నింతకంటె కొంచెము దయగా నుండవలెను.

పంతు—నాకంటె పిల్లలమీఁద నింకా దయగా నెవ్వరుండగలరయ్యా? నేనెప్పుడైన కొంచెము బెత్తెముతో బెదిరించి యొకముక్క చెపుతానుగాని గట్టిగా కొట్టను. అయినను "దండం దశగుణం భవేత్" అని శాస్త్రమున్నది. ఎంతకొడితే యంత మంచిది. దెబ్బ దేవేంద్రలోకము.

రామ—అంతచేటుకొట్టగూడదు. చక్కగా బోధించి పాఠములు చెప్పవలయును.

పంతు— ఏమిబోధించనండీ? ఉత్త బండముండాకొడుకులు. ఎన్నిపర్యాయములు చెప్పినా ముక్క రాదు. మాచిన్నతనములో మేము చదువుకొన్నసంగతులు మాకథలు విన్నపక్షమున మీరేమందురో. పంతులుగారు చెప్పిన గడగడవడికి లోపలకి పారిపోయేవారము. నేను కొట్టేదెబ్బలొకదెబ్బలా?

రామ— మా నరశింహమేమయిన చదువుచున్నాఁడా?

పంతు— నరసింహానకేమి? మహారాజు. అతనికి చదువెందుకు? పిల్లవాఁడు మిక్కిలి బుద్ధిమంతుఁడు. ఆటవిడుపుడబ్బు లెప్పటి వప్పుడిచ్చివేయును. ఎన్నడు నాలస్యముచేయడు.

రామ— అతనికి నాలుగునెలలక్రిందట యక్షరాభ్యాసమయినదికదా? ఇప్పటికి ఓనమ లయినా రాలేదేమి?

పంతు—తొందరేమిటి? చదువురాకపోతే మిగిలిపోయినదేమిటి? అన్నమునకు లోపమా? వస్త్రమునకు లోపమా? ఎవ్వడో కూడుగుడ్డలేని నిర్భాగ్యునకుగాని హాయిగా జరుగువానికి చదువెందుకు?

రామ— చదువందఱికిని గావలయును. విద్యలేనివాఁడెంత ద్రవ్యవంతుడైనను గౌరవింపబడఁడు. విద్యవంటిదొకటిలేదు.

విద్యావిహీనులగు మూర్ఖులు విద్యాభ్యాసమువలని మహోపయోగముల నెఱుఁగక భాగ్యవంతులు చదువుకొన నక్కఱలేదనియు, నుద్యోగములఁ జేయదలచినవారే చదువుకొనవలెననియు జెప్పుచుందురు. ఆబడికిఁ బోవుటవలన నరసింహమున కభివృద్ధి గనఁబడనందున రామచంద్రుడింటియొద్దగూడ తగుశ్రద్ధతో పాఠములను జెప్పుచుండెను.

అయిదవ ప్రకరణము.

ఈప్రకారముగ రామచంద్రుడు శరభరాజుగారి జ్యేష్ఠకుమారునకు సహాధ్యాయుఁడై రెండవకుమారునకు గురువై యందఱకును తలలో నాలుకవలె మెలఁగుచుండెను. శరభరాజుగారి కుమార్తెయగు పార్వతికిప్పటికి తొమ్మిదిసంవత్సరములు దాటి పదియవయేడు ప్రవేశించెను. వివాహము చేయవలయునని శరభరాజుగారు సంబంధములనిమిత్తము వెదకుచుండిరిగాని తగినసంబంధము దొరకదయ్యెను. అదివఱకు వచ్చినసంబంధములలో పిల్లవానికి భూస్వాస్థ్యమును ద్రవ్యసంపత్తియు గలిగియున్నయెడల విద్యాగంధములేదు. విద్యగలవానికి ద్రవ్యములేదు. శరభరాజుగారి తల్లికి విద్యలేకపోయినను ద్రవ్యవంతునకీయవలెననియున్నది. కృష్ణవేణమ్మకును విద్యాధనసంపత్తులు రెండునుగలవాఁడే గావలెననియున్నది. శరభరాజుగారి ఆలోచనయు రాజగోపాలముయొక్క ఆలోచనయు నీవిధముగాలేదు. ద్రవ్యవంతుఁడు గాకున్నను విద్యయు సౌందర్యమునుగలవానికీయవలెనని వారికభిప్రాయమున్నట్లు వారప్పుడప్పుడు మాటాడుచున్న మాటలనుబట్టి కృష్ణవేణమ్మ తెలిసికొనెను. రాజగోపాలము పార్వతికింటియొద్దచదువుచెప్పుచుండుటచేత నానాటికి బాలిక చదువను వ్రాయనునేర్చి శుక్లపక్షచంద్రునివలె వృద్ధిఁబొందుచున్నందున విద్యావిశారదుఁడగు వానికిచ్చి పెండ్లిచేయుట యావశ్యకమయ్యెను. ఇట్లుండ రామచంద్రుఁ డొకనాడు రాజగోపాలముతోఁగూడ సాయంకాలమున దేవాలయమునుండి యింటికి వచ్చుచుండగా నొకబ్రాహ్మణుఁడు కనుబడి రామచంద్రునిఁజూచి "నాయనా రామచంద్రుఁడవు నీవేనా?" యని యడిగెను.

రామ—— అవును నేనే: ఏమండి! తమదేయూరు?

బ్రాహ్మ—— మాది రాజవోలు: మీరింకా యిక్కడనేయున్నారా?

రామ——(భయముతో) ఆలాగనుచున్నారేమి? రాజవోలులో మా మామయ్య పిల్లలు బాగున్నారా?

బ్రాహ్మ—— ఇంకా నీకు తెలియలేదా? మీ మేనమామగారు మొన్నరాత్రి తెల్లవారుజామునలోకాంతరగతులయినారు. ఆ దుఃఖము పట్టజాలక మీ మేనత్తకూడా నూతిలో దిగినదికాని వెంటనే దగ్గఱనున్నవారు దిగి యామెను తీసినారు. ఆకస్మిక మరణమగుటచేత నెక్కడ నేమేమి యాస్తియున్నదో చెప్పలేదు. మరిడి జాడ్యము వచ్చిపోయెను.

రాజ—— అయ్యో! మేనమామగారే మొన్నమధ్యాహ్నము రాజవోలునుండి వచ్చినరాజు మీ మామను జూచివచ్చినానని చెప్పలేదటోయి రామచంద్రుడు!

బ్రాహ్మ— రాత్రి పాముకరచి చచ్చిపోయినాఁడు. అన్నట్టు మఱచిపోయినాను మరిడిజాడ్యము వచ్చినదండో.

రామచంద్రుఁడామాట వినగానే నేలఁ జదికిలఁబడి మాటరాక చెప్పరాని దుఃఖముతో వాపోవుచుండెను.

రాజ— తమపేరేమండీ? మీకాపురం రాజవోలేనా?

బ్రాహ్మ— నాపేరు కజ్జా రామయ్య. ఇందులో మీకనుమానమెందుకు? మాది రాజవోలే కాపురము. నేను దహనమైనదాకా దగ్గరనుండి వచ్చినాను. నేను ముక్తేశ్వర మీరాత్రి వెళ్లవలెను. అనిచెప్పి వెంటనే వెళ్లిపోయెను.

నడచుటకైన సత్వములేకయున్న రామచంద్రుని చేయిపట్టుకుని మధ్యమధ్య నూరడించుచు రాజగోపాలమింటికి తీసికొనిపోయి తలిదండ్రులకావార్తనెఱింగించెను. వారందఱుగూడ రామచంద్రుని స్థితికి విచారించిరి. రామచంద్రుఁడు సావడిమీఁద బోరగిలపడుకొని కంటికి నేలకు నేకధారగా నేడ్చుచు మధ్యమధ్య మేనమామ గుణములు రాజగోపాలమునకును శరభరాజుగారికి నీప్రకారముగా చెప్పుచువచ్చెను. అయ్యా! నా చిన్నతనమునందే మాతండ్రి చనిపోయెను. ఆయన పోయినతరువాత మా పినతండ్రి నా యావదాస్థిని తన స్వాధీనముచేసికొని యింటికి తాళమువేసి మాతల్లిని నన్ను లేవగొట్టెను. అప్పటినుండియు మా మేనమామ తన కుమారునివలెనే నన్నాదరించుచు నాతల్లిని నన్ను సంరక్షించెను. ఆయన నేనడిగినదెల్లయిచ్చి మాతండ్రిపోయిన లోపము లేకుండా చేసెను. మాతల్లి యింతలో చనిపోయినది. మంచివాఁడగుటచే మామామకు ఋణముకూడ హెచ్చినందున నాయనకు భారము కలుగజేయగూడదని నేనిటువచ్చినాను. నాకర్మమెప్పుడీలాగుననేయున్నది. తల్లిని తండ్రిని చిన్నతనమునందే దిగమ్రింగినందుకు నాక్షేమముకోరు బంధువుడు మా మేనమామ యొక్కఁడే యనుకొన్నాను. అతనికి నాకు గూడ ఋణము నేటితో దీరిపోయినది. అనిచెప్పి యేడ్చుచుండగా శరభరాజుగారు రామచంద్రునితో "నాయనా! నీవిప్పుడు రాజోలు వెళ్లవలెనా? ఆలాగైనపక్షమున రేపుదయమున మనుష్యుని సహాయమిచ్చి పంపుతాను. వెళ్లవచ్చును. అని చెప్పగానే రామచంద్రుఁడు వెళ్లుటకిష్టపడెను. ఇంతలో వెంకటరత్నమువచ్చి సంగతినంతయు విని మైలవాడవు సావటిలో కూరుచున్నావేమని యతనిని కేకలువేసి యావల కూర్చుండబెట్టెను. అప్పుడు శరభరాజుగారి తల్లివచ్చి మైలవార్తవినగానే స్నానముచేయవలెనుగనుక రెండుబిందెల చల్లనినీళ్ళుదెచ్చి దుఃఖభారముచేత శరీర మెఱుఁగకయున్న రామచంద్రునిమీఁదపోసి స్నానముచేయించెను. భోజనముచేయుమని యింటనున్నవారందఱు బలవంతపెట్టినందున పక్షిణీగనుక వాకిట విస్తరివేయించుకొని కొంచెమెంగిలిపడి యతఁడు లేచిపోయెను.

332 (సశేషము) చిలకమర్తి లక్ష్మీనరసింహము.